# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | గురువారం 19 డిసెంబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 322/ పేజీలు : 8 / వెల : రూ.5/-




ఎవడ్రా బాబూ.. ఇంత మోసగాడిగా ఉన్నావు..



# జేపీసీకి జమిలి..!

## కమిటీలో ప్రియాంక గాంధీ..

- దేశవ్యాప్తంగా లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించేందుకు అనువుగా 129వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టింది
- బిల్లుకు అనుకూలంగా 269 మంది.. వ్యతిరేకంగా 198 మంది ఓటేశారు
- ఈ బిల్లు రాజ్యాంగ విరుద్ధమంటూ ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి
- భారత రాజ్యాంగ మూల స్వరూపానికి భంగం కలిగించేలా ఉన్నందున జేపీసీకి పంపాలని డిమాండ్
- ఈ కమిటీలో ప్రియాంక గాంధీ కూడా సభ్యురాలు కానున్నట్లు తెలుస్తోంది

2లో

**దిల్లీ:** దేశవ్యాప్తంగా ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించేందుకు వీలుగా కేంద్రప్రభుత్వం ప్రవేశ పెట్టిన జమిలి ఎన్నికల రాజ్యాంగ సవరణ బిల్లును ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ప్రతిపక్షాల డిమాండ్‌తో ఈ బిల్లును సంయుక్త పార్లమెంటరీ కమిటీకి (జేపీసీ) పంపిన సంగతి తెలిసిందే. ఈ బిల్లును పరిశీలించే జేపీసీ నామినీ జాబితాలో కాంగ్రెస్ తరపున ఆ పార్టీ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ పేరు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఆమెతో పాటు కాంగ్రెస్ నుంచి మనీశ్ తివారీ, రణ్‌దీప్ సూర్జేవాలా, సుఖ్‌దేవ్ భగత్ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. మరో వైపు.. ఈ కమిటీలో సభ్యులుగా కల్యాణ్ బెనర్జీ, సాకేత్ గోఖలేల పేర్లను తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. కాగా.. దేశవ్యాప్తంగా లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించేందుకు అనువుగా 129వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టింది. 90 నిమిషాల చర్చ అనంతరం ఓటింగ్ జరగ్గా బిల్లుకు అనుకూలంగా 269 మంది.. వ్యతిరేకంగా 198 మంది ఓటేశారు. దీంతో బిల్లును ప్రవేశపెట్టడానికి స్పీకర్ ఓం బిర్లా ఆమోద ముద్ర వేశారు. అయితే.. ఈ బిల్లు రాజ్యాంగ విరుద్ధమంటూ

## అదానీ అంశంపై జేపీసీ వేయకపోతే...


# రాష్ట్రపతి భవన్ వద్ద ధర్నా

### వ్యాపారాలు చేయాలంటే లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితి ఉంది

- కాంగ్రెస్ పార్టీ 75 ఏళ్లుగా దేశ ప్రతిష్ఠను పెంపొందించింది
- అదానీ, ప్రధాని కలిసి దేశం పరువు తీశారని ఆరోపించారు
- ప్రపంచ దేశాల ముందు భారత్ పరువును తాకట్టుపెట్టారు..
- రాజ్‌భవన్ సమీపంలో సీఎం బైఠాయించిన నిరసన
- అదానీ సంస్థలు అమెరికాలో లంచాలు ఇవ్వజూపాయి
- చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఎఫ్‌బీఐ నివేదించడంతో
- అక్కడి ప్రభుత్వం చర్యలకు పూనుకుంది
- దేశం పరువును మంటగలిపిన అదానీపై విచారణ జరగాలి
- దీనిపై విచారణకు జేపీసీ నేతృత్వం వహించాలి
- అదానీ అవినీతిపై చర్చ, జేపీసీ వేసేందుకు కేంద్రం సిద్ధంగా లేదు
- ఆయన్ను కాపాడేందుకు ప్రధాని మోదీ యత్నిస్తున్నారు
- ఈ అంశంపై జేపీసీ వేయకపోతే రాష్ట్రపతి భవన్ వద్ద ధర్నా చేస్తాం
- అరెస్టుల నుంచి తప్పించుకోవడానికి భాజపాకు లొంగిన భారాస
- భారాస.. ప్రజల వైపా? అదానీ-ప్రధాని వైపా? అనేది తేల్చి చెప్పాలి
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

2లో

**హైదరాబాద్:** భారత వ్యాపార వ్యవస్థలు అవినీతిలో కూరుకుపోయాయని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. వ్యాపారాలు చేయాలంటే లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ 75 ఏళ్లుగా దేశ ప్రతిష్ఠను పెంపొందించిందని చెప్పారు. అదానీ, ప్రధాని కలిసి దేశం పరువు తీశారని ఆరోపించారు. ప్రపంచ దేశాల ముందు భారత్ పరువును తాకట్టుపెట్టారని ఆక్షేపించారు. మణిపుర్ అల్లర్లు, అదానీపై వచ్చిన ఆర్థిక అవకతవకల ఆరోపణల అంశంలో కేంద్రం వైఖరికి నిరసనగా తెలంగాణ కాంగ్రెస్



నేతలు 'చలో రాజ్‌భవన్' చేపట్టారు. ఈ సందర్భంగా రాజ్‌భవన్ సమీపంలో సీఎం బైఠాయించిన నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడారు. "అదానీ సంస్థలు అమెరికాలో లంచాలు ఇవ్వజూపాయి. చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఎఫ్‌బీఐ నివేదించడంతో అక్కడి

## కాంగ్రెస్ 'చలో రాజ్‌భవన్'..

### రోడ్డుపై బైఠాయించి సీఎం రేవంత్ నిరసన

**మణిపుర్ అల్లర్లు, గౌతమ్ అదానీపై వచ్చిన ఆర్థిక అవకతవకల ఆరోపణల అంశంలో కేంద్రం వైఖరికి నిరసనగా తెలంగాణ కాంగ్రెస్ నేతలు 'చలో రాజ్‌భవన్' చేపట్టారు.**

**హైదరాబాద్:** మణిపుర్ అల్లర్లు, గౌతమ్ అదానీపై వచ్చిన ఆర్థిక అవకతవకల ఆరోపణల అంశంలో కేంద్రం వైఖరికి నిరసనగా తెలంగాణ కాంగ్రెస్ నేతలు 'చలో రాజ్‌భవన్' చేపట్టారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం నుంచి రాజ్‌భవన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ నేతలు దీనిలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ముం దుకు కదిలారు. అనంతరం రాజ్‌భవన్ సమీపంలో



రోడ్డుపై సీఎం రేవంత్, మంత్రులు, నేతలు బైఠాయించి నిరసన తెలిపారు.


## అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలు..

### కాంగ్రెస్‌కు గట్టి కౌంటరిచ్చిన ప్రధాని మోదీ

ఈ మధ్య అంబేద్కర్ అంబేద్కర్ అనడం కొందరికి ఫ్యాషన్ అయిందంటూ నిన్న రాజ్యసభలో అమిత్ షా వ్యాఖ్యానించారు. రాజ్యాంగంపై జరిగిన చర్చలో అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేయగానే, కాంగ్రెస్ సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. అసలు ఇంతకీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఏమన్నారు.? ట్విట్టర్‌లో ఏ విధంగా స్పందించారో ఇప్పుడు తెలుసుకుందామా..



2



## నెల్లూరు జిల్లాలో జికా వైరస్

# కలకలం..!!

### స్పందించిన మంత్రి ఆనం

మర్రిపాడు మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన ఆరేళ్ల బాలుడికి జికా వైరస్!

అనారోగ్యానికి గురైన బాలుడికి మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని చర్యలు తీసుకున్నాం

కార్పొరేట్ వైద్యం కోసం చెన్నై తరలించాం...

వ్యాధి నిర్ధరణ కోసం బాలుడి బ్లడ్ శాంపిల్స్‌ను అధికారులు పుణే ల్యాబ్‌కు పంపించారు

జీజీహెచ్ వైద్యులతో పాటు వెంకటాపురం గ్రామానికి ప్రత్యేక వైద్య బృందాలు వెళ్లాయి

ఎవరూ భయపడాల్సిన అవసరం లేదు" :

మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

**నెల్లూరు:** శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో జికా వైరస్ కలకలంపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పందించారు. మర్రిపాడు మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన ఆరేళ్ల బాలుడికి జికా వైరస్ సోకినట్లు ప్రచారం జరిగింది. మంత్రి ఆదేశాలతో జికా వైరస్ అనుమానాలపై జిల్లా యంత్రాంగం

..2వ పేజీలో

## జల్‌జీవన్ మిషన్‌ను మరింత...


# బలోపేతం చేస్తాం..!!

### జల్‌జీవన్ మిషన్‌లో జగన్ ప్రభుత్వం రూ.4 వేలకోట్లు దుర్వినియోగం చేసింది

- నీటిని ఎక్కడి నుంచి తెచ్చుకుంటామనేది గుర్తించక ముందే పైపులు వేశారు..
- తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.70వేల కోట్లు మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరాం
- జనవరి నెలాఖరుకు డీపీఆర్ తీసుకొని జల్‌శక్తి మంత్రికి ప్రతిపాదన పంపిస్తాం
- అనేకమంది అనుభవిస్తున్న నీటి సమస్య పరిష్కారాన్ని తొలి ప్రాధాన్యంగా తీసుకోవాలి
- రోజుకు మనిషికి సగటున 55 లీటర్ల పరిశుభ్రమైన నీటిని ఇవ్వాలనేది ప్రధాని మోదీ కల
- నిరంతరం ప్రతిఒక్కరికీ నీటి సరఫరా ఉండాలనే ఆకాంక్షతో జల్‌జీవన్ మిషన్ ప్రారంభమైంది
- ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్

**విజయవాడ:** జల్‌జీవన్ మిషన్‌లో గత ప్రభుత్వం రూ.4వేల కోట్లు దుర్వినియోగం చేసిందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ విమర్శించారు. నీటిని ఎక్కడి నుంచి తెచ్చుకుంటామనేది గుర్తించక ముందే పైపులు వేశారన్నారు. విజయవాడలో జల్‌జీవన్ మిషన్ అమలుపై గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.70వేల కోట్లు మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరినట్లు పవన్ తెలిపారు. ఈ మేరకు కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌ను కోరామన్నారు. పూర్తి వివరాలతో రావాలని ఆయన సూచించినట్లు వివరించారు. "జనవరి నెలాఖరుకు డీపీఆర్ తీసుకొని జల్‌శక్తి మంత్రికి ప్రతిపాదన పంపిస్తాం. జల్‌జీవన్ మిషన్‌ను మరింత బలోపేతం చేస్తాం. అనేకమంది అనుభవిస్తున్న నీటి సమస్య పరిష్కారాన్ని తొలి ప్రాధాన్యంగా తీసుకోవాలి. రోజుకు మనిషికి సగటున 55 లీటర్ల పరిశుభ్రమైన నీటిని ఇవ్వాలనేది ప్రధాని మోదీ కల. నిరంతరం ప్రతిఒక్కరికీ నీటి సరఫరా ఉండాలనే ఆకాంక్షతో జల్‌జీవన్ మిషన్ ప్రారంభమైంది" అని పవన్ అన్నారు.






## తెలంగాణ టెట్ పూర్తి షెడ్యూల్ వచ్చేసింది..

తెలంగాణ టెట్ పరీక్షలు మరో 14 రోజుల్లో జరగనున్నాయి. ఈ క్రమంలో బుధవారం టెట్ పరీక్షల పూర్తి షెడ్యూల్‌ను విద్యాశాఖ విడుదల చేసింది. మొత్తం 20 సెషన్లలో రోజుకు రెండు పూటలా పరీక్షలు జరగనున్నాయి. నార్మలైజేషన్ లేకుండా జిల్లాల వారీగా పరీక్షలు నిర్వహించాలని విద్యాశాఖ భావిస్తుంది. ఈ మేరకు జిల్లాల వారీగా పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొంది.

**హైదరాబాద్ :** తెలంగాణ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ 2024 (డిసెంబర్) పరీక్షల షెడ్యూల్ తెలంగాణ విద్యాశాఖ విడుదల చేసింది. ఈ ఏడాది నవంబర్ 20 వరకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించిన విద్యాశాఖ ఈ మేరకు షెడ్యూల్‌ను ప్రకటించింది. తాజా షెడ్యూల్ ప్రకారం వచ్చే ఏడాది జనవరి 2 నుంచి 20వ తేదీ వరకు ఆన్‌లైన్ విధానంలో ఈ పరీక్షలు జరగనున్నాయి. దీనికి దాదాపు 2,75, 773 మంది అభ్యర్థులు తెలంగాణ టెట్‌కు దరఖాస్తు చేసుకున్నారు. దీంతో వచ్చే ఏడాది

..2వ పేజీలో

సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
గురువారం 19 డిసెంబర్, 2024

# అదానీ అంశంపై జేపీసీ వేయకపోతే రాష్ట్రపతి భవన్ వద్ద ధర్నా

**(మొదటిపేజి తరువాయి)** ప్రభుత్వం చర్యలకు పూనుకుంది. దేశం పరువును మంటగలిపిన అదానీపై విచా రణ జరగాలి.





దీనిపై విచారణకు జేపీసీ నేతృత్వం వహించాలి. అదానీ అవినీతిపై చర్చ, జేపీసీ వేసేందుకు కేంద్రం సిద్ధంగా లేదు. అలా చేస్తే అదానీ జైలుకి వెళ్లాల్సి వస్తుంది. ఆయన్ను కాపాడేందుకు ప్రధాని మోదీ యత్నిస్తున్నారు. ఈ అంశంపై జేపీసీ వేయకపోతే రాష్ట్రపతి భవన్ వద్ద ధర్నా చేస్తాం. అరెస్టల నుంచి తప్పించుకోవడానికి భాజపాకు భారాస లొంగిపోయింది. అందుకే అదానీకి వ్యతిరేకంగా మాట్లాడటం లేదు. భారాస.. ప్రజల వైపా? అదానీ-ప్రధాని వైపా? అనేది తేల్చి చెప్పాలి. మోదీ-కేసీఆర్ వేర్వేరు కాదు.. ఇద్దరూ నాణేనికి బొమ్మాబొరుసు. భారాసకు చిత్తశుద్ధి ఉంటే అదానీ అవినీతిపై జేపీసీకి డిమాండ్ చేయాలి. ఆ పార్టీ కోరితే శాసనసభలో చర్చకు అనుమతిస్తాం. అదానీ అవినీతిపై జేపీసీ కోసం సభలో ఏకగ్రీవ తీర్మానం చేద్దాం. ప్రధాని అండగా నిలబడినా.. ప్రజాకోర్టులో అదానీని శిక్షించే వరకు పోరాడుతాం” అని రేవంత్‌రెడ్డి అన్నారు.

# జేపీసీకి జమిలి..!

**(మొదటిపేజి తరువాయి)** ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ఇది భారత రాజ్యాంగ మూల స్వరూపానికి భంగం కలిగించేలా ఉన్నందున జేపీసీకి పంపాలని డిమాండ్ చేశాయి. దీంతో ఈ బిల్లును జేపీసీకి పంపారు. ఈ కమిటీలో ప్రియాంక గాంధీ కూడా సభ్యురాలు కానున్నట్లు తెలుస్తోంది.

# నెల్లూరు జిల్లాలో జికా వైరస కలకలం..!!

**(మొదటిపేజి తరువాయి)** స్పందించింది. “అనారోగ్యానికి గురైన బాలుడికి మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని చర్యలు తీసుకున్నాం. కార్పొరేట్ వైద్యం కోసం చెన్నై తరలించాం. వ్యాధి నిర్ధరణ కోసం బాలుడి బ్లడ్ శాంపిల్స్‌ను అధికారులు పుణే ల్యాబ్‌కు పంపించారు. జీజీహెచ్ వైద్యులతో పాటు వెంకటాపురం గ్రామానికి ప్రత్యేక వైద్య బృందాలు వెళ్లాయి. బాలుడి కుటుంబ సభ్యులతో పాటు, గ్రామస్థులకు వైద్యపరీక్షలు చేస్తున్నారు. ఎవరూ భయపడాల్సిన అవసరం లేదు” అని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు.

# అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలు..

## కాంగ్రెస్‌కు గట్టి కౌంటరిచ్చిన ప్రధాని మోదీ

**ఈ మధ్య అంబేద్కర్ అంబేద్కర్ అనడం కొందరికి ఫ్యాషన్ అయిందంటూ నిన్న రాజ్యసభలో అమిత్ షా వ్యాఖ్యానించారు. రాజ్యాంగంపై జరిగిన చర్చలో అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేయగానే, కాంగ్రెస్ సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. అసలు ఇంతకీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఏమన్నారు.? ట్విట్టర్‌లో ఏ విధంగా స్పందించారో ఇప్పుడు తెలుసుకుందామా..**

ఉప్పు-నిప్పులా ఉండే బీజేపీ, కాంగ్రెస్ మధ్య కొత్త వివాదం రాజుకుంది. అంబేద్కర్ కేంద్రంగా కొత్త రగడ మొదలైంది. నిన్న రాజ్యసభలో అమిత్ షా చేసిన వ్యాఖ్యలు,




ఉభయసభల్లో దుమారం రేపాయి. అమిత్ షా వెంటనే క్షమాపణలు చెప్పాలంటూ విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ తరుణంలో ప్రధాని నరేంద్ర మోదీ ట్విట్టర్ వేదికగా కాంగ్రెస్‌తో పాటు ప్రతిపక్షాల ఆరోపణలకు కౌంటర్ ఇచ్చారు. అంబేద్కర్ వారసత్వాన్ని తుడిచిపెట్టడానికి, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలను కించపరిచేందుకు కాంగ్రెస్ ఎలాంటి విధివిధానాలను ఆచరిస్తోందో ప్రజలు చూస్తూనే ఉన్నారని ప్రధాని మోదీ ధ్వజమెత్తారు. ట్విట్టర్ వేదికగా ఆరు అంశాలతో కూడిన థ్రెడ్‌ను ఆయన పోస్ట్ చేశారు. ‘కాంగ్రెస్ పార్టీ, దాని కుళ్లిన పర్యావరణ వ్యవస్థ రాజ్యాంగ నిర్మాతైన బీఆర్ అంబేద్కర్‌ను అవమానించడాన్ని ద్వేషపూరిత అబద్ధాలు దాచగలవని భావిస్తే.. వారంతా పొరపాటుపడినట్టేనని. భారతదేశ ప్రజలు ఓ రాజవంశం నాయకత్వంలోని పార్టీ ఎలాంటి విధివిధానాలను ఆచరిస్తోంది.? అంబేద్కర్ వారసత్వాన్ని తుడిచిపెట్టడానికి, SC/STలను అవమానపరిచేందుకు అవసరమైన ప్రతీ అవకాశాన్ని వదులుకోకపోవడాన్ని గమనిస్తున్నారని’ ప్రధాని మోదీ పేర్కొన్నారు. గత 10 ఏళ్లుగా తమ ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చేందుకు సర్వశక్తులు ఒడ్డిస్తోందని అన్నారు. రంగం ఏదైనా కూడా.. 25 కోట్ల మంది పేదరికాన్ని నిర్మూలించడమే కాకుండా.. %బాజ/రూ% చట్టాన్ని సైతం బలోపేతం చేశామన్నారు. అంతేకాకుండా అంబేద్కర్‌తో అనుబంధం ఉన్న ఐదు ప్రసిద్ధ ప్రదేశాలను అభివృద్ధి చేసేందుకు తమ ప్రభుత్వం ఎంతగానో కృషి చేసిందన్నారు ప్రధాని మోదీ. దశాబ్దాలుగా చైత్య భూమికి సంబంధించిన భూమి సమస్య పెండింగ్‌లో ఉంది. తమ ప్రభుత్వం ఆ సమస్యను పరిష్కరించడమే కాకుండా.. తాను ఆ ప్రాంతంలో ప్రార్థనకు కూడా వెళ్లానని అన్నారు. అంబేద్కర్ తన చివరి సంవత్సరాల్లో గడిపిన అలీపూర్ రోడ్డును కూడా తామే అభివృద్ధి చేశామన్నారు. అలాగే లండన్‌లో అంబేద్కర్ నివసించిన ఇంటిని కూడా ఎన్డీఏ ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని ప్రధాని మోదీ ట్విట్టర్‌లో తెలిపారు. ఈ మధ్య అంబేద్కర్ అంబేద్కర్ అనడం కొందరికి ఫ్యాషన్ అయిందంటూ నిన్న రాజ్యసభలో అమిత్ షా వ్యాఖ్యానించారు. రాజ్యాంగంపై జరిగిన చర్చలో అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేయగానే.. కాంగ్రెస్ సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. అమిత్ షా వ్యాఖ్యలపై రాహుల్ మండిపడ్డారు. మనుస్మృతిని నమ్మేవాళ్లకు అంబేద్కర్‌తో నిస్సందేహంగా ఇబ్బందే అంటూ రాహుల్‌గాంధీ ట్వీట్ చేశారు. పార్లమెంటు ఆవరణలో కాంగ్రెస్‌తోపాటు, విపక్ష ఎంపీలు నిరసనలకు దిగారు. అమిత్ షా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మిస్టర్ షా దళితుల చిహ్నాన్ని అవమానించారని కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీల నాయకులు ఆరోపించారు. ఈరోజు పార్లమెంట్ సమావేశమైనప్పుడు ప్రతిపక్ష పార్టీల ఎంపీలు బీఆర్ అంబేద్కర్ ఫోటోలు పట్టుకుని నిరసన తెలిపారు. బిఆర్ అంబేద్కర్‌ను కాంగ్రెస్ ఎలా పక్కన పెట్టిందనే దానిపై షా చేసిన వ్యాఖ్యలను చూపని ఒక చిన్న వీడియో క్లిప్‌ను కాంగ్రెస్ ప్రసారం చేసిందని బిజెపి నాయకులు ఆరోపించగా, ప్రతిపక్ష నాయకులు అధికార పార్టీపై దాడిని పెంచారు మరియు హోం మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# మాయదారి రోగం...
# మళ్లీ దాపురించింది

### నెల్లూరు జిల్లాలో జికా వైరస్ కలకలం..!

**ఆంధ్రప్రదేశ్‌లో జికా వైరస్ లక్షణాలు కలకలం సృష్టిస్తోంది. నెల్లూరు జిల్లాలో ఆరేళ్ల బాలుడికి ఈ వైరస్ లక్షణాలు ఉన్నట్టు వైద్యులు అనుమానిస్తున్నారు.. బాలుడికి మెరుగైన వైద్యం కోసం చెన్నై ఆసుపత్రికి తరలించారు. దీంతో అప్రమత్తమైన రాష్ట్ర మంత్రి ఆనం రాంనారయణరెడ్డి స్పందించారు. జిల్లాలో ప్రత్యేక వైద్య బృందాలను ఏర్పాటు చేసింది.**

కరోనా మహమ్మారి తర్వాత ఏ వైరస్ పేరు విన్నా వెన్నులో వణుకు పుడుతోంది. ఆమధ్య దేశ వ్యాప్తంగా కలకలం రేపిన జీకా వైరస్ బెడద తప్పిందని అనుకుంటుండగా మరోసారి భయం



మొదలైంది. నెల్లూరు జిల్లాలో జికా వైరస్ ఇప్పుడు కలకలం రేపింది. నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం వెంకటాపురం గ్రామంలో ఆరేళ్ళ భత్తల సుబ్బారాయుడు అనే పిల్లాడికి జికా వైరస్ లక్షణాలు కనిపించడంతో జిల్లాలో ఒక్కసారిగా అధికారులు అలెర్ట్ ఐయ్యారు. దీంతో బాలుడికి వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్స అందిస్తున్నారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ప్రత్యేక వైద్య బృందాలను ఏర్పాటు చేసింది. ఆరేళ్ళ సుబ్బరాయుడుకి అనారోగ్య సమస్యలు రావడంతో తల్లిదండ్రులు చికిత్స నిమిత్తం నెల్లూరు లోని ఓ ప్రయివేటు హాస్పిటల్ లో చూపించారు. బాలుడి అనారోగ్య లక్షణాలపై వైద్యులకు అనుమానం రావడంతో ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు. జికా వైరస్ లక్షణాలు ఉన్నాయని గుర్తించిన వైద్యులు మరోసారి రక్త నమూనాలు సేకరించి పూణేలోని ల్యాబ్ కు పంపించారు. ముందస్తు చర్యల్లో భాగంగా వైద్యులు సలహాతో కుటుంబ సభ్యులు బాలుడిని చెన్నైకి తరలించారు. జికా వైరస్ అనే వదంతులు రావడంతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ స్పందించి వెంకటాపురంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మరోవైపు నెల్లూరు జిల్లాలో జికా వైరస్ కలకలంపై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పందించారు. ‘అనారోగ్యానికి గురైన బాలుడికి మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. కార్పొరేట్ వైద్యం కోసం చెన్నై తరలించామని, జీజీహెచ్ వైద్యులతో పాటు వెంకటాపురం గ్రామానికి ప్రత్యేక వైద్య బృందాలు వెళ్లాయని తెలిపారు. ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడించారు..

**జికా వైరస్ అంటే ఏమిటి?...** జికా వైరస్ అనేది ఫ్లేవివైరస్, ఇది ప్రధానంగా ఈడెస్ దోమలు, ముఖ్యంగా ఈడిస్ ఈజిప్టి ద్వారా వ్యాపిస్తుంది. 1947లో, శాస్త్రవేత్తలు ఉగాండాలోని జికా అడవిలో ఒక కోతిలో వైరస్‌ను కనుగొన్నారు. 1952 నాటికి, మొదటి మానవ కేసులు ఉగాండా, టాంజానియాలో కనుగొన్నారు. రక్త నమూనాలలో ప్రతిరోధకాల ఉనికి ద్వారా ఈ వ్యాధిని నిర్ధారించారు. అప్పటి నుండి, వైరస్ ప్రపంచవ్యాప్తంగా అనేక వ్యాప్తికి కారణమైంది. ఈ వైరస్ లైంగిక సంపర్కం ద్వారా, రక్తమార్పిడి ద్వారా గర్భధారణ సమయంలో తల్లి నుండి పిండానికి వ్యాపిస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.

**జికా వైరస్ లక్షణాలు....** జికా వైరస్ సంక్రమణ లక్షణాలు సాధారణంగా తేలికపాటివి. తరచుగా డెంగ్యూ, చికున్‌గున్యా వంటి ఇతర దోమల వలన కలిగే అనారోగ్యాలను పోలి ఉంటాయి. అవి సాధారణంగా వైరస్‌ను మోసే దోమ కుట్టిన 2 నుండి 14 రోజుల తర్వాత కనిపిస్తాయి. చాలా రోజుల నుండి ఒక వారం వరకు జ్వరం ఉంటాయి.

**జ్వరం:** తక్కువ-స్థాయి జ్వరం తరచుగా %అఘు% సంక్రమణ మొదటి సంకేతాలలో ఒకటి.

**దద్దుర్లు:** ఎరుపు, దురద దద్దుర్లు తరచుగా శరీరం అంతటా వ్యాపిస్తాయి. ముఖం నుండి మొదలై క్రిందికి కదులుతాయి.

**కీళ్ల నొప్పి:** చాలా మంది రోగులు కీళ్ల నొప్పులను అనుభవిస్తారు. ముఖ్యంగా చేతులు, కాళ్ళలో, ఇది అసౌకర్యంగా ఉంటుంది.

**నివారణ:** దోమల నియంత్రణ: కంటైనర్‌లలో నీరు నిలవడం వంటి దోమల వృద్ధి ప్రదేశాలను తొలగించడం ద్వారా దోమల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చు..

**వ్యక్తిగత రక్షణ:** కీటక వికర్షకాలను ఉపయోగించడం, పొడవాటి చేతుల ఉన్న దుస్తులు ధరించడం, దోమతెరల కింద పడుకోవడం ద్వారా కాటును నివారించవచ్చు. సురక్షితమైన లైంగిక పద్ధతులు: కండోమ్‌లను ఉపయోగించడం, సోకిన భాగస్వాములతో సెక్స్‌కు దూరంగా ఉండటం వలన లైంగిక సంక్రమణను తగ్గించవచ్చు..

**ప్రయాణ జాగ్రత్తలు:** గర్భిణీ స్త్రీలు చురుకుగా జికా వైరస్ వ్యాపించే ప్రాంతాలకు ప్రయాణించకుండా ఉండాలి.

# ఎవడ్రా బాబూ..
# ఇంత మోసగాడిగా ఉన్నావు..

### బ్యాంకు మేనేజర్‌నే ముంచేశాడు..!

**అనంతపురంలోని రాంనగర్ ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ కు ఓ ఫోన్ కాల్ వచ్చింది. తాను ధన్వి హోండా షోరూం ఎండీ కవినాధ్ రెడ్డిని మాట్లాడుతున్నానని బ్యాంకు మేనేజర్ అంబరేశ్వర స్వామికి చెప్పాడు. ప్రస్తుతం తాను హాస్పటల్లో ఉన్నానని.. అర్జెంటుగా 9 లక్షల 50 వేల రూపాయల చెక్కు అమౌంట్ ట్రాన్స్ఫర్ చేయాలని కోరాడు.**

ఇప్పుడు మీరు చూడబోయేది ఆన్లైన్ మోసాల్లో ఇది కొత్త రకం మోసం.. మీ బ్యాంకు వివరాలు.. ఓటిపి ఎవరు అడిగినా ఇవ్వొద్దని ఖాతాదారులను అప్రమత్తం చేసే బ్యాంక్



ఓ సైబర్ నేరగాడి వలలో చిక్కి మోసపోయింది. అనంతపురం నగరంలో ఓ బ్యాంకు మేనేజర్ ను సైబర్ నేరగాడు బోల్తా కొట్టించాడు. బ్యాంకు మేనేజర్ కు వాట్సాప్‌లో చెక్కు పంపించి తాను హాస్పిటల్లో ఉన్నానని.. అర్జెంటుగా చెక్కు క్లియర్ చేయాలని కోరాడు.. అయితే.. ఫోన్ చేసిన వ్యక్తి సైబర్ నేరగాడా? లేక కస్టమరా? అని క్రాస్ చెక్ చేసుకోకుండానే బ్యాంకు మేనేజర్ తొమ్మిది లక్షల 50 వేల రూపాయల (9,50,000) నగదును సైబర్ నేరగాడి ఖాతాలోకి ట్రాన్స్‌ఫర్ చేశాడు.. ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలో ఆలస్యంగా వెలుగు చూసిన ఈ కొత్త రకం సైబర్ మోసం.. బ్యాంకులకే సవాల్‌గా మారింది.. అంతేకాకుండా.. బ్యాంకింగ్ రంగంలోనే సంచలనంగా నిలిచింది. అనంతపురంలోని రాంనగర్ ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ కు ఓ ఫోన్ కాల్ వచ్చింది. తాను ధన్వి హోండా షోరూం ఎండీ కవినాధ్ రెడ్డిని మాట్లాడుతున్నానని బ్యాంకు మేనేజర్ అంబరేశ్వర స్వామికి చెప్పాడు. ప్రస్తుతం తాను హాస్పటల్లో ఉన్నానని.. అర్జెంటుగా 9 లక్షల 50 వేల రూపాయల చెక్కు అమౌంట్ ట్రాన్స్ఫర్ చేయాలని కోరాడు. బ్యాంకు మేనేజర్ అంబరేశ్వర స్వామికి వాట్సాప్ లో చెక్ ఫోటో పంపించాడు. కస్టమర్లకు బ్యాంకు పేరుతో జరుగుతున్న మోసాలపై జాగ్రత్తగా ఉండాలని చెప్పే బ్యాంకులే సైబర్ నేరగాడి ఉచ్చులో చిక్కుకుంది. ఫోన్ చేసిన వ్యక్తి కస్టమరా? సైబర్ నేరగడ అని తెలుసుకోకుండా.. బ్యాంకు మేనేజర్ 9 లక్షల యాభై వేల రూపాయలను సైబర్ నేరగాడు చెప్పిన ఖాతాకు డబ్బు ట్రాన్స్ఫర్ చేశాడు. తమకు తెలియకుండా తొమ్మిది లక్షల 50 వేల రూపాయల నగదు వేరే ఖాతాకు ట్రాన్స్ఫర్ అవ్వడంతో అప్రమత్తమైన ధన్వి హోండా షోరూం నిర్వాహకులు బ్యాంకుకు వచ్చి.. బ్యాంకు మేనేజర్ అంబరేశ్వర స్వామికి సమాచారం ఇచ్చారు. దీంతో అసలు విషయం బయటపడింది.. ఫోన్ చేసిన వ్యక్తి ధన్వి హోండా షోరూం ఎండి కాదని.. సైబర్ నేరగాడని తెలుసుకున్నారు. ఇక్కడ ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. సైబర్ నేరగాడు బ్యాంకు మేనేజర్ ను బోల్తా కొట్టించడానికి ముందే.. ధన్వి హోండా షోరూం నిర్వాహకులను బురిడీ కొట్టించాడు. బెంగళూరులోని జోమాటో ఫుడ్ డెలివరీ సంస్థ నుంచి మాట్లాడుతున్నానని.. ధన్వి హోండా షోరూమ్ కు ఓ ఫోన్ కాల్ వచ్చింది. ఫుడ్ డెలివరీ కోసం పది ద్విచక్ర వాహనాలు కావాలని..దానికి సంబంధించి ధన్వి హోండా షోరూం లెటర్ హెడ్ పై కొటేషన్ లెటర్ కావాలని సైబర్ కేటుగాడు అడిగాడు. లెటర్ హెడ్‌తో పాటు.. క్యాన్సిల్ చెక్ కూడా మెయిల్ చేయమని కోరాడు. ఒకేసారి పది బైకులు ఆర్డర్ రావడంతో.. వెనుకా ముందు ఆలోచించని షో రూమ్ నిర్వాహకులు కూడా%ూా% సైబర్ నేరగాడు ఉచ్చులో చిక్కుకున్నారు. వెంటనే ధన్వి హోండా షోరూం లెటర్ హెడ్ తో కొటేషన్%ూా% అదేవిధంగా క్యాన్సిల్ చెక్కు సైబర్ నేరగాడికి మెయిల్ చేశారు. ఇక అసలు మోసం ఇక్కడ మొదలైంది. క్యాన్సిల్ చేసిన చెక్కు ఫోటోను మార్ఫింగ్ చేసి.. అదే చెక్కును ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ అంబరేశ్వర స్వామికి వాట్సాప్ చేశాడు.. ఈ క్రమంలో బ్యాంకు మేనేజర్ అంబరీశ్వర స్వామి కూడా వెనక ముందు ఆలోచించకుండా%ూా% ఎలాంటి క్రాస్ చెక్ చేసుకోకుండా%ూా% కేవలం వాట్సాప్‌లో వచ్చిన చెక్కును ట్రూ కాలర్ లో ధన్వి హోండా షోరూం ఎండి కవినాథ్ రెడ్డి అని వచ్చిన పేరును ఆధారంగా చేసుకుని.. అక్షరాలా తొమ్మిది లక్షల 50 వేల రూపాయల నగదును సైబర్ నేరగాడి ఖాతాకు మళ్ళించారు.

**డబ్బులు చెల్లించిన బ్యాంకు మేనేజర్...** షోరూం నిర్వాహకులు, బ్యాంకు మేనేజర్ అప్రమత్తమయ్యేసరికి తొమ్మిది లక్షల 50 వేల రూపాయల డబ్బు వేరువేరు ఖాతాలకు మళ్ళించాడు సైబర్ మోసగాడు.. బ్యాంకు మేనేజర్ నిర్లక్ష్యం కారణంగా అంత డబ్బు సైబర్ నేరగాడు కొట్టేయడంతో.. ధన్వి హోండా యాజమాన్యానికి, బ్యాంకు మేనేజర్ అంబరేశ్వర స్వామి తొమ్మిది లక్షల 50 వేలు రూపాయలు తిరిగి చెల్లించాడు. ఆన్లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా ఫోన్ చేసి బ్యాంకు వివరాలు%ూా% ఓటీపీ నెంబర్ అడగడం లాంటి విషయాలను బ్యాంకులు ఎప్పుడు చేయవు అని చెప్పే బ్యాంకే.. సైబర్ కేటుగాడి ఉచ్చులో చిక్కుకోవడం సంచలనంగా మారింది. ఇప్పటివరకు బ్యాంకు నుంచి కాల్ చేస్తున్నామని కస్టమర్లను మోసం చేసే సైబర్ నేరగాళ్లు%ూా% ఇప్పుడు కొత్తగా కస్టమర్ నే మాట్లాడుతున్నానని బ్యాంకులను మోసం చేయడం మొదలుపెట్టడం ఆందోళన కలిగించింది.. కాగా.. ఈ ఘటన సంచలనంగా మారింది.

# ఫార్ములా-ఈ రేస్‌పై అసెంబ్లీలో చర్చ పెట్టండి

### సీఎం రేవంత్‌కు కేటీఆర్ లేఖ

**హైదరాబాద్:** ఫార్ములా-ఈ రేస్ వ్యవహారంపై ఈ శాసనసభ సమావేశాల్లోనే చర్చ పెట్టాలని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కోరారు. ఈ మేరకు ఆయన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. ఫార్ములా ఈ-రేస్ వ్యవహారంలో ఎలాంటి అవకతవకలు, అవినీతి జరగలేదని.. శాసనసభలో సవివర చర్చ జరిగితే నిజాలేమిటో నిగ్గుతేలుతాయని పేర్కొన్నారు. ఫార్ములా-ఈ రేస్ వ్యవహారంలో కొన్ని నెలలుగా గత భారాస ప్రభుత్వం మీద, ముఖ్యంగా తనపై ప్రభుత్వం అనేక నిరాధార అరోపణలు చేస్తోందని కేటీఆర్ ఆక్షేపించారు. మంత్రివర్గ సమావేశంలోనూ గంటన్నర సేపు చర్చ కూడా జరిగినట్లు వార్తా కథనాలు వచ్చాయని, కేసులు నమోదు చేస్తామని, గవర్నర్ ఆమోదం వచ్చిందని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి మీడియాకు రకరకాల లీకులు ఇస్తున్నారని పేర్కొన్నారు. నాలుగు గోడల మధ్య చర్చ కన్నా.. శాసనసభలో నాలుగు కోట్ల మంది ప్రజల ముందు చర్చ జరిగితే నిజానిజాలు ఏమిటో అందరికీ తెలుస్తాయని వ్యాఖ్యానించారు. రాష్ట్రానికి, హైదరాబాద్ నగరానికి మంచి జరగాలన్న సదుద్దేశంతో గత ప్రభుత్వం ఫార్ములా-ఈ రేస్ నిర్వాహకులతో ఒప్పందం చేసుకుందని, 2023లో విజయవంతంగా రేస్ జరిగి అన్ని వర్గాల మన్ననలు అందుకొందని కేటీఆర్ లేఖలో గుర్తు చేశారు. రేస్ వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు సుమారు రూ.700 కోట్ల మేర లబ్ధి చేకూరినట్లు నీల్సన్ సంస్థ నివేదిక స్పష్టం చేసిందని గుర్తు చేశారు. 2024లో మరో దఫా రేస్ జరగాల్సి ఉండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏకపక్షంగా రద్దు చేసిందని విమర్శించారు. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా రేస్ గురించి అనేక అవాస్తవాలను మీడియా ద్వారా ప్రచారం చేసి, ఇందులో ఏదో జరిగిందన్న అపోహలు సృష్టించే ప్రయత్నాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందని మండిపడ్డారు. రాష్ట్రానికి, హైదరాబాద్ నగరానికి మంచి చేసే రేసును కేవలం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు బలి చేశారని ఆక్షేపించారు. ఫార్ములా-ఈ రేస్ ఒప్పందం పూర్తి పారదర్శకంగా జరిగిందన్న ఆయన... రేస్ నిర్వాహకులకు చెల్లింపులు కూడా పారదర్శకంగానే జరిగాయని గతంలో వివరంగా చెప్పినట్లు పేర్కొన్నారు. అయినప్పటికీ ప్రభుత్వం మాత్రం దుష్ప్రచారం మానడం లేదన్నారు. రాష్ట్ర ప్రజలకు నిజాలేమిటో తెలుసుకునే హక్కు ఉందని, అసెంబ్లీలో ఈ అంశంపై చర్చ పెట్టి అన్ని విషయాలు వివరంగా చెబుదామని అన్నారు. శాసనసభాపతిని కలిసిన భారాస ఎమ్మెల్యేలు ఫార్ములా-ఈ రేస్‌పై ఈ సమావేశాల్లో చర్చ జరగాలని కోరారు. ఈ మేరకు సభాపతికి వినతిపత్రం సమర్పించారు.

# తెలంగాణ టెట్ పూర్తి షెడ్యూల్ వచ్చేసింది..

జనవరిలో పరీక్షలు నిర్వహించేందుకు స్కూల్ ఎడ్యుకేషన్ సర్వం సిద్ధం చేసింది. ఈ మేరకు తెలంగాణ టెట్ ఎక్సమ్ పరీక్షలు జనవరి 2 నుంచి నిర్వహించినట్లు ప్రభుత్వం వెలువరించింది. ఈ టెట్ పరీక్షను జిల్లాల వారీగా పది రోజుల పాటు 20 సెషన్స్‌లో నిర్వహించనున్నారు. జిల్లాల వారీగా ఒక్కో రోజు ఆయా జిల్లాలో ఉదయం సాయంత్రం రెండు స్టేషన్లలో పరీక్షను నిర్వహిస్తారు. మొదటి సెషన్ ఉదయం 9.00 నుంచి ఉదయం 11.30 వరకు జరగనుంది. రెండో సెషన్ మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4.30 వరకు జరుగుతుంది.




**టెట్ 2024 డిసెంబర్ పూర్తి షెడ్యూల్ ఇదే..**

జనవరి 2 తేదీన సోషల్ స్టడీస్ పేపర్ పరీక్ష జనవరి 5 తేదీన సోషల్ స్టడీస్, మాథ్స్ అండ్ సైన్స్ పరీక్ష జనవరి 8, 9, 10 తేదీల్లో లాంగ్వేజ్ పేపర్స్ పరీక్ష జనవరి 11 తేదీన సోషల్ స్టడీస్, మాథ్స్ అండ్ సైన్స్ పరీక్ష జనవరి 12 తేదీన సోషల్ స్టడీస్ పరీక్ష జనవరి 18 తేదీన పేపర్ 1 పరీక్ష జనవరి 19, 20 తేదీలలో మాథ్స్ అండ్ సైన్స్ పరీక్ష పైన తెలిపిన తేదీల్లో జిల్లాల వారీగా పరీక్షలు నిర్వహిస్తారు. మరిన్ని వివరాలను స్కూల్ ఎడ్యుకేషన్ వెబ్ సైట్ లో పొందుపరిచారు. ఈ మేరకు అభ్యర్థులు ప్రిపేర్ గా ఉండేలని అధికారులు సూచించారు. పరీక్షకు వారం రోజుల ముందు హాల్ టికెట్ల ను ఆన్ లైన్ లో విడుదల చేస్తారు. అభ్యర్థులు పాటించాల్సిన నిబంధనలు హాల్ టికెట్లలో వెల్లడించినట్లు అధికారులు తెలిపారు.

# ఎయిడ్స్ పై అవగాహన సదస్సు

**ఆలూరు డిసెంబర్ 18 సూర్య న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ఆర్డీప్ సంస్థ ఆలూరు బస్టాండు నందు హెచ్ హైవి, ఎయిడ్స్ పై అవగాహన సదస్సును ను ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమం నందు డాక్టర్ శ్రీకాంత్ హెచ్ఐవి మరియు ఎయిడ్స్ యొక్క అవగాహన స్టాల్ ను ప్రారంభించుట జరిగింది. డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ హెచ్ఐవి అనేది అంటువ్యాధి కాదు అంటించుకునే వ్యాధి అని తెలిపారు అలాగే ఈ హెచ్ఐవి వ్యాధి నాలుగు మార్గాల ద్వారా మాత్రమే వ్యాపిస్తుంది అని తెలిపారు. అనంతరం ఆర్డిప్ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ మాలిక్ హెచ్ఐవి రోగులపట్ల వివక్ష చూపరాదని వీరికి మందులు అందించి ఆత్మస్థైర్యాన్ని నింపి వారి కుటుంబాలకు తగిన సహాయం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీప్ సిబ్బంది అనిత, రంగన్న, సావిత్రి, యర్రిస్వామి, వెంకటేష్, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.




## ఉయ్యాలవాడ విగ్రహ ఏర్పాటుకు ఆర్థిక సాయం

**పులివెందుల డిసెంబర్ 18 సూర్య న్యూస్** పులివెందుల పట్టణంలోనీ రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో త్వరలో ఏర్పాటు చేసే ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహ ఏర్పాటుకు ఓ వి ఆర్ ట్రావెల్స్ అధినేత ఓబుల్ రెడ్డి , నాగార్జున రెడ్డి తనవంతు ఆర్థిక సహాయాన్ని అందించినట్లు రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి పేర్కొన్నారు .ఈ సందర్భంగా ఓబుల్ రెడ్డి,నాగార్జున రెడ్డి (ఓ వి ఆర్, ట్రావెల్స్ ) ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జ్ఞాపికను ఆయన అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందులలో ఉయ్యాలవాడ విగ్రహానికి ఆర్థిక సహాయాన్ని అందించే రెడ్డి కమ్యూనిటీ దాతలు ముందుకు రావాలని కోరారు. ఇంతవరకు పులివెందులలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహం లేదని ప్రస్తుతం ఆ ఏర్పాట్లలో ఉన్నామన్నారు. త్వరలోనే ఘనంగా ఉయ్యాలవాడ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కమ్యూనిటీ నాయకులు రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట సర్వోత్తమ్ రెడ్డి, రెడ్డి ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.




### వైసీపీ కో ఆప్షన్ ఫ్లయింగ్ మహబూబ్ బాషా మీద

## కఠిన చర్యలు తీసుకోవాలి

**గుంతకల్ జనసేన పార్టీ మండల అధ్యక్షుడు పురుషోత్తం**

**గుంతకల్లు డిసెంబర్ 18 సూర్య న్యూస్ :** గుంతకల్లు జనసేన పార్టీ మండల అధ్యక్షుడు పురుషోత్తం ఆధ్వర్యంలో గుంతకల్లు రూరల్ సిఐ కి కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన గుంతకల్లు వైసీపీ కో ఆప్షన్ ఫ్లయింగ్ మహబూబ్ బాషా మీద కఠిన చర్యలు తీసుకోవాలని రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్ కి కంప్లయింట్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కురువ పురుషోత్తం, చిరంజీవి యువత పట్టణ అధ్యక్షులు పాండు కుమార్, జనసేన పార్టీ మైనార్టీ నాయకులు కె.మహమ్మద్ గౌస్ పి.ఫిరోజ్ ఖాన్, దాదు ,జనసేన పార్టీ కార్యకర్తలు శీను, కాంత సురేష్, సమీర్, ఇంతియాజ్, తదితరులు పాల్గొన్నారు.




## రైతు సంక్షేమం కోసం పని చెయ్యండి

**అభినందన సభలో గుమ్మనూరు జయరాం**

**గుంతకల్లు డిసెంబర్ 18 సూర్య న్యూస్ :** పట్టణం లోని పరిటాల రవి కల్యాణ మండపం లో ఇటీవల ఎన్నికైన సాగునీటి సంగం ఛైర్మెన్లు, వైస్ ఛైర్మెన్లు, డైరెక్టర్ లకు అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా గుంతకల్లు శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి మరియు సోదరుడు గుమ్మనూరు నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ.... ఎన్నికల అనంతరం మొట్టమొదటి సారిగా జరిగిన సాగునీటి ఎన్నికల్లో మీరందరు ఎన్నిక కావడం చాలా సంతోషకరమని మీరందరు రైతన్న సమస్యల కోసం పని చెయ్యాలని సూచించారు. అలాగే రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో కూడా అన్ని కులాల వారికి ప్రాధాన్యత ఇచ్చి వారికి అండగా ఉంటామని అన్నారు. సాధారణ వ్యక్తులను కూడా సర్పంచులను ఎంపీటీసీ, జడ్పీటీసీ లుగా చేసిన ఘనత తనది అని కచ్చితంగా రాబోయే రోజుల్లో కూడా ఇలాగే చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గం 3 మండలాల టిడిపి ,బిజెపి, జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.









## ఒడిశా రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి నీ కలిసిన బీజేపీ నేతలు

**పాడేరు డిసెంబర్ 18 సూర్య న్యూస్:** అరకు పర్యటనకు విచ్చేసిన ఒడిశా రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి ప్రవతి పరిదా ను అల్లూరి జిల్లా బీజేపీ నాయకులు మర్యాద పూర్వకంగా కలసి శాలువా తో సన్మానం చేసి ఆహ్వానం పలికారు,ఈ సందర్భంగా ఉప ముఖ్య మంత్రి సుంకర మెట్ట కర్ర వంతెన, అరకు గిరిజన మ్యూజియం, గిరి గ్రామ దర్శిని, కాఫీ మ్యూజియం సందర్శించి ఆనందం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమం లో బీజేపీ అరకు మండల అధ్యక్షులు స్వాభి రామ్ చందర్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మినుముల గోపాల పాత్రుడు,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు వంతల దేవ దాసు, అరకు అసెంబ్లీ కో కన్వీనర్ శెట్టి రాజు, యువ మోర్చా మండల నాయకులు కొర్ర దేవా, కిల్లో మోహన్ తదితరులు పాల్గొన్నారు.






### దోసపాడు పేదలు, దళితులకు ఫ్యామిలీ సర్టిఫికెట్స్ చనిపోయిన వారికి

# మరణ ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలి

**దోసపాడు దళితులకు పేదలకు న్యాయం చేయాలి**

**ఏలూరు/పశ్చిమగోదావరి డిసెంబర్ 18 సూర్య న్యూస్** దోసపాడు దళితులకు అర్హులైన అసైన్డ్ దారులకు ఫ్యామిలీ సర్టిఫికెట్స్, చనిపోయిన వారికి మరణ ధ్రువీకరణ పత్రాలు వారి వారసులకు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి రామకృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ వద్ద డిఆర్ఓ విశ్వేశ్వర రావుకి వ్యవసాయ కార్మిక సంఘం, దోసపాడు భూ పోరాట కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ దోసపాడులో దళితులు పేదలు గత రెండు సంవత్సరాలపైగా వారి అసైన్డ్,సీలింగ్ భూములు పంచాలని ఆక్రమించుకున్న అక్రమ దారుల నుండి వారికి రక్షణ కల్పించాలని, భూములలో సాగుకు అవకాశం కల్పించాలని పోరాడుతున్నా మండల రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. తాతలు తండ్రులు చనిపోతే వారికి వారసులుగా ఉన్న మాకు చనిపోయిన వారి మరణ ధ్రువీకరణ పత్రాలు ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికెట్స్ ఇవ్వకుండా పేదలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక సార్లు రెవెన్యూ శాఖ అధికారుల కార్యాలయం చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగిన నేటికీ సమస్య పరిష్కారం కాలేదని దుయ్యాబట్టారు. పేదలు అడుగుతున్న పట్టాలు, పాసుబుక్ లు వారి వారసులుగా గుర్తించడానికి ఫ్యామిలీ సర్టిఫికెట్స్ వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అసైన్డ్ భూములు చట్టం ప్రకారం అర్హులైన పేదలందరికీ భూ పంపిణీ ద్వారా భూములు పంపిణీ చేయాలని కోరారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఏలూరు జిల్లాలో భూముల సమస్యలు లేవని ప్రకటన చేయడం ఆస్యాస్పదంగా ఉందన్నారు. కానీ ఈ జిల్లాలో లక్షలాది ఎకరాలు ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమయ్యాయని మండిపడ్డారు. తూ తూ మంత్రంగా రెవిన్యూ సదస్సులు గ్రామాల్లో నిర్వహిస్తూ అధికారులు చేతులు దులుపుకుంటున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన గ్రామ రెవెన్యూ సదస్సులు సక్రమంగా జరపాలని అర్హులైన పేదలందరికీ భూ పంపిణీ ద్వారా భూములు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దోసపాడు లాంటి గ్రామాల్లో దళితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జనవరి 15 నుండి జరిగే భూ పోరాటంలో అధికారులు ప్రజాప్రతినిధులు రాబోయే కాలంలో జరిగే పరిణామాలకు ప్రభుత్వం బాధ్యత వహిస్తుందని హెచ్చరించారు. అనంతరం డిఆర్ఓ విశ్వేశ్వరరావు మాట్లాడుతూ ఈ సమస్య మండల తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్తానని వారి చేత పని జరిగేలా మీకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు అంతగాని ఆనందరావు, డి నాగేంద్ర, పోరాట నాయకులు రాజు, భూషణం లక్ష్మి, మాణిక్యం, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



### అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి

## అంబులం పూజ

**పామిడి డిసెంబర్ 18 సూర్య న్యూస్ :** పట్టణంలో గుప్తా కాలనీకి చెందిన మాజీ కౌన్సిలర్ ఉప్పర రామాంజనేయులు స్వగృహమునందు బుధవారం అయ్యప్ప స్వామి అంభూ ళం పూజ గురుస్వామి కల్లూరు గ్రామానికి చెందిన వెంకటేష్ గురుస్వామి ఆధ్వర్యంలో పూజ చేయించారు పూజకు పామిడి పట్టణంలో ఉన్నటువంటి స్వామి ఇంటి దగ్గరికి చేరి భజనలు చేసుకుంటూ స్వామియే శరణమ య్యప్ప స్వామియే శరణమయ్యప్ప అంటూ ఆ కాలనీ అంతా మారు మోగిపోయేలా భజన కీర్తనలు పాడారు అనంతరం గురుస్వామి ఉప్పర రామాంజనేయులు మా ట్లాడుతూ నేను 17 సంవత్సరాల నుండి అయ్యప్ప స్వాములు ధరిస్తున్నాను నాకు ఈరోజు ఈ స్థానంలో ఉన్నానంటే కేవలం అయ్యప్ప స్వామి భక్తి మార్గంలో ఉన్నాను కనుక సంవత్సర సంవత్సరం కుటుంబం అభివృద్ధి చెందడమే గాక సుఖ సంతోషంగా ఉన్నామన్నారు అందుకోసమే ప్రతి సంవత్సరం పడి పూజ చేస్తూ పదిమందికి అన్నదానం చేయాలని ఉద్దేశంతోనే స్వాములందరినీ కుల మతాలకు అతీతంగా రమ్మని సొంత బంధువులు కంటే ఎక్కువగా అయ్యప్ప స్వామి అందరితోపాటు శివమాల ధరించిన వారిని ధరించిన వారిని భవాని మాల ధరించే వారితోపాటు కాలనీలో ఉన్న ప్రజలందరూ చుట్టుప్రక్కల వారందరూ స్వామివారిని ప్రతి ఒక్కరు దర్శించుకోవాలని ఉద్దేశంతో ఈ పరిపూర్ణ చేస్తానని తెలియజేశారు ఎందుకంటే అయ్యప్ప స్వామికి గోరంత సేవ చేస్తే కొండంత లాభం ఉంటుంది గనుక ప్రతి ఒక్కరూ మాల ధరిస్తే అందరు కుటుంబాలు బాగుండటమే గాక అందరూ సుఖంగా ఉంటారన్నారు వచ్చిన పాములందరికీ అన్నదాని కార్యక్రమం కూడా చేపట్టామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాల ధరించిన స్వాములందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.





## ఆర్.డబ్ల్యూ.ఎస్ పనులకు జడ్పీ నిధులు

**రూ.31లక్షలు మంజూరు : ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్**



**అవనిగడ్డ, డిసెంబర్, 18 సూర్య న్యూస్ :** నియోజకవర్గంలో ఆర్.డబ్ల్యూ.ఎస్ పనులకు జడ్పీ నిధులు రూ. 31లక్షలు మంజూరు అయినట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. మంగళవారం అవనిగడ్డలోని తమ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. అవనిగడ్డ మండలం వేకనూరులో 60వేల లీటర్ల సామర్థ్యం కలిగిన క్లియర్ వాటర్ సంప్ నిర్మాణానికి రూ. 12.50 లక్షలు, కోడూరు మండలం జయపురంలో మైక్రో ఫిల్టర్ కం ప్లాట్ ఫామ్ నిర్మాణానికి రూ. 12.50 లక్షలు, నాగాయలంక మండలం పర్రచివర శివారు మూలపాలెంలో 20 వేల లీటర్ల సంప్ నిర్మాణానికి రూ.ఆరు లక్షలు మంజూరు అయినట్లు వివరించారు.

### ఏడువారాల వెంకన్నను దర్శించుకున్న...

## పొలిట్ బ్యూరో రామకృష్ణుడు

**ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**

**ఆత్రేయపురం డిశంబర్ 18సూర్య న్యూస్ :** ఏడువారాల వెంకన్నను మాజీ మంత్రి, పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు, దర్శించుకున్నా రు. ఏడు శనివారాలు ఏడు ప్రదక్షిణాలు చేస్తే చాలు కోరిన కోర్కెలు తీర్చే కలియుగ దైవముగా పిలవబడే ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వాడపల్లి వేంకటేశ్వర స్వామివారిని మాజీ మంత్రి, పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామ కృష్ణుడు, దర్శించుకున్నారు. ఆయనకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఘనస్వాగతం పలికారు . ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు. అర్చక స్వాములు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, కె వి సత్యనారాయణ రెడ్డీ, ముదునూరి వెంకటరాజు, గబ్బర్ సింగ్, కరుటూరి నరసింహారావు, కాయల జగన్నాధం, కంఠంశెట్టి శ్రీనివాస్,రెడ్డీ రామకృష్ణ, ఎపుగంటి వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.







## ట్రై సైకిల్ అందజేత

**జగ్గయ్యపేట డిసెంబర్18 సూర్యన్యూస్ :** అలింకో ఫౌండేషన్ వారి సౌజన్యంతో జగ్గయ్యపేట నియోజకవర్గం దివ్యాంగుల మరియు స్వయం శక్తి సంక్షేమ,అభివృద్ధి సంఘం అధ్యక్షులు వడ్డెపూడి ఉమామహేశ్వరరావు మంగోళ్లు గ్రామానికి చెందిన గజ్జెల లక్ష్మి నారాయణ అనే పూర్తిగా నడవలేని దివ్యాంగుడికి బుధవారం బ్యాటరీ ట్రై సైకిల్ ను అందజేశారు. జగ్గయ్యపేట శాసన సభ్యులు శ్రీ రాం తాతయ్య చేతుల మీదుగా ఈ సైకిల్ను అందజేశారు ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ ఇలాంటి దివ్యాంగులను గుర్తించి వారందరికీ కూడా ఇలాంటి సైకిల్స్ ను అందజేద్దామన్నారు.ఇలాంటి వారిని గుర్తించ వలసినదిగా నియోజకవర్గం దివ్యాంగుల అధ్యక్షులు వడ్డెపూడి ఉమామహేశ్వరరావుకు తెలిపారు.వీలైతే గవర్నమెంట్ ద్వారా ఇలాంటి బ్యాటరీ ట్రై సైకిల్స్ ను ఇప్పించడానికి ప్రయత్నం చేస్తానని తాతయ్య అన్నారు.ఈ కార్యక్రమం లో దివ్యాంగుల కార్యదర్శి గొనె విజయలక్ష్మి, అలోష్ , సింగం వీర్రాజు పాల్గొన్నారు.



### హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు

# ఖండిస్తున్నాం : దోవా గోవర్ధన్

**మోక్షం కావాలంటే అమిత్ షా హిమాలయాలకు వెళ్ళి తపస్సు చేసుకోవాలి :దోవా**

**అవనిగడ్డ డిసెంబర్ 18 సూర్య న్యూస్ :** భారత పార్లమెంట్ లో రాజ్యాంగ వజ్రోత్సవాలు జరుపుకుంటున్న సదస్సులో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ పేరు ప్రస్తావించిన ప్రతిపక్షాలను ఉద్దేశిస్తూ అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్, అంటూ రాజ్యాంగ నిర్మాత పేరును ఎంపీలు ఎక్కువ సార్లు స్మరించడాన్ని ఆయన వ్యతిరేకించడం, అందుకు బదులుగా రామ నామ జపం చేస్తే మోక్షం లభిస్తుందని అనడం ఆయన కొనసాగుతున్న పదవికి అప్రతిష్ట అని దోవా అన్నారు. అమిత్ షా అవి రాజ్యాంగ పదవిలో ఉండి అనవలసిన మాటలు కాదని మోక్షాన్ని సిద్ధించుకునే ఉద్దేశం ఆయనకు ఉంటే హిమాలయాలకు వెళ్లి తపస్సు చేసుకోవాలని సూచన చేశారు.రాజ్యాంగ వజ్రోత్సవ సమావేశాల్లో భారత రాజ్యాంగం గురించి ప్రస్తావించే ప్రతిసారి వాటి రూపకల్పన చేసిన మహనీయుడు పేరు తలవడం మామూలేనని అవి జీర్ణించుకోలేని అమిత్ షా రాజ్యాంగ నిర్మాత పై ద్వేషంతో ఇలా మాట్లాడారని అన్నారు.మొదటి నుంచి బిజెపి భారత రాజ్యాంగానికి వ్యతిరేకమనే మేధావుల అభిప్రాయం నేడు పార్లమెంట్లో నిరూపణ అయిందని అన్నారు.ఆయన దైవభక్తిని ప్రదర్శించే ప్రదేశంలో దైవభక్తినే చూపించుకోవచ్చునని కానీ రాజ్యాంగమే ప్రామాణికంగా నడిచే పార్లమెంట్లో అందులోని వ్యవస్థల పట్ల మాట్లాడే సందర్భంలో ఆ చట్టాల ఆవశ్యకతను అవి ఏర్పాటు చేసిన వారి గురించి ప్రస్తావించడం తప్పు ఎలా అవుతుందని మండిపడ్డారు.తమ దైవ భక్తిని బలవంతంగా ఇలా దేశ ప్రజలు వ్యవస్థలపై రుద్దటం రాజ్యాంగానికి వ్యతిరేకమని భారత రాజ్యాంగ మౌలిక స్వరూపం ఏ మతానికి, కులానికి, వర్గానికి, సంబంధించినది కాదని ముందు ఇది గ్రహించాలని సూచించారు. బిజెపి మత రాజకీయల పార్టీ అని ఉన్న పేరుని మరోసారి పార్లమెంట్ సాక్షిగా రుజువు చేసిన అమిత్ షా ఆ పదవుల్లో కొనసాగడానికి అనర్హులనన్నారు, అందుకు షా బేషరతుగా క్షమాపణ చెప్పి తన వ్యాఖ్యలు వెనక తీసుకోవాలని డిమాండ్ చేశారు.



సూర్య



### జిల్లాలో 100 అంగన్వాడీ ఆయ పోస్టుల భర్తీకి

# ధరఖాస్తుల ఆహ్వానం

**జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్**

**పాడేరు డిసెంబర్ 18 సూర్య న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా ఫరిధిలో గల ఐసిడిఎస్ ప్రాజెక్టలు పాడేరు మరియు రంపచొడవరం డివిజన నందు పియం జనమన్



స్కీం లో కొత్త గా మంజురైన అంగన్వాడీ కేంద్రములలో ఆయాలు పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ భుదవరం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన మహిళ అభ్యర్థులు 2024 డిసెంబర్ 20 నుండి డిసెంబర్ 31వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోగా సంబంధిత శిశు అభివృద్ధి పథకం అధికారికి నేరుగా గాని పోస్ట్ ద్వారా గాని దరఖాస్తులు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ ఆయా పోస్టులకు దరఖాస్తు చేయదలచిన మహిళలు తప్పనిసరిగా పదోతరగతి ఉత్తీర్ణత పొంది ఉండాలని, ప్రధానంగా స్థానికంగా నివాసం కలిగి ఉండాలని వివాహిత స్త్రీ అయి ఉండాలని కలెక్టర్ తెలిపారు. 2024 జూలై 1 నాటికి అభ్యర్థులు 21 సంవత్సరములు పూర్తి చేసి 35 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండాలని తెలిపారు. 21 సంవత్సరాల లోపు అభ్యర్థులు లభించని పక్షంలో 18 సంవత్సరాలు పూర్తయిన వారి దరఖాస్తులు పరిశీలించబడతాయని అయితే కేవలం ఎస్సి, ఎస్టి అభ్యర్థులకు కేటాయించిన కేంద్రాలకే వర్తిస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు.ఎంపికలో పదవ తరగతి ఉత్తీర్ణత 50 మార్కులు, ఫ్రీ స్కూల్ టీచర్ ట్రైనింగ్ /క్రిషి / ఫ్రీ స్కూల్ మేనేజ్మెంట్ ట్రైనింగ్ ఇంటర్ మీడియట్ బోర్డు వారిచే లేదా గుర్తింపు పొందిన యూనివర్సిటీ ద్వారా పొందిన సర్టిఫికేట్ కలిగిన వారు లేదా ఇ సి ఇ వర్కర్ గా పనిచేయుచున్న వారికీ (ప్రైవేటు స్కూల్స్, కాన్వెంట్స్ పనిచేస్తున్నవారి దరఖాస్తులు పరిగణించబడవు) కలిగి ఉన్న అభ్యర్థులకు ఐదు మార్కులు, వితంతువులకు ఐదు మార్కులు, మైనర్ పిల్లలు కలిగి ఉన్న వితంతువులకు ఐదు మార్కులు, పూర్తి అనాధ, క్రెచ్ హోమ్, ప్రభుత్వ సంస్థలలో నివశించు సత్ప్రవర్తన సర్టిఫికెట్ కలిగిన వారికి 10 మార్కులు, అర్హత కలిగిన వికలాంగ వ్యక్తులకు ఐదు మార్కులు మౌఖిక పరీక్షకు 20 మార్కులు మొత్తం 100 మార్కులకు లెక్కించబడుతుంది అని తెలిపారు. మార్కుల ఆధారంగా పూర్తి పారదర్శకతతో నియామకాలు జరుగుతాయని ఎటువంటి అవకతవకలకు ఆస్కారం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. అభ్యర్థులు మధ్యవర్తులను, దళారులను నమ్మి మోసపోవద్దని, వారి అర్హతలను, మార్కులను పరిశీలించి ఎంపిక చేయటం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. పూర్తి వివరములకొరకు సంబంధిత ఐసిడి ఎస్ నందు సంప్రదించగలరు అని తెలిపారు.


### 1/70 చట్టం, గిరిజన భూములు పరిరక్షణలో

# జిల్లా కలెక్టర్ పూర్తిగా విఫలం

**కూటమి రాష్ట్ర ప్రభుత్వం గిరిజన భూములపై సి.బి.ఐ.తో ప్రత్యేక దర్యాప్తు చేపట్టాలి**

**పాచి పెంట చిన్నస్వామి ఏపీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు డిమాండ్**

**పాడేరు డిసెంబర్ 18 సూర్య న్యూస్ :** అరకు వేలి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏపీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పాచి పెంట చిన్నస్వామి బుధవారం



మీడియా సమావేశం ఏర్పాటు చేసి మీడియాతో మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ కి ( ఐ.ఏ.ఎస్) వారికి గిరిజనులకు మరియు కాంగ్రెస్ పార్టీకి అపారమైన గౌరవం కానీ జిల్లా కలెక్టర్ రాజ్యాంగంలో కల్పించిన ఐదో షెడ్యూల్ ప్రాంతంలో 1/ 70 చట్టం , గిరిజన ప్రాంతంలో చొరబాటుదారులు, నకిలీల ద్వారా రాజ్యం నడుస్తుంటే నిమ్మకు నీరెత్తి మౌన ప్రదర్శన చేస్తున్నారనీ ,ఇది చాలా దుర్మార్గమనీ , జిల్లా అధికారి గా గిరిజన హక్కులు. చట్టాలు. పటిష్టంగా అమలు చేయాల్సి ఉన్నపటికీ అది చెయ్యక పూర్తిగా విఫలమయ్యారనీ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ గిరిజనేతరుల పక్షమా...? లేక గిరిజనులు పక్షమా...! అని మేము కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజ్యాంగ బద్ధంగా ప్రశ్నిస్తున్నామని అన్నారు..? అల్లూరి సీతారామరాజు జిల్లా అన్ని మండల కేంద్రాల్లో బౌల్ల అంతస్తులు, బినామీలు నిర్మిస్తుంటే, గిరిజన ప్రాంత భూములు అన్యాక్రాంతమవుతుంటే తమ దిగువ సిబ్బంది కాసులకు కక్కుర్తి పడి రెవిన్యూ వ్యవస్థను నిర్వీరం చేసి కొంతమంది అవినీతికి పాల్పడుతుంటే తమరు ఎందుకు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారనీ ,అంటే గిరిజన ప్రాంతానికి తమ సర్వ అధికారాలు ఎందుకు ఉపయోగించట్లేదో అర్థం కావడం లేదని అన్నారు. గిరిజన ప్రాంతంలో తమకు స్వేచ్ఛగా విధులు నిర్వహించడానికి ఏమైనా ఇబ్బందికరంగా ఉందా...? లేక ఎవరైనా రాజకీయ ఒత్తిడి ప్రబోలం చేస్తున్నారా..? గిరిజనుల భూములో బినామీ పేర్లతో ఇల్లు భావనలు వ్యాపార సముదాయాలు నిర్మాణాలు చేస్తున్న వాటికి ఎల్. టి. ఆర్. కేసులు ఎన్ని నమోదు చేశారు.. ఎన్ని భావనలు కూల్చారు, ఎన్ని స్వాధీన పరచుకుని ప్రభుత్వానికి అప్పజెప్పరనేది ప్రింట్ మీడియా అండ్ ఎలక్ట్రాన్ మీడియా ద్వారా బహిర్గతం చేయాలనీ డిమాండ్ చేశారు.ఇప్పటి వరకు తమకు స్వయానా అర్జీలు పెట్టుకున్న వాటిపైన ఎన్ని పరిష్కరించారో శ్వేత పత్రం విడుదల చేయాలని, అదేవిధంగా తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల కూటమి రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గిరిజన ప్రాంత భూములు కాపాడటానికి సి.బి.ఐ తో ప్రత్యేక దర్యాప్తు జరిపించాడానికి చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ తరుపున కోరుతున్నమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ తెలగంజి. సోమేశ్వరరావు, అరకు వేలి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శెట్ట. భగత్ రాం, యూత్ కాంగ్రెస్ నాయకుడు సమ్మారెడ్డి. మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఆకస్మిక దాడులు

**జగ్గయ్యపేట డిసెంబర్18 సూర్యన్యూస్ :** ఎక్సయిజ్ ఇన్స్పెక్టర్ కే వీ సుధాకర్ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోగల డీపీ తండ, శాంతినగర్ లలో



బుధవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో బాణవతు సావిత్రి,పగిడిపరితి వెంకన్నల వద్ద నుండి మొత్తం 69 తెలంగాణ మద్యం బాటిల్స్ స్వాధీన పరుచుకొని ,వారిని అదుపులోనికి తీసుకొని వారి మీద కేసులు నమోదు చేశారు.ఈ దాడుల్లో సబ్ ఇన్స్పెక్టర్ రామ శేషయ్య,.హెడ్ కానిస్టేబుల్ మధు వారి సిబ్బంది దాడుల్లో పాల్గొన్నారు


# అందాలు చూడతరమా మైమరిపిస్తోన్న మంచు తెరలు

**ఆహ్లాదపరుస్తున్నా వాతావరణం అందాలపై ప్రత్యేక కథనం**

**పాడేరు డిసెంబర్ 19 సూర్య న్యూస్:** ప్రకృతి అందాలకు నిలయం అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఏజెన్సీలో



ఏకొండలను చూసినా, ఏగ్రామాన్ని చూసినా మనసుదోచే మంచు అందాలు కనిపిస్తూ కనువిందు చేస్తూ కనిపిస్తున్నాయి. ఎంతో ఎత్తు నుండి చూడడమే తప్ప వర్ణించడానికి ఏమాత్రం సరి పోదు... ప్రకృతి విశాలమైన కొండల నడుమ మన దగ్గర వచ్చినట్టు వస్తూ కనుమరుగై యువతనుఇట్టేఆకట్టుకుంటుంది.అలాగేసంధ్యవేళలోసూర్యాస్తమయసమయంలోమన్యంఅందాల్నిఅస్వాదించాల్సిందేప్రతిదృశ్యంప్రకృతిగీసినాచిత్రాలువాలేకనిపిస్తాయి.మన్యంలో గిలిగింతలు పెట్టేచలిగాలులు..శ్వేత వర్ణపు మంచుతెరలు... మన్యం వాసులతో పాటు ఎక్కడేక్కడ నుండి వచ్చిన పర్యాటకులను గిలిగింతలు పెడుతున్నాయి.పర్యాటక కేంద్రలైన పాడేరు ,చింతపల్లి, అరకు మండలాల్లోపలు ప్రాంతలుమంచుఅందాలుపర్యాటకులనుఅమితంగాఆకట్టుకుంటున్నాయి. ప్రకృతి అందాలకు కు నిలయమైన ఆంధ్రా - కాశ్మీర్ గా పిలువబడే అరకు మడగెడ మంచు అందాలు,లంబసింగి, ఏడు వనల కొండ, పాడేరుమండల కేంద్రంనుండి 9కిలోమీటర్లు దూరంలో ఉన్న వంజంగి, పోతురాజుమెట్ట , పెదబయలు మండల కేంద్రం నుండి సుమారు 70 కిలోమిటర్ దూరంలో ఉన్న పిట్టల బోర, జామి గూడ జలపాతం, తదితర పరివాహక ప్రాంతకొండల్లో మంచు అందాలతో పాటు మరో ప్రక్కపర్యాటకుల మదిని



దోచేకొత్తపల్లిజలపాతం కట్టిపడేస్తున్నాయి. గత రెండు నెలలుగా నుండి పాడేరు మండలం వంజంగి,



పోతురాజుమెట్ట గ్రామ సమీప ఎత్తయిన కొండలక్రింద మంచు అందాలుసందర్శకులను ఆహ్లాదపరుస్తాయి. ఈ ప్రదేశము నుండి మంచుఅందాలను చూసిప్రతి ఒక్కరుమంత్ర ముగ్ధులు అవుతున్నారు. ఇంతటి ప్రకృతి అందల్లో గడపడానికి ఉదయం 4 గంటల నుండి ఎగబడు తున్నారు.కొంతమందైతేమంచుతెర అందాలను ఎక్కడ చూడలేమని కార్లు, బైకులతో పరుగు పరుగున వెళ్లి అందాల అడవిలో పరవశించిపోతున్నారు.సూర్యునికికూడా ప్రకృతి అందాలపైకూసింతమక్కువే...భగభగ మండే



భానుడు కాస్త గట్టిగా కాస్తే ఆసోయగాలు కరిగిపారిపోతాయి.కావునచూసిచూడనట్లు..తాకితాకనట్లు..నులివెచ్చగాతాగుతున్నాడు.ఇకతనకుతిరుగులేదనుకోంటూమంచఎదుప్పటిఅడవినికమ్మేస్తుంది.తెల్లారిందిలేవండోయ్...అన్నకూడాలేవనంతగామంచుతోమన్యానికమ్మేసింది.ఓవైపుచలి...మరోవైపుమన్యానిమంచుచుట్టడంతోవికసించేతరణంఆసన్నమైందని.కొద్దికొద్దిగాకనుమరుగయ్యేపరిస్థితిరావడంతోపర్యాటకులుకొంతనిరాశకలిగినాతప్పదురెపోస్తానంటూచెప్పి దూరంగావెళ్లిపోసాగునుంది.సహజఅందాలతోవిశాఖమన్యంవయ్యద్దమందారంమురిసిపోతుంది.విశాఖమన్యంలోవెలుగులోకిరానిపర్యాటకకేంద్రాలుచాలాఉంది.మరోవైపుఉన్నపర్యాటకప్రాంతాలఅభివృద్ధికొద్దిపాటిమాత్రమే. మన్యం ఓ అద్భుత పర్యాటకకేంద్రంవీటిని ప్రభుత్వం అభివృద్ధిచేస్తే రాష్ట్రప్రభుత్వానికి సిరులు పంటే, ఇప్పటికైనాలాంటిప్రాంతాలను గుర్తించి పర్యాటకకేంద్రాలుగా అభివృద్ధిచేస్తేఅటుప్రభుత్వానికిఆదాయంసమకూరుస్తూ.ఇటు యువతకు ఉపాధి దొరికినట్టేఅవుతుందని.పలువురు పర్యాటక ప్రాంత వాసులు, స్థానికులు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

### గ్రామ పంచాయతీలు,మున్సిపాలిటీల్లోని ప్రభుత్వ ఆస్తులు

# ఆక్రమణలకు గురి కాకుండా పరిరక్షించాలి

**ఉపాధి హామీ పథకం అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**పల్లె పండుగ లో భాగంగా నిర్మిస్తున్న రోడ్లు సంక్రాంతి లోపు పూర్తి కావాలి...ఎంఎస్ఎంఈ సర్వే వేగవంతం కావాలి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు డిసెంబరు 18 సూర్య న్యూస్ :** గ్రామ పంచాయతీలు,మున్సిపాలిటీల్లోని ప్రభుత్వ ఆస్తులు ఆక్రమణలకు గురి కాకుండా పరిరక్షించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పంచాయతీ రాజ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామ పంచాయితీల లోని ఆస్తుల పరిరక్షణ, జిల్లా స్థాయి సమావేశం, ఉపాధి హామీ పథకం అమలు, పల్లె పండుగ - రోడ్ల నిర్మాణం, ఎంఎస్ఎంఈ సర్వే పురోగతి పై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, స్థానిక సంస్థల అధికారులు, తహాశీల్దార్ లు ఈ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని పంచాయతీలు, మున్సిపాలిటీలలో ప్రభుత్వ భూములు, పోరంబోకు భూములు అన్నింటినీ ఆక్రమణలకు గురికాకుండా చూడాలన్నారు. 2011లో ఇచ్చిన జిఓ ప్రకారం గ్రామ పంచాయతీల్లో ఆస్తులకు సంబంధించి ఇన్వెన్టరీ రిజిష్టర్లు (ఎ,బి,సి) కచ్చితంగా నిర్వహించాల్సి ఉందన్నారు.. ఆ మేరకు రిజిష్టర్లు నిర్వహిస్తున్నారా లేదా అని డిఎల్ పివో లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.రిజిష్టర్లు నిర్వహిస్తున్నామని, అప్డేట్ చేయాల్సి ఉందని అధికారులు కలెక్టర్ కు వివరించారు..రెండు వారాల్లోపు రిజిష్టర్ లను పూర్తి వివరాలతో అప్డేట్ చేయాలని కలెక్టర్ డిఎల్ పీవోలను ఆదేశించారు. ఈ అంశాన్ని డిపిఓ పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. పంచాయతీ ఆస్తులపై పంచాయతీ సెక్రటరీకి పూర్తి అవగాహన ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు భూముల స్థితిగతులపై వెబ్ ల్యాండ్ లో పరిశీలించుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. పట్టణ ప్రాంతాల్లో భూముల ధరలు విపరీతంగా పెరగడం వల్ల ఆక్రమణలకు గురి కాకుండా ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ ఆస్తులు ఆక్రమణలకు గురి అయినప్పుడు పంచాయతీ సెక్రటరీ వెంటనే నోటీసు ఇవ్వాలని, సంబంధిత తహాశీల్దార్ కూడా తగిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే పోలీసు సహకారం తీసుకొని ఆక్రమణలను తొలగించి ప్రభుత్వ భూములను పరిరక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల్లో స్మశాన భూములు, ఇరిగేషన్ కెనాల్స్ కూడా ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కోర్టు కేసులు ఏవైనా ఉంటే సకాలంలో స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అనంతరం డిఎల్పిలు, ఈఓఆర్డిలతో మాట్లాడి గ్రామ పంచాయతీల వారీగా పంచాయతీ ఆస్తుల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

**ఉపాధి హామీ పథకం అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి**

ఉపాధి హామీ పథకం అమలులో పురోగతి చాలా తక్కువగా ఉందని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. మండలాల్లో ఎంత మంది లేబర్ వస్తున్నారు ? రానున్న 3 నెలల్లో లక్ష్యాన్ని ఎలా సాధిస్తారు? ఎంపిడిఓలు రోజూ ఈ అంశంపై సమీక్ష చేస్తున్నారా అని కలెక్టర్ ఎంపిడిఓలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే 90 శాతం లక్ష్యాన్ని సాధించాల్సి ఉండాల్సిందని కలెక్టర్ పేర్కొన్నారు.. ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకుంటేనే లక్ష్య సాధన సాధ్యమవుతుందని, కానీ



అధికారులు ఆ విధంగా పనిచేయడం లేదని కలెక్టర్ పేర్కొన్నారు.మండలాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు ఖాళీగా ఉంచకూడదని గత నాలుగు వారాల నుంచి చెప్తున్నప్పటికీ, ఇంకా ఆదోని, కొసిగి, కౌతాళం, పెద్దకడుబూరు, ఆలూరు, కృష్ణగిరి, దేవనకొండ, తుగ్గలి మండలాల్లో ఫీల్డ్ అసిస్టెంట్ లను ఖాళీగా ఉంచడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. ఉపాధి కూలీలు ఉపాధి కోసం ఎదురుచూస్తూ ఉంటే ఫీల్డ్ అసిస్టెంట్లు నియమించకుండా ఎందుకు అలసత్వం వహిస్తున్నారని ఎంపిడిఓలపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లు పోస్టులు ఖాళీగా ఉన్న మండలాల ఎంపిడిఓలకు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని కలెక్టర్ అదనపు పిడిని ఆదేశించారు.. వారంలోపు ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించుకోకపోతే సంబంధిత ఎంపీడీవోలపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉంటే ప్రోగ్రెస్ ఏ విధంగా సాధిస్తారు? ఇప్పటి నుంచి లేబర్ శాతాన్ని పెంచగలిగితేనే మార్చి నాటికి టార్గెట్ సాధించే అవకాశం ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు..సి.బెలగల్ మండలంలో 84 శాతం పురోగతి సాధించగా ఎమ్మిగనూరు, నందవరం, గోనెగండ్ల, వెల్దుర్తి, ఓర్వకల్లు, కౌతాళం మండలాల్లో 60 శాతం కంటే తక్కువ శాతం కంటే తక్కువ ఎందుకు ఉందని కలెక్టర్ ఎంపిడిఓలను ప్రశ్నించారు.. అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పనుల కల్పనలో పురోగతిలో చివర్లో ఉన్న సాధించిన ఐదు మండలాల ఎంపిడిఓలను ప్రతి శనివారం పిలిపించి వివరణ అడుగుతామని కలెక్టర్ పేర్కొన్నారు.లక్ష్య సాధనకు వీలుగా మూడు రెట్లు పనులు శాంక్షన్ చేసుకోవాలన్నారు. ఎంపిడిఓలు సాఫ్ట్వేర్ లో వర్క్ ఐడి జనరేషన్, మస్టర్స్ అప్డేషన్ పై అవగాహన పెంచుకోవాలని, అందువల్ల ఎటువంటి అవకతవకలకు ఆస్కారం ఉండదన్నారు. హార్టికల్చర్ ప్లాంటేషన్ కు సంబంధించి మండలంలోని గ్రామాల్లో జరిగిన ప్లాంటేషన్ పనులను ఎంపిడిఓలు, ఎపిఓ, ఎపిడి సర్టిఫై చేసిన తర్వాత మాత్రమే పేమెంట్ జనరేట్ చెయ్యాలని కలెక్టర్ స్పష్టం చేశారు.పంచాయతీ పనులకు సంబంధించి 830 పనులు మంజూరు కాగా అందులో 581 పనులు మాత్రమే పూర్తి అయ్యాయన్నారు. ఇందులో మంత్రాలయం, ఆలూరు, పెద్దకడుబూరు, కొసిగి, కౌతాళం, చిప్పగిరి, కోడుమూరు, ఆస్పరి మండలాల్లో పనుల్లో పురోగతి లేదని, పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఎంపిడిఓలు, పంచాయతీ రాజ్ ఎఈలను ఆదేశించారు.. ఎంపిడిఓలు ఎప్పటికపుడు పనులు జరుగుతున్న గ్రామాల్లో పర్యటించి రోడ్ల నిర్మాణపు పనులు సంక్రాంతి లోపు పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఎంఎస్ఎంఈ సర్వేకు సంబంధించి ప్రభుత్వం చాలా ప్రాముఖ్యత ఇస్తోందన్నారు.వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంఎస్ఎంఈ సర్వే వేగవంతం చేయాలని ఎంపిడిఓలకు చెప్పినప్పటికీ, ఇంతవరకు 48 సచివాలయాల్లో సర్వే ఇంకా ఎందుకు మొదలు కా సంబంధిత ఎంపీడీవోలపై జిల్లా కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. ఆదోనిలో 9, గోనెగండ్లలో 4, కొసిగిలో 2, కౌతళంలో 2, పెద్దకడుబూరులో 12, ఎమ్మిగనూరులో 7, కృష్ణగిరిలో 1, నందవరంలో 3, మంత్రాలయంలోని 4 సచివాలయాల్లో ఎంఎస్ఎంఈ సర్వే మొదలు కాలేదని, సచివాలయ సిబ్బంది ద్వారా సర్వే వేగవంతం అయ్యేలా చూడాలని కలెక్టర్ ఎంపిడిఓలను ఆదేశించారు.. ఫిబ్రవరి 1వ తేది నాటికి ఎంఎస్ఎంఈ సర్వేను కచ్చితంగా పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సర్వేకు సంబంధించి ఏవైనా సాంకేతిక సమస్యలు ఉన్నట్లయితే జిల్లా పరిషత్ సీఈఓ, పరిశ్రమల శాఖ జిఎం దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, అదనపు ఎస్పీ (అడ్మిన్) జి.హుస్సేన్ పీరా, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, పంచాయతీ రాజ్ ఎస్ఈ రామ చంద్రారెడ్డి, గనుల శాఖ అధికారి రావిచంద్, డిపిఓ భాస్కర్, జలవనరుల శాఖ ఎస్ ఈ బాలచంద్రారెడ్డి, అన్ని మండలాల ఎంపిడిఓలు, ఈఓఆర్డిలు తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## డాక్టర్ జి కొండారెడ్డి దంత వైద్యశాలలో
# ఉచిత వైద్య శిబిరం

**54 వార్షికోత్సవం సందర్భంగా ఉచిత కన్సల్టేషన్..డాక్టర్ జి. దివ్య రెడ్డి**

**నెల్లూరు డిసెంబర్ 18సుర్య న్యూస్** నెల్లూరు నగరంలోని స్థానిక నెల్లూరు జిల్లా జర్నలిస్ట్ భవన్ నందు డాక్టర్ దివ్య రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ జి కొండారెడ్డి దంత వైద్యశాలలో వైద్య



సేవలు అందిస్తున్నట్లు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ దివ్య రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు నగరంలో ప్రముఖ దంత వైద్యశాల అయినటువంటి డాక్టర్ కొండారెడ్డి దంత వైద్యశాల ఏర్పడి 54 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నెల్లూరు నగరంలోని చిల్డ్రన్స్ పార్క్ రోడ్ లో ప్రారంభించబడిన డాక్టర్ కొండారెడ్డి డెంటల్ స్టూడియోలో ఉచిత కన్సల్టేషన్, డెంటల్ ఎక్రేపై 50% అన్ని రకముల దంత చికిత్సలపై 20% డిస్కౌంట్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలియజేశారు. కావున ఈ ఆఫర్ డిసెంబర్ 31వ తేదీ వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.డాక్టర్ కొండారెడ్డి డెంటల్ స్టూడియోలో అన్ని రకములైన అత్యాధునిక దంత వైద్య సేవలను సామాన్య ప్రజలకు అందుబాటు ధరలకే అందిస్తున్నట్లు డాక్టర్ దివ్య రెడ్డి తెలిపారు. నెల్లూరు జిల్లా ప్రజలు ఈ వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని కోరారు.. ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు, ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు డాక్టర్లు అందుబాటులో ఉంటారని తెలిపారు పై కార్యక్రమంలో డాక్టర్ జి మనోజ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధితో ఎందరో
# పేదల ప్రాణాలు కాపాడుతున్నాం

**శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి**

**పులివెందుల డిసెంబర్ 18 సూర్య న్యూస్:** ముఖ్యమంత్రి సహాయనిధి తో రాష్ట్రంలోని ఎందరో పేద ప్రజల ప్రాణాలను కాపాడుతున్నామని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి



రామగోపాల్ రెడ్డి అన్నారు. పులివెందుల నియోజకవర్గంలో పలువురికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బుధవారం నాడు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేద ప్రజల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. అనంతరం పులివెందుల పట్టణం గుంత బజార్ కి చెందిన సయ్యద్ షఫీ కు రూ.20,000/-, పెద్ద కొండప్ప కాలనీకు చెందిన సలేముల హుస్సేన్ బి కు రూ.59,683/-, పాములూరు గ్రామానికి చెందిన నాగూరు రామకృష్ణారెడ్డి కు రూ.45,000/-, బూచుపల్లి గ్రామానికి చెందిన నంద్యాల రవీంద్రనాథ్ రెడ్డి కు రూ.59,200/- రూపాయలు ఆర్థిక సహాయం మంజూరు కాగా లబ్ధిదారులకు శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు శాసనమండలి సభ్యులు రాంగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సాహిత్యాభిలాషతోనే..
## తెలుగు భాష ఔనత్యాన్ని చాటిచెప్పడానికి
# తెలుగు సాహితీ యాత్ర స్థలాలు

**జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి**

**చిలకలూరిపేట డిసెంబర్ 18సూర్య న్యూస్** పర్యాటకంలో భాగంగా తెలుగు సాహితీ యాత్ర స్థలాలు అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయడం తెలుగుభాషపై, సాహిత్యంపై ఉప ముఖ్యమంత్రి



పవన్ కళ్యాణ్‌కు ఉన్న అపారమైన అభిమానానికి నిదర్శమని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. బుధవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ప్రజలను ముందుకు నడిపించడంలో.. చైతన్య పరచడంలో సాహిత్యానిదే కీలకపాత్రని అటువంటి సాహిత్యంతో సన్నిహితంగా ఉండటం జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌కు ముందు నుంచి ఉన్న అలవాటని తెలిపారు. ఈ దిశగానే మాతృ భాషపట్ల నవతరంలోనూ, చిన్నారుల్లోనూ ప్రేమాభిమానాలు పెంచడంతోపాటు- మన కవులు, రచయితల గొప్పదనాన్ని తెలియచేసేలా తెలుగు సాహితీ యాత్రలు నిర్వహించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తామనిప్రకటించటంఅభినందనీయమన్నారు. భావి తరానికి తెలుగు భాష ఔన్నత్యాన్ని చాటి చెప్పటానికి జగన్ ఐదేళ్ల పాలనలో తెలుగు భాష, సాహిత్యం నిరాదరణకు గురైందని ధ్వజమెత్తారు. పవన్ కళ్యాణ్ చదివిన లక్షల పుస్తకాలు సమాజాన్ని అర్థం చేసుకోవటానికి దోహదపడ్డాయని బాలాజి అన్నారు. ఈ దిశగానే తాను అభిమానించే కవి గుంటూరు శేషంద్ర శర్మను నేటి యువతకు పరిచయం చేసింది పవన్ కళ్యాణ్ అని వెల్లడించారు. ఈ క్రమంలోనే పవన్ కళ్యాణ్ శ్రీశ్రీ, గురజాడ, చలం, గుర్రం జాషువా, విశ్వనాథ సత్యనారాయణ, తిలక్, దేవులపల్లి కృష్ణశాస్త్రి లాంటి గొప్ప కవులు, రచయితల స్వస్థలాలు, అక్కడ వారి జ్ఞాపకాలను కాపాడటం ద్వారా, వారి సాహిత్య సేవలు తెలిపే స్మారక కేంద్రాలు నిర్మాణం ద్వారా ఆ ప్రాంతాలను అభివృద్ధి చేయటానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని వెల్లడించారు. తెలుగు భాషకు సేవలందించిన కవులు, రచయితలు స్వస్థలాలు, నివసించిన ప్రదేశాలు, వారి జ్ఞాపకాలు ఉన్న ప్రాంతాలను, ప్రముఖ గ్రంథాలయాలను భాషాభిమానులు, విద్యార్థులు సందర్శించేలా అభివృద్ధి చేయనున్నారని పేర్కొన్నారు. భావి తరానికి తెలుగు భాష ఔన్నత్యాన్ని, భాష సంస్కృతిని చాటి చెప్పటానికి ప తెలుగు సాహితీ యాత్ర స్థలాల యాత్రలు దోహదపడనున్నాయని బాలాజి అభిప్రాయపడ్డారు.

## పేదలకు దుప్పట్లు నూతన సంవత్సరం క్యాలెండర్లు పంపిణీ





**దుత్తలూరు డిసెంబర్ 18 సూర్య న్యూస్** మండల పరిధిలోని ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ వారు నెల్లూరు రూరల్ ఎర్రకోనేటి మిట్ట మరియు ముత్తుకూరు మండలం దేవర దిబ్బ గ్రామాల్లోని ఎస్టీ కాలనీ నందు పేదలకు దుప్పట్లు మరియు 2025 వ సంవత్సరం క్యాలెండర్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ మేరకు పాస్టర్ కరుణాకర్, ఈఎంసీ ఫౌండేషన్ వారికి సమాచారం అందించగా వెంటనే వారు స్పందించి దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని పి ఎడ్వర్డ్ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందువలన అనేక ప్రాంతాల్లో ఇటువంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేస్తున్నామని కాబట్టి ఈ సందర్భంగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.

# గౌరవరం వద్ద డివైడర్‌ను ఢీకొని పల్టీ కొట్టిన కారు

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్18 సూర్య న్యూస్** జగ్గయ్యపేట నియోజకవర్గం గౌరవరం సమీపంలోని బుధవారం హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్తున్న కారు పల్టీకారులోని వారు సురక్షితం.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.అయితే గత నెలలో జగ్గయ్యపేట తాతయ్య చొరవతో దాన్ని ఐరన్‌తో అక్రమ రోడ్డు మూసివేసి ప్రజల మన్ననలు పొందారు. ఎందుకో తెలియదు, తర్వాత గ్రామస్థులు దాన్ని తొలగించారు. ప్రమాదాలు జరగడానికి కారణమవుతున్న ఆ దారిని తొలగించడం నేరం కాదా? దయచేసి అధికారులు, హైవే అధికారులు స్పందించాలి.దాన్ని చూసిన మీడియా జర్నలిస్టులు దాన్ని మూసివేశారు. కొందరు మళ్లీ దాన్ని తొలగించారు.గత వారం ఆ ఊర్లో ఒక వ్యక్తి రోడ్డు ప్రమాదానికి గురైనట్లు జగ్గయ్యపేట నాయకుడి పరామర్శ ద్వారా తెలుస్తుంది.గౌరవరంలో అక్రమ రోడ్డు క్రాసింగ్‌ను పరిశీలిస్తే, గతంలో అక్కడ ఇంటెలిజెన్స్ అధికారుల కుటుంబం ప్రమాదానికి గురై, ఒకరు మరణించగా, అనేక మంది ప్రజలు అక్కడే ప్రాణాలు కోల్పోయారు. పోలీస్





డిపార్ట్‌మెంట్ వారు కూడా అక్కడ రోడ్డు ప్రమాదానికి గురయ్యారు.ప్రమాదాలు ఎన్ని జరిగాయో అనేది అధికారులు వెల్లడిస్తే తెలుస్తుంది. గత సంవత్సరం ఆ గ్రామ యువకుడు అక్కడికక్కడే చనిపోవడంతో, జగ్గయ్యపే గ్రామాల ప్రజలు ఆందోళన చేయగా అప్పటి ఎమ్మెల్యే సామినేని ఉదయభాను మూసివేయించి ప్రజల మన్ననలు పొందారు. అయితే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుని దాన్ని శాశ్వతంగా మూసివేయ కపోవడం వల్లనే ఈ ప్రమాదాలు జరుగుతున్నా యని ఆయా పరిసర ప్రాంతాల గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. అన్ని పార్టీల ప్రతిపక్షాలకు చెందిన నాయకులు ఈ సమస్యపై మౌనంగా ఉండటం దురదృష్టకరం, బాధాకరం.ఈ విష యంలో నాయకుల నిర్లక్ష్యం, అధికారుల చూసీచూడనట్లుగా వ్యవహరించడం గ్రామాల ప్రజలకు శాపంగా మారింది.

# ఘనంగా హనుమాన్ చాలీసా

**అనంతపురం డిసెంబర్ 18 సూర్య న్యూస్ :** నగరంలో లలిత గల పరిషత్ నందు హనుమాన్ చాలీసా ప్రచార సమితి మరియు శ్రీ పవన యువజన సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో





బుధవారం హనుమాన్ చాలీసా వ్యక్తిగత మరియు గ్రూపు విభాగంలో నిర్వహించిన పోటీలకు నగరంలో వివిధ పాఠశాల నుంచి దాదాపు 56 పాఠశాల నుంచి పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు హాజరు అయ్యి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించడం జరిగింది.ఈ సంద ర్భంగా డివో మాట్లాడుతూ హనుమాన్ చాలీసా పోటీలు నిర్వహించడం సమాజంలో మంచి జరగడానికి ఇలాంటి కార్యక్రమాలు చాలా అవసరమని నేటి విద్యార్థులే రేపటి పౌరులు అని, విద్యార్థులను మంచి మార్గంలో తీసుకెళ్లడానికి ఇలాంటి పోటీలు దోహతపడ తాయన్నారు.ఈ కార్యక్రమంలో లలిత కళా పరిషత్ సెక్రెటరీ పద్మజ ఆకుల రాఘవేంద్ర, ఎస్కే యూనివర్సిటీ మాజీ రిజిస్టర్ సుధాకర్ బాబు, సంధ్యా మూర్తి, ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ అపుస్మ నాయకులు పుల్లారెడ్డి, రవికుమార్, శ్రీనాథ్, నాగరాజు,ప్రైవేట్ స్కూల్ అసోసియేష ఏ డి పి ఎస్ ఏ రవి చంద్రారెడ్డి , రమణారెడ్డి, రాఘవేంద్ర , మహేంద్రుడు, హనుమాన్ చాలీసా ప్రచార సమితి సభ్యులు వకిల్ మురళి, సత్యనారాయణ, ప్రసాద్ , శ్రీధర్, మల్లికార్జున, పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలు పరిష్కరించడమే
# ప్రభుత్వ ధ్యేయం

**దుత్తలూరు డిసెంబర్ 18సూర్య న్యూస్** మండల కేంద్రమైన దుత్తలూరు గ్రామ సచివాలయం బిట్ -1లో బుధవారం గ్రామ రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగింది.



ఈ కార్యక్రమంలో దుత్తలూరు మండలంలోని గ్రామ ప్రజలు పాల్గొని భూ సమస్యలు సంబంధించిన విషయాలను స్థానిక తహశీల్దార్ వై నాగరాజుకు వివరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ వారు వారి పొలాలకి సంబంధించిన సమస్యల్ని అర్జీల రూపంలో వారి వద్ద నుంచి స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా తహశీల్దార్ వారు మాట్లాడుతూ, వీలైనంత త్వరగా భూ రీ సర్వే సదస్సుల్లో వచ్చిన ప్రతి అర్జీలను పరిశీలించి సమస్యలకు మార్గం చూపుతానని అన్నారు. అలాగే ఈరోజున రైతులు పడుతున్న భూ సమస్యల విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి పరిష్కారం చూపేందుకు భూ రీ సర్వే సదస్సు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా దేశానికి రైతే రాజు అని రైతు బాగుంటేనే మనం బాగుంటామని అన్నారు. అనంతరం 19వ తేది నేడు దుత్తలూరు గ్రామ సచివాలయం బిట్ -11లో భూ రీ సర్వే సదస్సు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ సిబ్బంది, సచివాలయం సిబ్బంది మరియు మండల టిడిపి గ్రామ నాయకులు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరు హొటల్లో,దుకాణాల్లో
# ఆకస్మిక తనిఖీలు

**దుకాణాలను తనిఖీ చేస్తున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్**

**ప్లాస్టిక్ అమ్మినా, వినియోగించిన జరిమానా**

**ప్లాస్టిక్ కవర్లు, డిస్పోజల్ గ్లాసులు స్వాధీనం**

**దుకాణాదారులకు జారిమానాలు విధింపు**

**120 మైక్రాన్‌లకన్నా తక్కువ కవర్లు వినియోగిస్తే భారీ జరిమానాలు**



**ఎమ్మిగనూరు టౌన్ డిసెంబర్ 18 సూర్య న్యూస్ :** పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ బ్యాగుల వాడకంపై అంక్షలు ఉన్నప్పటికీ ఎమ్మిగనూరు పట్టణంలో విక్రయాలు యథేచ్ఛగా కొనసాగుతు న్నాయి. మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి ఆదేశాల మేరకు బుధవారం మున్సిపల్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. పట్టణంలో రోజువారి తనిఖీలో భాగంగా అన్నమయ్య సర్కిల్ నందు టిఫిన్ సెంటర్లు తనిఖీ చేయడం జరిగింది. తనిఖీలో భాగంగా ప్లాస్టిక్ వినియోగిస్తున్నట్టు గుర్తించి వారికి జరిమానా విధించడం జరిగింది. నిషేధిత ప్లాస్టిక్ కవర్ల వినియోగం మానవ జీవితానికి మనుగడకు తీవ్ర మైన దుష్ప్రభావాలను చూపుతాయని వారు తెలియజేసారు. ప్రతి వ్యాపార వాణిజ్య దుకాణదారులందరూ మరియు వినియోగదారులు నిషేధిత ప్లాస్టిక్ వినియోగించడం వల్ల అనేక రకాలైన ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని తెలియజేస్తూ మన దైనందిక జీవితంలో రోజువారి కార్యక్రమంలో భాగంగా ఉదయం నిద్ర లేవడం మొదలుకొని, నిషేధిత ప్లాస్టిక్కు ఎక్కడో ఒకచోట, పాల ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్, వాటర్ ప్యాకెట్స్ ,శుభకార్యాల్లోనూ, హొటల్ నుండి, రెస్టారెంట్ నుండి, నిషేధిత ప్లాస్టిక్ కవర్లో ఆహారాన్ని తీసుకోవడం వల్ల, ప్లాస్టిక్ కవర్లలో టి పానీయాలు వినియోగిస్తుండడం వల్ల మానవ ఆరోగ్యం పైన తీవ్రమైనటువంటి ముప్పు ఉందని కావున ప్రతి ఒక్కరు నిషేధిత ప్లాస్టిక్ వినియోగించకుండా వాటికి ప్రత్యామ్నాయమైన వస్తువులపై దృష్టి పెట్టి వాటిని వినియోగించాలని వారు వివరించారు. నిషేధిత ప్లాస్టిక్ వినియోగించినట్టయితే భారీజరిమానాలు విధించబడతాయని వారు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, పర్యావరణ కార్యదర్శులు గోవిందు, లక్ష్మన్న ,శేఖర్ పాల్గొన్నారు.

# ఘనంగా మైనార్టీ హక్కుల దినోత్సవం



**కృష్ణా /బ్యూరో మచిలీపట్నం డిసెంబర్ 18 సూర్య న్యూస్ :** ఏ.పీ.ఆర్ స్కూల్ మైనారిటీ బాయ్స్ మచిలీపట్నం నందు మైనారిటీ హక్కుల దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కె.వి.ఆర్ కృష్ణయ్య సీనియర్ సివిల్ జడ్జి మచిలీపట్నం వారు పాల్గొని విద్యార్థులకు రాజ్యాంగంలో ఉన్నట్టు వంటి హక్కుల గురించి మరియు మైనారిటీ హక్కుల గురించి అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి, ఉమ్మడి కృష్ణాజిల్లా, అబ్దుల్ రబ్బాని మైనారిటీ పాఠశాల ప్రిన్సిపల్ వి.వెంకటేశ్వరరావు సీనియర్ లాయర్స్ అయినటువంటి అజ్మతునిసా , ముసలయ్య మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధిద్దాం - ఎంపీడీవో గిడ్డయ్య

**ఆరోగ్య పరిరక్షణ మన అందరి బాధ్యత -హెల్త్ సూపర్వైజర్ అమర్నాథ్ రెడ్డి**

**పేదరిక నిర్మూలన - జీవనోపాదుల మెరుగుదలకు కృషి చేద్దాం - వెలుగు ఏపీఎం స్వర్ణలత**

**పిల్లల సంరక్షణ, సంపూర్ణ అక్షరాస్యతను సాధించేలా ప్రతిజ్ఞభూనుదాం - ఐసిడిఎస్ సూపర్వైజర్ సుహాసిని**

**చిన్నగొట్టిగల్లు డిసెంబర్ 18 సూర్య న్యూస్:** సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించి పేదరికం లేని సమాజాన్ని స్థాపిందామని







చిన్నగొట్టిగల్లు ఎంపీడీవో గిడ్డయ్య పేర్కొన్నారు. బుధవారం జిల్లా పంచాయతీరాజ్ కోఆర్డినేటర్ షణ్ముగం, ఎంపీడీఓ గిడ్డయ్య సంయుక్త ఆధ్వర్యంలో లోకలైజేషన్ సస్టైనబుల్ డెవలప్మెంట్ ఏరియా పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భాకరాపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణ మన అందరి బాధ్యత అని అన్నారు. మాతృ మరణాలు తగ్గించుట,అంగన్వాడి కేంద్రాలను అభివృద్ధి చేయుట, లైంగిక ఆరోగ్యాల పట్ల జాగ్రత్త, శిశు మరణాలు లేకుండా చేయుట, పౌష్టికాహారాన్ని అందజేయుట,అంటూ వ్యాధులను నివారించుట, వంటి ఆరోగ్య వైద్య సేవలు గురించి వివరించారు.ఆయుష్మాన్ భారత్ సేవలతో పాటు జననీ సురక్ష యోజన, ఎన్హెచ్ఎం, ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ యోజన, నవజాత శిశు సంరక్షణ పథకంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వెలుగు ఏపిఎం స్వర్ణలత మాట్లాడుతూ మహిళలు స్వయం శక్తి సంఘాల ద్వారా ఆర్థిక అభివృద్ధిని సాధించాలన్నారు. మహిళలు అన్ని రంగాలల్లో అభివృద్ధి చెందినప్పుడే సాధికారత సాధ్యమన్నారు.పరిసరాల పరిశుభ్రత తో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే హెల్త్ ఈజ్ వెల్త్ అన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ సుహాసిని మాట్లాడుతూ సంపూర్ణ అక్షరాస్యతను సాధించడానికి 100% పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలన్నారు. నేషనల్ హెల్త్ మిషన్, పీఎం పోషన్ అభియాన్, సర్వ శిక్ష అభియాన్, మధ్యాహ్న భోజన పథకం, సుకన్య సమృద్ధి యోజన, బేటి బచావో బేటి పడావో వంటి ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అందరి చేత ఆమె ప్రతిజ్ఞ చేయించారు. పిల్లల సంరక్షణ,పోషణలతో పాటు సంపూర్ణ అక్షరాస్యతను సాధించినప్పుడే సుస్థిరాభివృద్ధి లక్ష్య సాధన సాధ్యమవుతుందని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యుగంధర్ రెడ్డి,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సతీష్ కుమార్, ఈ ఓ పి ఆర్ డి సోమశేఖర్ రెడ్డి, హెచ్ వో శివకుమారి,సర్పంచులు సాకిరి భూపాల్, నాగచెంగమ నాయుడు, మనోహర్,విజయ్ కుమార్,విమల,మాదవి మునిరామ్,పంచాయతీ కార్యదర్శులు రామ్ మోహన్, గిరిబాబు, విజయ్ కుమార్, వీఆర్వో మస్తాన్ అగ్రికల్చర్ అసిస్టెంట్ కిషోర్ కుమార్సర్వేయర్ రహంతుల్లా,ఎం సి వో గిరి,రేవతి,దీప,అన్నపూర్ణ,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

### కుక్కునూరు లో గిరిజన గ్రామాల్లో మమ్మురంగా
# సీసీ రోడ్డు నిర్మాణ పనులు

**కుక్కునూరు డిసెంబర్ 18 సూర్య న్యూస్** స్థానిక మండలంలో కూటమి నాయకులు ఆధ్వర్యంలో గిరిజన గ్రామాల్లో సైతం రహదారి సిసి రోడ్ల నిర్మాణం పనులు జోరుగా



కొనసాగుతున్నాయి. స్థానిక కూటమి నాయకుల ఆధ్వర్యంలో మండలం లోని కుక్కునూరు పంచాయతి వంజంవారి గుంపు రోడ్డు లోని సీసీ రోడ్డు నిర్మాణ పనులు బుధవారం నాడు ప్రారంబించారు . వైసీపీ ప్రభుత్వం లో నోచుకోని రోడ్డు నిర్మాణ పనులు కూటమి ప్రభుత్వము వచ్చిన ఆరు నెలలలో మండలంలోని గిరిజన గూడెలలో సైతం అభివృద్ధి,రహదారి పనులు ఊపందుకున్నాయి. ఇలా వేగవంతంగా రహదారి,అభివృద్ధి పనులు ప్రారంభం అవ్వడం సంతోషంగా ఉంది అని రానున్న కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ పల్లె అభివృద్ధి కృషి చేస్తున్న విధంగా మా మండలంలో కూడా డోలి రహిత రోడ్డు నిర్మాణం కోసం ప్రయత్నం చేస్తామని ఈ సందర్భంగా టీడీపీ మండలం అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరావు తెలిపారు. అలానే జనసేన మండల అధ్యక్షులు ములిశెట్టి యుగంధర్ మాట్లాడుతూ రాబోయే కాలంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సహకారం తో మిగిలిన సీసీ రోడ్డు పనులు పూర్తి చేసి అభివృద్ధి పనులు పరుగులు పెట్టిస్తామని తెలిపారు. అలానే ఎంపీ పుట్టా మహేష్ కుమార్,ట్రైకర్ చైర్మన్ బోరగం శ్రీనివాస్ సహకారం తో మండల మరింతగా అభివృద్ధి చెందుతుంది అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరరావు,జనసేన పార్టీ అధ్యక్షులు ములిశెట్టి యుగంధర్ , టిడిపి సీనియర్ నాయకులు కోటగిరి సత్యనారాయణ, ఉపసర్పంచ్ పిచ్చుక రాజు, రమణారాజు, పులి శ్రీను, శీలం లక్ష్మయ్య, కొవ్వసు నాగార్జున, మడకం దుర్గయ్య, వెంకటేశ్వర్లు,జనసేన ఉపాధ్యక్షుడు మంత్రి గోపాల కృష్ణ తదితరులు పాల్గొన్నరు.

### కొత్తపేటలో వైభవంగా
# లక్కీ రెస్టారెంట్ ప్రారంభం

**లాంఛనంగా ప్రారంభించిన నగరం మేయర్ రాయన భాగ్యలక్ష్మి**


**విజయవాడ డిసెంబర్ 18 సూర్య న్యూస్** స్థానిక కొత్తపేట కోమల విలాస్ సెంటర్లో లక్కీ రెస్టారెంట్ అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. బుధవారం లక్కీ రెస్టారెంట్ ను



విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి లాంఛనంగా ప్రారంభించారు. ఇరానీ చాయ్ కౌంటర్ ను షేక్ ఫాతిమా బేగం , క్యాష్ కౌంటర్ ను గూడేల శ్యాం కుమార్– జ్యోతిక కళ్యాణి దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వన్ టౌన్ ప్రాంతంలో లక్కీ రెస్టారెంట్ ప్రారంభం కావడం అభినందనీయమని అన్నారు. చక్కటి ఆహార పదార్థాలను అందజేసి ఈ ప్రాంతం పేరును లక్కీ రెస్టారెంట్ సెంటర్ గా పిలుచుకునేంతగా ప్రజలకు చేరువ కావాలని నిర్వాహకులకు సూచించారు. లక్కీ రెస్టారెంట్ ప్రొప్రైయిటర్లు షేక్ ఖాజా మొహినుద్దీన్, రాళ్లపల్లి లక్ష్మి మాట్లాడుతూ వన్ టౌన్ ప్రాంత ప్రజలకు చక్కటి రుచికరమైన ఆహార పదార్థాలను అందజేయాలనే లక్ష్యంతో తాము లక్కీ రెస్టారెంట్ ను ప్రారంభించడం జరిగిందని చెప్పారు. అందరికీ అందుబాటు ధరలలో వెజ్, నాన్ వెజ్ బిర్యానీలు, షవర్మ, గ్రిల్ చికెన్, వివిధ రకాల టిఫిన్లు, ఇరానీ చాయ్, తదితర ఆహార పదార్థాలను రుచికరంగా, పరిశుభ్రమైన వాతావరణంలో ప్రజలకు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. లక్కీ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కార్పొరేటర్లు మహదేవు అప్పాజీ రావు, మరుపిళ్ల రాజేష్, ఉమ్మడి చంటి, మండే పూడి ఛటర్జీ, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పోతిన వెంకట మహేష్, పోతిన బేసు కంటేశ్వరుడు, రాయన నరేంద్ర,అత్తులూరి పెద్దబాబు, మైలవరపు దుర్గా రావు, సగురుపిళ్ల రమేష్, పైలా పాపారావు, దేరంగుల రమణ, పోతిన అవినాష్, పిళ్లా సూరిబాబు(జగ్గు),మజ్జి శ్రీను,లింగిపల్లి రామకృష్ణ, ఈది పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# సూస్థిర అభివృద్ధి లక్ష్యాలు


**దేవరపల్లి డిసెంబర్18 సూర్య న్యూస్** మండల పరిషత్ కార్యాలయము నందు సుస్థిర అభివృద్ధి లక్ష్యములు(%ూాణ+%) కార్యక్రమము 2వ బ్యాచ్ 2 వ రోజు శిక్షణ




కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమమును మండల పరిషత్ అధ్యక్షులు కెవికె దుర్గారావు ప్రారంభించినారు. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి యస్ వేణుగోపాల రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది ఐసిడిఎస్ సిబ్బంది ఆరోగ్య శాఖ రూరల్ వాటర్ సర్వీసెస్ ఏఈ మండల పరిషత్ ఈవో పి ఆర్ అండ్ ఆర్ డి మరియు వెలుగు ఏఈ నాగలక్ష్మి ఆరోగ్య శాఖ వారు మరియు ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో పావర్టీ విలేజెస్ గురించి మరియు ఆరోగ్యవంతమైన గ్రామాల యొక్క విధి విధానాలు గ్రామాల్లో నీటి సమృద్ధి మార్గములు గ్రామాలను పరిశుభ్రమైన పచ్చనైన గ్రామాలుగా తీర్చిదిద్దడం స్వయం సమృద్ధి సదుపాయాలు గల గ్రామాలు నిర్మించడానికి మరియు సామాజిక న్యాయము మరియు సామాజిక భద్రత కలిగిన గ్రామాలుగా రూపొందించడానికి సుపరిపాలన అందించే గ్రామాలుగా తీర్చిదిద్దడం వంటి లక్ష్యముగా వాటికి సంబంధించిన అంశాలు గూర్చి మండల స్థాయి అధికారులకు మరియు పంచాయతీ కార్యదర్శులకు సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ శిక్షణ కార్యక్రమాలు ఆరు రోజులు పాటు మండల పరిషత్ కార్యాలయం నందు నిర్వహిస్తారు. 2వ బ్యాచ్ నాకు శిక్షణ జరుగును.

## రైతు బీమా పథకాల గడువు -వ్యవసాయ అధికారి

**రాయదుర్గం డిసెంబర్18 సూర్య న్యూస్ :** వాతావరణ అధికార బీమా, ప్రధానమంత్రి పనల్ బీమా ప్రీమియం చెల్లించుటకు డిసెంబర్ 31వ తేదీ వరకు గడువును



పుడగించినట్లు రాయదుర్గం వ్యవసాయ అధికారి లక్ష్మణ్ నాయక్ తెలిపారు. రాయదుర్గం మండలం మెచ్చిరి గ్రామంలోరైతు సేవ కేంద్రం నందు పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి అధికారి మాట్లాడుతూ వాతావరణ ఆధారిత భీమా మరియు ప్రధానమంత్రి ఫసల్ బీమాకు ప్రీమియం చెల్లించుట కు ఈనెల 31వ తారీకు చివరి తేదీగా రైతులకు వివరించారు. రబీ 2024వ సంవత్సరంలో పంట సాగు చేసిన ప్రతి ఒక్క రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని కోరారు. వేరుశనగ వరి కంది పంటల కాశించు వివిధ చీరపీడల నివారణ చర్యల గురించి వివరించడం జరిగినది అదేవిధంగా రబీ 2024 సంవత్సరంలో పంట సాగు చేసిన ప్రతి ఒక్క రైతు పంట నమోదు చేయించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వ్యవసాయ విస్తరణ అధికారి రైతు సేవ కేంద్రం సిబ్బంది మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఘనంగ జరిగిన గజ్జహల్లి ఆంజనేయ స్వామి భూమి పూజ కార్యక్రమం

**భూమి పూజ కోసం హెూమంలో పాల్గొన్న గజ్జహల్లి తిమ్మారెడ్డి దంపతులు మరియు హనుమంత రెడ్డి, గ్రామస్తులు**

**హొళగుంద డిసెంబర్ 18 సూర్య న్యూస్:** హొళగుంద మండలంలోని గజ్జహల్లి లో బుధవారం శ్రీ ఆంజనేయ స్వామి








జీర్ణోద్ధారణ మరియు కొత్తగా నిర్మించే శిల దేవాలయ నిర్మాణం పనులు భూమి పూజ కార్యక్రమం గజ్జెహల్లి తిమ్మరెడ్డి, గజ్జహల్లి హనుమంత రెడ్డి, గజ్జహల్లి విరుపాక్షి రెడ్డి వంశికులు గజ్జహల్లితిమ్మారెడ్డి ,సతీమణి గజ్జహల్లి సావిత్రమ్మ,, గజ్జెహల్లి హనుమంత రెడ్డి కుటుంబ సభ్యులు, గజ్జెహల్లి శ్రీనివాసరెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పురోహితులు జే.కే నర్సింగాచార్, జెకె.రాజీవ్ ఆచార్ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేసి,వేద మంత్రోచ్చారణలు పటిస్తూ గణపతి పూజ,గోపూజ,గో ప్రదక్షణ ,హెూమం, జైశ్రీరామ్, జై ఆంజనేయ,జై రామలక్ష్మణ జయ జయ ధ్వనుల మధ్య భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పూజల అనంతరం ఆంజనేయ ఆలయం పై కప్పు గోడను గడ్డపారతో తిమ్మారెడ్డి, సావిత్రమ్మలు గోడలను కూలగొట్టి మట్టిని ఎత్తివేశారు. భక్తులకు ఆలయ ధర్మకర్త హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ గజ్జహల్లి సాగునీటి సంఘం అధ్యక్షుడు మరియు వంశపారంపర్య ధర్మకర్త గజ్జిహల్లి హనుమంత రెడ్డి మాట్లాడుతూ ఆంజనేయస్వామి ఆలయం నిర్మించి వందేళ్లు అయిందని దాని ఆలన పాలన తమ వంశీకులే ఇప్పటి చూస్తున్నారని అన్నారు. ప్రజలు ఆధ్యాత్మిక చింతనతో మెలగాలని తమ కుటుంబం ధార్మిక కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుంటూ, సహాయ సహకారాలు అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వంశ పారంపర్య ధర్మకర్తలతో పాటు భక్తులు శివరామరెడ్డి, ఆదినారాయణ రెడ్డి,కృష్ణ సాగర్ రెడ్డి, రామ్ సాగర్ రెడ్డి, వరలక్ష్మి రెడ్డి, ఎం.హనుమంత్ రెడ్డి, వెంకన్న గౌడ, పూజారి రామ, సోమి, కాళ్లప్పాచారి, రామలింగ, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఉత్తమ సేవలు అందించాలి

**అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్**

**ఎమ్మెల్యేకు నాగాయలంక డబ్ల్యూడీసీ చైర్మన్ బండ్రెడ్డి సన్మానం**

**అవనిగడ్డ డిసెంబర్ 18 సూర్య న్యూస్ :** రైతులకు ఉత్తమ సేవలు అందించాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. బుధవారం నాగాయలంక నీటి డిస్ట్రిబ్యూటరీ



కమిటీ నూతన అధ్యక్షుడు బండ్రెడ్డి నాగ మల్లికార్జునరావు (చినబాబు) అవనిగడ్డలో ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ లను మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ పరిధిలోని రైతులందరికి సాగునీరు సక్రమంగా అందించి రైతుల మన్ననలు పొందాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు మెండు లక్ష్మణరావు (చంటి), పారిశ్రామికవేత్త గద్దిపాటి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ తలశిల వెంకట నరసింహారావు (నానీ) పాల్గొన్నారు.


# ఎర్ర బ్యాడ్జిలతో నిరసన



**రాయదుర్గం డిసెంబర్ 18 సూర్య న్యూస్** పట్టణంలోని ఆర్టీసీ డిపో ముందు ఎర్ర బ్యాడ్జిలతో గేట్ ధర్నా నిర్వహించారు. ఏపీఎస్ ఆర్టీసీ ప్రావిడెంట్ ఫండ్ పిఎఫ్, ట్రస్ట్ లో పెన్షన్ మంజూరులో ఉద్యోగులు పడుతున్న ఇబ్బందు లను ఎన్ఎంయు ఆధ్వర్యంలో కార్మికులు డిమాండ్ చేశారు. రాయదుర్గం డిపో లోని ఎన్ ఎం యు ఏ రాష్ట్ర నాయకులు, జోనల్ నాయకులు, రీజనల్ నాయకులు,డిపో నాయకులు , ఉద్యోగులు, సభ్యులు పాల్గొన్నారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన
# వేలూరు శ్రీనివాస్ రెడ్డి

**పులివెందుల డిసెంబర్18 సూర్య న్యూస్:** పట్టణ పరిధిలోని శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో బుధవారం ఉదయం కాంగ్రెస్ నాయకుడు వెంగళరెడ్డి కుమారుడి వివాహం



అత్యంత వైభవంగా జరిగింది. ఈ వివాహ మహెూత్సవ కార్యక్రమానికి పులివెందుల ప్రాంత కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు వేలూరు శ్రీనివాస్ రెడ్డి, కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి, శివ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి పది కాలాలపాటు చల్లగా ఉండాలని నూతన జంటను దీవించారు. తమ కుమారుడి వివాహానికి పులివెందుల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తరలిరావడం పట్ల వెంగళరెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

# మహా దాత డాక్టర్ పీవీజీ రాజు

**ఎమ్మెల్యే బుద్ధప్రసాద్**


**అవనిగడ్డ డిసెంబర్ 18సూర్య న్యూస్ :** విజయనగర సంస్థాన చివరి మహారాజు డాక్టర్ పూసపాటి విజయరామ గజపతి రాజు మహాదాత అని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మంగళవారం గుంటూరు వేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో బొమ్మిడాల శ్రీకృష్ణ మూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వర్గీయ మహారాజా డాక్టర్ పూసపాటి విజయరామ గజపతి రాజు శత జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సభకు



అతిధిగా విచ్చేసిన బుద్ధప్రసాద్ మహారాజా డాక్టర్ పీవీజీ రాజు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు జాతి చరిత్రను మలుపు తిప్పిన ఘనత మహారాజా డాక్టర్ పీవీజీ రాజుకే దక్కుతుందన్నారు. తమ సంస్థానంలో వేల ఎకరాలు వైద్య, విద్య సంస్థలకు దానం చేసిన గొప్ప దాత డాక్టర్ పీవీజీ రాజు అన్నారు. తెలుగు సాహిత్యం, తెలుగు సాంస్కృతికం, తెలుగు చరిత్ర గురించి ఎవరు రచనలు చేసినా విజయనగర సంస్థానం గురించి, డాక్టర్ పీవీజీ రాజు గురించి ఉదహరించకుండా రచనలు చేయటం అసాధ్యం అన్నారు. మహా కవి గురజాడ ఈ సంస్థానంలోనే ఉండేవారన్నారు. ఆదిభట్ల నారాయణ దాసు, ద్వారం వెంకట స్వామి నాయుడు, ఘంటసాల వెంకటేశ్వరరావు, పీ.సుశీల, ఇంకా మరెందరో విజయనగర సంస్థానంలోనే శిక్షణ పొందారన్నారు. ఈ సందర్భంగా వారి జీవిత చరిత్ర పుస్తకాలను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, మాజీ కేంద్ర మంత్రి పూసపాటి అశోక గజపతి రాజు, గజల్ శ్రీనివాస్, జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ఆవిష్కరించారు.

### రైతులకు వరంగా...
# రెవెన్యూ సదస్సులు

**హొళగుంద డిసెంబర్ 18సూర్య న్యూస్:** రెవెన్యూ సదస్సులు రైతులకు వరంగా మారాయని హెూదా తహసిల్దార్ సతీష్ కుమార్ అన్నారు ఈ సందర్భంగా బుధవారం మండలంలోని గజ్జహల్లి గ్రామంలో సర్పంచ్ తనయుడు గిరిమల్ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రెవెన్యూ





సదస్సులో తాసిల్దారు సతీష్ తో పాటు డిటి నిజాముద్దీన్ వీఆర్వో ప్రహ్లాద్ లు రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో సుమారు భూ సమస్యలకు సంబంధించిన 10 వినతులు రైతుల నుండి తాము స్వీకరించినట్లు తెలిపారు. అందులో రైతుల యొక్క సమస్యలతో పాటు భూములకు సంబంధించిన కొత్త పాస్ బుక్కులు ,మిగులు భూములు, మరియు తదితర సమస్యలతో కూడిన వినతులు రైతుల నుండి ప్రజల నుండి అందాయని వాటిని సత్వరమే పరిశీలించి రైతులకు పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బాబు సాబ్, డీలరు పంప, నాయకులు బజ్జణ్ణ, నబి రసూల్, తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో సి పి ఆర్ పై అవగాహన మరియు శిక్షణ

**సి పి ఆర్ పట్ల ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి డా అడ్డాల**

**కాకినాడ బ్యూరో డిసెంబర్ 18 సూర్య న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం, ఐ డి ఎ కాకినాడ వారి సంయుక్త ఆధ్వర్యంలో సి పి ఆర్ పై అవగాహన మరియు శిక్షణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ జీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్. బి ఈ వి ఎల్ నాయుడు తెలియజేశారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలో సి పి ఆర్ పట్ల అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన సత్య సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యనిపుణులు మరియు రాష్ట్ర ఐడిఎ కన్వీనర్ డాక్టర్. అడ్డాల. సత్యనారాయణ మాట్లాడుతూ గుండె పోటు కారణంగా సంవత్సరంలో దాదాపు 5.8 కోట్ల మంది మరణిస్తున్నారని గుండె పోటు సమయంలో రోగికి ఆకస్మిక రక్త ప్రసరణ శ్వాసను పునరుద్ధరించడానికి అత్యవసర ప్రక్రియ అయిన హృదయ శ్వాసకోశ పునరుజ్జీవనం (సిపిఆర్) పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కార్డియోపల్మోనరీ రిససిటేషన్ ( సీపీఆర్) అనగా వ్యక్తి యొక్క గుండె




కొట్టుకోవడం స్తంభించినప్పుడు లేదా ఊపిరితిత్తులు శ్వాస తీసుకోలేని స్థితిలో ఉన్నప్పుడు వెంటనే ఆ చర్యల పునరుద్ధరణకు చేయు అత్యవసర ప్రక్రియ అని విద్యార్థులకు తెలిపారు. గుండె పోటు సంభవించినప్పుడు ప్రాణాలను కాపాడటానికి ఇది చాలా కీలకమైన ప్రాథమిక విధానం అని అన్నారు. సిపిఆర్ చేసే విధానాన్ని విద్యార్థులకు తెలిపి వారితో సిపిఆర్ చేపించి శిక్షణ ఇచ్చారు. ఈ విధానం పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అనంతరం ముఖ్య అతిధిని వైస్ ప్రిన్సిపల్ సి సత్యనారాయణ దుశ్శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినం దించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు, గౌరీ ప్రియ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

### గిరిజనులకు నూతన బ్యాంకు అకౌంట్లు మంజూరు చేసిన

# బ్యాంకు మేనేజర్ నీలం నాగలక్ష్మి

**బడుగు బలహీన వర్గాలకు బ్యాంక్ సేవలు మంజూరుకు కృషి చేసిన బిజెపి కిసాన్ మోర్చా నెల్లూరు జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు మేకపాటి మాల్యాద్రి నాయుడు**

**దుత్తలూరు డిసెంబర్ 18 సూర్య న్యూస్** మండలంలోని నర్రవాడ గ్రామంలో నివసిస్తున్న శ్రీ వెంగమాంబ గిరిజన యానాదులకు బుధవారం మేకపాటి మాల్యాద్రి నాయుడు





ఆధ్వర్యంలో బ్యాంక్ సేవలు అందజేశారు . ఇందులో భాగంగా పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు వివిధ పనులు చేసుకుంటూ కష్టపడుతున్నటువంటి వారకి బ్యాంక్ అకౌంట్లు లేకపోవడంతో, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా కూలి పనులకు వెళ్తున్న వారికి ప్రస్తుతం ఆధునిక రోజుల్లో ఫోన్ పే, గూగుల్ పే వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నటువంటి పరిస్థితుల్లో, వారికి రావలసినటువంటి నగదు ను డిజిటల్ పేమెంట్ ద్వారా అందలేకపోవటంతో స్థానికంగా ఉన్నటువంటి భారతీయ జనతా పార్టీ ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు వెంకటేష్, మాల్యాద్రి నాయుడు దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే వారు స్పందించి నర్రవాడ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ నీలం నాగలక్ష్మి దృష్టికి తీసుకు వెళ్లారు. వెంటనే స్థానిక మేనేజర్ స్పందిస్తూ గ్రామంలో ఉన్నటువంటి బడుగు బలహీన వర్గ ప్రజలకు, నూతన బ్యాంక్ అకౌంట్లు మరియు ఏటిఎం కార్డులు మంజూరు చేయడం జరిగింది. అనంతరం బ్యాంక్ మేనేజర్ నీలం నాగలక్ష్మి మాట్లాడుతూ, బ్యాంక్ సేవలు వలన ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా మీకు వచ్చేటువంటి నగదు ఫోన్ పే గూగుల్ పే వంటి సాంకేతిక సేవలు వినియోగించుకోవచ్చని తెలిపారు. అంతేకాకుండా క్రమం తప్పకుండా బ్యాంకు లావాదేవీ లు వినియోగించడం ద్వారా ప్రభుత్వం ద్వారా రాయితీ రుణాలు, వ్యవసాయ రుణాలు, బంగారు రుణాలు వంటి ఎన్నో ప్రయోజనాలు ప్రతి ఒక్క ఖాతాదారుడు వినియోగించుకోవచ్చని తెలియజేశారు. అనంతరం మేకపాటి మాల్యాద్రినాయుడు మాట్లాడుతూ, ఆధునిక యుగంలో ప్రతి ఒక్క పౌరుడికి ప్రభుత్వం నుంచి అందే సంక్షేమ కార్యక్రమాలు నగదు డిజిటల్ పేమెంట్ ద్వారా బ్యాంక్ ఖాతాకు జమ చేయడం జరుగుతుందని అన్నారు. అందువలన ప్రతి ఒక్కరు బ్యాంక్ ఖాతా తప్పనిసరిగా ఉండవలసిన అవసరం ఉందన్నారు. అందులో భాగంగానే స్థానిక ఎస్టీ సెల్ అధ్యక్షుడు వెంకటేష్ తమ దృష్టికి తేవడంతో వెంటనే స్థానిక ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్, ఫీల్డ్ ఆఫీసర్ రాయుడు, మరియు బ్యాంకు సిబ్బంది సహాయ సహకారాలతో గిరిజన యానాదులకు, నూతన బ్యాంక్ అకౌంట్లు మంజూరు చేయడం జరిగిందని తెలియజేశారు. అంతేకాకుండా భవిష్యత్తులో వారికి బ్యాంక్ సేవలు మరింతగా దగ్గర చేస్తూ ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి ఒక్క అవకాశాన్ని బడుగు బలహీన వర్గాలకు అందే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు. అలాగే నూతన బ్యాంక్ అకౌంట్లు పొందినటువంటి లబ్ధిదారులు పొదుపు సంఘాలలో చేరుటకు పొదుపు మహిళా లీడర్లు సమావేశం నిర్వహించారు. అలాగే ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన వంటి పథకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పావులూరి వెంగయ్య, బాలయ్య మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

### మనువాద సిద్ధాంతంతో మానవుల మధ్య చిచ్చు పెడుతున్న

# ఆర్ఎస్ఎస్ వాది అమిత్ షా

**అమిత్ షా తన పదవికి రాజీనామా చేయాలి**

**హొలగుంద డిసెంబర్18 సూర్య న్యూస్:** మనువాద సిద్ధాంతంతో మానవుల మధ్య చిచ్చు పెడుతున్న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తన పదవిని వెంటనే రాజీనామా




చేయాలని కర్నూలు జిల్లా మాల మహానాడు జిల్లా కార్యదర్శి హెబ్బటం వన్నూరప్ప అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ మనువాద ఆర్ఎస్ఎస్ బిజెపి నాయకులు బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు వింటేనే వణికి పోతున్నారా అంటూ ప్రశ్నించారు. నేడు పార్లమెంటులో పెద్దపెద్ద పదవులను అనుభవిస్తున్న వారంతా బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పెట్టిన రాజ్యాంగ బిక్ష అని దీన్ని ఏ ఒక్కరూ మర్చిపోరాదని మండిపడ్డారు. బాబా సాహెబ్ అంబేద్కర్ తీసుకొచ్చిన రాజ్యాంగంతో ఎన్నో పెద్ద పెద్ద పెదవులను అనుభవిస్తూ నేడు సమాజానికి చిచ్చు పెడుతూ ఎలాంటి సంకేతాలను ఇస్తున్నారో, అంతేకాకుండా పార్లమెంటులో పలకాల్సిందే రాజ్యాంగాన్ని రచించిన వారి పేర్లు తప్ప దేవుళ్ళ పేర్లు తలిస్తే చట్టాలు పనిచేయవని , దేవుళ్ళ పేర్లు తలుచుకోవాలంటే ఆయా గుళ్ళల్లో వెళ్లి భజనలు చేసుకోవాలి తప్ప ప్రజాస్వామ్యానికి అసలైన దేవాలయం పార్లమెంటు అని అలాంటి పార్లమెంటులో మనువాద ఆర్ఎస్ఎస్ వాది రాజ్యాంగాన్ని కించపరిచేలా మాట్లాడిన అమిత్ షా బిఆర్ అంబేద్కర్ కు క్షమాపణలు చెప్పాలనీ దళిత బహుజనులు అంబేద్కర్ వాదులు రాజ్యాంగంపై నమ్మకం ఉన్న ప్రతి ఒక్కరూ కోరుతున్నారని అన్నారు. ఇలాంటివి పునరావృత్తమైతే మాలల పక్షాన ఆందోళన తప్పదని వారు హెచ్చరించారు.

### ఆధార్ స్పెషల్ క్యాంపులు ప్రజలు...

# సద్వినియోగం చేసుకోండి :ఎంపీడీవో గిడ్డయ్య

**చిన్న గొట్టిగల్లు డిసెంబర్ 18 సూర్య న్యూస్** మండలంలో జడ్పీ ఉన్నత పాఠశాల హైస్కూల్ నందు రెండవ రోజు స్పెషల్ ఆధార్ క్యాంపులు. కొనసాగిస్తున్నట్లు ఎంపీ



గిడ్డయ్య తెలిపా రు. ఈ సందర్భంగా బుధవారం పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని గ్రామ ప్రజలు పిల్లలు ఆధార్ కార్డులో మార్పులు చేర్పులు ఉంటే స్పెషల్ ఆధార్ క్యాంప్ సెంటర్లో సరిచూసుకోవాలని తెలిపారు. అంతేకాకుండా రెండో రోజు 28 ఆధార్ కార్డులు అప్డేట్ చేసినట్లు చిన్న గొట్టిగల్లు డిజిటల్ అసిస్టెంట్ వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. అంతేకాకుండా బుధవారం సర్పంచ్లకు సచివాలయ సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న సందర్భంగా బుధవారంజిల్లా కోఆర్డినేటషణ్ముగం సమావేశంలో మాట్లాడుతూ మండలములో డిజిటల్ అసిస్టెంట్ గా నిధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర రెడ్డి నీ. జిల్లా కోఆర్డినేటర్ షణ్ముగం అభినందించారు. అంతేకాకుండా వెంకటేశ్వర రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు సర్టిఫికెట్లు అధికారులు చెప్పిన ఆదేశాల ప్రకారం తన విధులు ఎంత వినయంగా నిర్వహిస్తున్నారని సమావేశంలో వెంకటేశ్వర రెడ్డి ని అభినందించారు .

# తలసేమియా పిల్లలు కోసం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం

**కుక్కునూరు డిసెంబర్ 18 సూర్య న్యూస్** తలసేమియా పిల్లలు కోసం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం విజయవంతం అయ్యిందని సిఐటియు మండల కార్యదర్శి యర్నం సాయికిరణ్ అన్నారు. బుధవారం నాడు లారీ యూనియన్ వార్షికోత్సవం సందర్భంగా ది.లారీ,మినీ వ్యాన్,టాటాఏసీ ఓనర్స్%డ%డ్రైవర్స్ అసోసియేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కుక్కునూరులో యూనియన్ కార్యాలయం వద్ద మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా లారీ యూనియన్ కార్యదర్శి వలిపాషా అధ్యక్షతన జరిగిన సభలో సాయికిరణ్ మాట్లాడుతూ అన్ని దానాల్లో కళ్ళ గొప్ప దానం రక్తదానం అని అటువంటి కార్యక్రమం చేయడం చాల గొప్ప విషయం అని అన్నారు. ఖమ్మం ఎన్.జి.ఓ సంస్థ తలసేమియా వ్యాధితో ఇబ్బందులు పడుతున్న 400 మందికి ఉచితంగా సేవలు చేస్తున్నారని అన్నారు. ఆ వ్యాధితో ఇబ్బందులు పడుతున్న వారికి యూనియన్ తరుపున నుండి సహకారం చెయ్యాలని మంచి ఉద్యేశంతో ఈ రక్త దానం శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ శిబిరంలో 40 మంది పాల్గొని తమ రక్తాన్ని ఇచ్చారు అని, ప్రధానంగా శ్లోక స్కూల్ లో కేరళ నుండి వచ్చి



ఉపాధ్యాయులుగా సేవలు చేస్తున్న వారు రక్తాన్ని ఇవ్వడం అభినందనీయం అని కొనియాడారు. ఈ శిబిరంలో మరేడుబాక వి.ఆర్.ఓ గా విధులు నిర్వహిస్తున్న సాయి 17వ సారి రక్త దానం చేశారని, ఇటువంటి సేవలు భవిష్యత్ లో మరిన్ని ఎక్కువ చేస్తామని ఆయన అన్నారు. అనంతరం టీడీపీ మండల అధ్యక్షులు,కుక్కునూరు ఎంపీటీసీ ములిశెట్టి నాగు తలసేమియా పిల్లలకు భరోసా కోసం 5000 ఆర్థిక సహకారం చేశారు. ఈ కార్యక్రమంలో లారీ యూనియన్ కార్యదర్శి వలిపాషా, టీడీపీ మండల అధ్యక్షులు ములిశెట్టి నాగు,కుక్కునూ రు మేజర్ పంచాయితీ సర్పంచ్ రావు మీన వినోద్, ఉప సర్పంచ్ పిచ్చుక రాజు, సీపీఎం మండల కార్యదర్శి బుయ్యన శ్రీను, వ్యవసా య కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రంశెట్టి నాగేంద్రరావు, టీడీపీ సీనియర్ నాయకులు కోటగిరి సత్యనారాయణ, లారీ యూనియన్ నాయకులు గంజి రాంబాబు, ఓగిరాల నాగరాజు,కట్టబోయిన మల్లేష్, వైసీపీ నాయకులు మల్లెల చంటినాయుడు,రాము, టీడీపీ నాయకులు అంగిరేకుల బాలాజీ, సిఐటియు నాయకులు పోచారపు వెంకటేశ్వర్లు, తిరోజుల సురేష్ తదితరులు పాల్గొన్నారు

### రాష్ట్ర మాల మహానాడు రామోజీ వర్గం

# నిరసన ర్యాలీ

**నూతన రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సుద్ధపల్లి మురళి ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నిక**

**ప్రొద్దుటూరు డిసెంబర్ 18 సూర్య న్యూస్** రాష్ట్ర మాల మహానాడు రాష్ట్ర సమన్వయకర్త మేకల ఓబులేసు ఆధ్వర్యంలో బుధవారం స్థానిక శివాలయం సర్కిల్ నుంచి మైదుకూరు







రోడ్డు లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నూతనంగా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సుద్ధపల్లి మురళి ప్రసాద్, రాయలసీమ ప్రధాన కార్యదర్శి సుద్ధపల్లి అరుణ్ కుమార్, నియోజకవర్గం అధ్యక్షులుగా నారాయణ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాల మహానాడు రామోజీ ఇమ్మానియేల్ మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న ఘోర అవమానాలు ఘోర ప్రభావాలు ఘోర మోసాలు వీటి అన్నిటి పైన ఉద్యమం అవసరముంది, రాష్ట్రంలో అయితే నేమి కడప జిల్లాలో అయితే నేమి ఎక్కడ వాటా ఇవ్వడం లేదు టెండర్ పద్ధతి కాకుండా ప్రభుత్వ రూములు, ప్రభుత్వ భూములు దళితులకు రిజర్వేషన్లు రద్దు చేసే దానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం కుట్ర పడుతుందని జాతీయ అధ్యక్షులు ఇమ్మానియేల్ మండిపడ్డారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు తాళ్లపాక వినోద్ కుమార్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ రాష్ట్రంలో దళితులపైన దాడులు జరుగుతే రాష్ట్ర మాలమహానాడు రామాజీవర్గం ముందుంటుందని పేర్కొన్నారు . నూతనంగా ఎన్నికైన రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సుద్ధపల్లి మురళి ప్రసాద్ మాట్లాడుతూ నూతనంగా కమిటీలో నన్ను చేర్చుకున్నందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర మాల మహానాడు రామోజీ వర్గంలో నాకు ఇచ్చిన బాధ్యతను నెరవేరుస్తూ కమిటీలో ముందుకు సాగుతానని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ అధ్యక్షులు చంద్రశేఖర్, రాయలసీమ మహిళా అధ్యక్షురాలు నీతు, మాల మహానాడు రాయలసీమ సోషల్ మీడియా అధ్యక్షులు సి కె కుమార్, సుధాకర్ నంద్యాల జిల్లా అధ్యక్షులు, ఓబులేసు సుజాత తదితరులు పాల్గొన్నారు.

## కడమకుంట్ల గ్రామంలో రెవెన్యూ సదస్సు

**తుగ్గలి డిసెంబర్18సూర్య న్యూస్ :** తుగ్గలి మండల పరిధిలోని కడమకుంట్ల గ్రామంలో రెవెన్యూ సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి



సుల్తాన్ మాట్లాడుతూ కడమ కుంట్ల, లంకయ పల్లి, హుసేనాపురం, రోల్లపాడు గ్రామాల చుట్టూ ప్రభుత్వ భూమి ఉందని, అది నిరుపేదలకు ఇంటి స్థలాలుగా ఇవ్వాలని ఆయన రెవిన్యూ అధికారులను కోరారు. రెవిన్యూ సదస్సు రైతులకు సంబంధించిన భూ సమస్యల పరిష్కరించేందుకే గ్రామ స్థాయిలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారని తాసిల్దార్ కే రమాదేవి తెలియజేశారు. ఇచ్చిన ప్రతి అర్జీకి పరిష్కారం లేదా ఎండార్స్ ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రమాదేవి,సర్వేయర్ సుధాకర్,వీఆర్వో నాగేంద్ర, సర్పంచ్ మస్తాన్ బి మరియు సర్పంచ్ సలహాదారుడు సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

### మండల అభివృద్ధికి ప్రత్యేక నిధులు

# విడుదల చేయండి

**జడ్పీ చైర్మన్ కోరిన మండల నాయకులు**

**కర్నూలు బ్యూరో డిసెంబర్ 18 సూర్య న్యూస్:** ఆలూరు నియోజకవర్గం హొళగుంద మండల అభివృద్ధికి ప్రత్యేక నిధులను విడుదల చేయాలని మండల నాయకులు బుధవారం కర్నూలు



జిల్లా పరిషత్ కార్యాలయంలో జడ్పీ చైర్మన్ ను కలిసి ఆయనకు మండలంలోని సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా జడ్పీ వైస్ చైర్మన్ కురువ బుజ్జమ్మ బావ శేషప్ప, ఎంపీపీ నూర్జహాన్ బీ తనయుడు ఈసా యువ నాయకుడు ఎస్కే గిరి తదితరులు మాట్లాడుతూ మండలంలో జిల్లా పరిషత్ నుండి ప్రత్యేక నిధులు విడుదల చేస్తే ఆ నిధుల నుండి గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించటం కోసం ఎంతో వీలుగా ఆ నిధులు ఉపయోగపడతాయని అందుకే ప్రత్యేక నిధుల విడుదల ఎంతో అవసరమని అన్నారు. ఇందుకు స్పందించిన జడ్పీ చైర్మన్ మరియు సీఈఓ నాసర రెడ్డిలు త్వరలోనే ప్రభుత్వం నుండి నిధులు విడుదల అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సులువాయి మౌలాలి, ఎల్లార్తి సర్పంచ్ కురువ చాముండేశ్వరి, ఎంపీటీసీలు శివన్న, షేక్షావలి, మంజు నాయక్ ,మల్లయ్య, ఇంగలదహాళ్ మల్లికార్జున, నాయకులు రఫీ, చంద్ర, రవి, తదితరులు పాల్గొన్నారు.

### ఆలయప్రాంగణములోని వీరభద్రస్వామికి

# విశేష పూజలు

**శ్రీశైలం(దేవస్థానం) డిసెంబర్ 18 సూర్య న్యూస్ :** లోకకల్యాణం కోసం దేవస్థానం బుధవారం సాయంకాలం ఆలయ ప్రాంగణం లోని వీరభద్రస్వామివారికి (జ్వాలా వీరభద్ర



స్వామివారికి) విశేషపూజలను నిర్వహించారు. ఆలయప్రాంగణంలో మల్లికార్జునస్వామివారి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు. శిల్పశాస్త్ర పరిభాషలో ఈ స్వామికి అఘోరవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది. స్వామివారికి ప్రక్కనే దక్షప్రజాపతి కనిపిస్తాడు. ఈ స్వామిని పరివార ఆలయాలలో భాగంగా ప్రతినిత్యం పూజించడం జరుగుతోంది. కాగా ప్రతి బుధవారం ప్రదోషకాలంలో విశేష అభిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది. ఈ పూజవలన లోకశాంతి, దుర్భిక్షనివారణ, భక్తుల అనుకున్న కోరికలు నెరవేరుతాయి. ముఖ్యంగా క్షేత్ర అభివృద్ధి జరుగుతుంది. కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజను నిర్వహించ బడుతుంది. తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ, పలురకాల ఫలోదకాలతోనూ, గంధోదకం, భస్మోదకం, పుష్పోదకం, బిల్వోదకం, హరిద్రోదకంతోనూ మరియు మల్లికా గుండంలోని శుద్ధజలంతో విశేష అభిషేకం నిర్వహించడం జరుగుతుంది. ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించారు.

### అత్యవసర రక్తదానానికి సహకరించండి...

# ప్రాణం కన్నా పనులు ముఖ్యం కాదు

**పరిపూర్ణ సేవా సంస్థ వ్యవస్థాపకులు సిరికొండ నాగేశ్వరరావు**

**యువత సేవా దృక్పంధం కలిగి ఉండాలి అవసరానికి అందరినీ ఆదుకోవాలి**

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్ 18 సూర్య న్యూస్** యన్ టీ ఆర్ జిల్లా తిరువూరు మండల పరిధిలోని పుట్రేల గ్రామ వాస్తవ్యులు మద్దిరెడ్డి పుల్లమ్మ కి చికిత్స నిమిత్తం హన్సు ఆర్థో కేర్ హాస్పిటల్ లో జాయిన్ అయ్యారు మూడు రోజులు మూడు యూనిట్ ల రక్తం అవసరం కాగా బుధవారం అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తం కోసం తిరువూరు హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ టీమ్ పరిపూర్ణ సేవాసంస్థ నిర్వాహకులు సిరికొండ నాగేశ్వరరావు ని సంప్రదించారు. క్షణాల్లో అక్కడికి చేరుకొని రక్తదానం





చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మనిషికి గుండె ఎంత అవసరమో దానికి సరఫరా అయ్యే రక్తం కూడా అంతే అవసరం అదే రక్తం సమయానికి దొరకక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారు కాబట్టి యువత అందరూ రక్తదానానికి ప్రోత్సాహం ఇవ్వాలి అలాగే అందరూ సేవా దృక్పంధం కలిగి ఉండాలి. అలాగే ఎంతో మందికి రక్తదానం చేసి వారికంటూ ఒక టీం ని ఏర్పరచుకుని ఎన్నో ప్రాణాలు కాపాడిన హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ సభ్యులను అభినందించారు. మద్దిరెడ్డి పుల్లమ్మ కుటుంబ సభ్యులు సిరికొండ నాగేశ్వరరావు ని అభినందించారు ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ అధ్యక్షులు పెద్దవరపు సత్యనారాయణ, అధ్యక్షులు బాషా , సభ్యులు బి.వి.ఆర్ , జర్నలిస్టులు మడిపల్లి రాంబాబు ల్యాబ్ టెక్నీషియన్ రామారావు పాల్గొన్నారు.

సూర్య



## జిల్లా వ్యాప్తంగా 24 గంటల్లో 1,005 కేసులు: ఎస్పీ



**అనంతపురం డిసెంబర్ 18 సూర్య న్యూస్** మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని అనంతపురం జిల్లా పి. జగదీశ్ బుధవారం తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఆయన మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా గడిచిన 24 గంటల్లో రోడ్డు భద్రతా ఉల్లంఘనదారులపై 1, 005 కేసులు నమోదు చేశామని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగి, ప్రజా శాంతికి భంగం కలిగించిన వారిపై 42 కేసులు, మద్యం తాగి వాహనాలు నడిపిన వారిపై 09 కేసులు నమోదయ్యాయని చెప్పరు. రూ. 1, 21, 910ల జరిమానా విధించామని తెలిపారు.

## క్రిస్మస్ సందర్భంగా చిన్నారులకు బట్టలు చెప్పులు పంపిణీ చేసిన ఈఎంసీ ఫౌండేషన్

**దుత్తలూరు డిసెంబర్ 18 సూర్య న్యూస్** మండలంలోని ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ వారు బుచ్చిరెడ్డిపాలెం మండలం న్యూ రామచంద్రపురం గ్రామంలో మహిమ




వర్షిప్ చర్చ్ ఆవరణంలో చిన్నారులకు బుధవారం బట్టలు మరియు చెప్పులు పంపిణీ చేయడం జరిగింది . ఈ సందర్భంగా పాస్టర్ జాషువా డానియల్ సండే స్కూల్ చిన్న పిల్లలు, పేద పిల్లలు, అనాధ పిల్లలు ఉన్నారని వారికి క్రిస్మస్ పండుగ సందర్భంగా బట్టలు చెప్పులు ఇవ్వాలని ఈఎంసీ ఫౌండేషన్ వారిని కోరగా వారి కోరిక మేరకు వెంటనే చిన్నారులకు బట్టలు చెప్పులు ఈఎంసీ ఫౌండేషన్ కార్యనిర్వాహకులు పి ఎడ్వర్డ్ పంపిణీ చేయడం జరిగింది . అలాగే ఆయన మాట్లాడుతూ, చిన్న వయసు నుంచి విద్యార్థులు క్రమశిక్షణగా చదువుకోవాలని, చక్కగా చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని తెలియజేశారు. అనంతరం క్రిస్మస్ పండగను పురస్కరించుకోవడం జరిగింది.

## కడెలి లో ఇందన పొదుపు వారోత్సవాలు




**పాడేరు డిసెంబర్ 18సూర్య న్యూస్:** విద్యుత్ ఇంధన పొదుపు వారోత్సవాలో భాగంగా బుధవారం పాడేరు మండలం కడెలి పంచాయతీ కేంద్రంలో డ్వాక్రా మహిళలతో విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజినీర్ ఎ వి ఎన్ ఎం అప్పారావు ఆధ్వర్యంలో విద్యుత్ ఇంధన పొదుపు పై అవగాహన సదస్సు నిర్వహించి ఇంధన పొదుపు ఎలా ఆదా చేయాలి అనేదానిపై క్లుప్తంగా వివరిస్తూ అవగాహన కల్పించారు. త్వరలో ఇంధన పొదుపు లో భాగంగా స్మాట్ మీటర్లు రాబోతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ ఇంజినీర్ కె. ఆనంద్ మురళీ, ఏ ఈ ఎం వి రమణ, విద్యుత్ శాఖ సిబ్బ%ూ%ది తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిని హత్య చేసిన నిందితులు అరెస్ట్




**రాయదుర్గం డిసెంబర్ 18 సూర్య న్యూస్** చదం గ్రామంలో దయాధుల మధ్య ఆస్తి తగాదాలో మృతి చెందిన గంగాధర హత్య కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. రాయదుర్గం సిఐ జయానాయక్ మాట్లాడుతూ ఈ నెల 10వ తేదిన జరిగిన గొడవలో గంగాధర్ తీవ్రంగా గాయపడిన ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ 11వ తేదిన మృతి చెందాడు. మృతుడిపై దాడి చేసిన హరిజన శివ, సూర్య, వంశడీలను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

## మైనార్టీలు తమ హక్కులను తెలుసుకోవాలి

**: జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీరువాల భాష**

**ఆళ్లగడ్డ డిసెంబర్ 18సూర్య న్యూస్** మైనార్టీ సోదరులు తమ హక్కులను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్




బీరువాల భాష అలియాస్ హుస్సేన్ వల్లి మరియు ఆవాస్ కమిటీ నాయకులు నిజాముద్దీన్ పేర్కొన్నారు. ఈరోజు ఆళ్లగడ్డ పట్టణంలోని మౌళి వీధిలో గల బీరువాళ్ళ భాషా స్వగృహంలో జాయింట్ యాక్షన్ కమిటీ మరియు ఆవాస్ కమిటీ సంయుక్తంగా మైనార్టీ హక్కులపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం మైనార్టీలకు కల్పించిన హక్కులపై ప్రతి మైనార్టీ సోదరులు కనీస అవగాహన కలిగి ఉండాలని మీడియా ముఖంగా కోరారు. కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ మరియు ఆవాస్ కమిటీ సభ్యులు ఎలక్ట్రీషన్ బాజన్, బర్సాత్ బాబా, గౌస్ పియర్, షేర్ షాషావలి, మెకానిక్ నూర్ భాషా, అబ్దుల్ ఖాదర్, ఇస్మాయిల్ బేగ్, పసివుల్లా ఖాద్రి, మసివుల్లా, అక్రమ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సుకు రెండు అర్జీలు

**విడవలూరు డిసెంబర్ 18 సూర్య న్యూస్** మండల పరిధిలో ని పార్లపల్లి రెవెన్యూ గ్రామంలో బుధవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సు కు రెండు అర్జీలు వచ్చినట్లు




విడవలూరు తాసిల్దార్ కె. చంద్రశేఖర్ చెప్పారు. భూ విస్తీర్ణం లో మార్పులు కోసం ఒకటి సర్వేనెంబర్ సబ్ డివిజన్ కోసం ఒకటి వచ్చినట్లు ఆయన తెలిపారు. త్వరలో ఈ అర్జీలను పరిష్కరిస్తామన్నారు. నేడు చౌక చర్ల లో రెవెన్యూ సదస్సు గురువారం నాడు విడవలూరు మండలం చౌకచర్ల రెవెన్యూ గ్రామంలో రెవిన్యూ సదస్సు నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ కే చంద్రశేఖర్ తెలిపారు. రైతులకు సంబంధించిన సమస్యలను ఈ సదస్సులు ద్వారా పరిష్కరించుకోవచ్చు అన్నారు. ప్రతి ఒక్క రైతు ఈ రెవెన్యూ గ్రామ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

### భూ సమస్యల పరిష్కారం కోసమే...

# రెవెన్యూ సదస్సులు: మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం డిసెంబర్ 18 సూర్యన్యూస్ :** దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు కార్యక్రమం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోందని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.మచిలీపట్నం మండలం, పోతేపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని భూ సమస్యల పరిష్కారం కోసం ఆ గ్రామంలోని సచివాలయం వద్ద బుధవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పారదర్శకమైన పరిపాలన అందించాలనే లక్ష్యంతో వివిధ కార్యక్రమాలను చేపడుతోందని, ఈ క్రమంలో ప్రభుత్వం అన్ని నియోజకవర్గాలలోని ప్రతి గ్రామంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించే విధంగా మీ భూమి మీ హక్కు పేరుతో రెవిన్యూ సదస్సులు కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. గత ప్రభుత్వంలోని పాలకులు వారి ఇష్టారాజ్యంగా భూ సరిహద్దులను మార్చేసి అవకతవకలకు పాల్పడ్డారన్నారు. వాటన్నిటిని సరిచేసే క్రమంలో కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి పెట్టిన ఐదు సంతకాల్లో రెండవ సంతకంతో భూ హక్కు చట్టాన్ని రద్దు చేశారన్నారు.ప్రస్తుతం నియోజకవర్గంలో ప్రతి రెవిన్యూ గ్రామ పరిధిలో రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు.పోతేపల్లిలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద సిమెంట్ రోడ్లు నిర్మించడంతో పాటు గుంతలతో పాడైపోయిన రోడ్లన్నీ కూడా మరమ్మతులు చేపడుతున్నామన్నారు.గత ప్రభుత్వ హయాంలో సెంటు భూమి ఇచ్చి ఇల్లు నిర్మించుకునేందుకు రూ.1.80





లక్షలు మాత్రమే ఇచ్చేవారని అవి ఏ విధంగాను సరిపోక ఇబ్బందులు పడుతున్న ప్రజల కష్టాలను తీర్చేందుకు కూటమి ప్రభుత్వం లబ్ధిదారులకు రూ.2.50 లక్షలను మంజూరు చేస్తుందని, దానితోపాటు అవసరమైన వారికి బ్యాంకు ద్వారా రుణాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. పోతేపల్లిలో జూవెలరి పార్క్ ఏర్పాటుతో అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతోందని, త్వరలో మచిలీపట్నం పోర్టు నిర్మాణంతో పాటు అనుబంధ పరిశ్రమల రాకతో ఉపాధి అవకాశాలు కల్పనతో మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ ప్రాంతంలో తాగునీరు, డ్రైనేజ్ సమస్య ఉందని, త్వరలో సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామన్నారు. పోతేపల్లె నుంచి పెదపట్నం గ్రామం వరకు నీటి సమస్యను అధిగమించేందుకు నేరుగా కృష్ణానది నుంచి పైపులైను నిర్మాణం లేదా ఈ ప్రాంతంలో ఒక పెద్ద చెరువును నిర్మించి నిరంతర నీటి సరఫరాకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్, మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణ మాట్లాడుతూ మీ భూమి మీ హక్కు నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సుల కార్యక్రమం నిర్వహిస్తూ భూ సమస్యలను పరిష్కరిస్తుందన్నారు. గత ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకువచ్చి రికార్డులను తారుమారు చేసి అక్రమాలకు పాల్పడిందని, దానిని రద్దుచేసి రైతులకు న్యాయం చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. ప్రజలకున్న సమస్యలను పరిష్కరించడానికి ప్రజల వద్దకే పాలనతో అధికారులను గ్రామాలకు పంపి సమస్యలను పరిష్కరించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. గతంలో ఇచ్చిన పట్టాదారు పాసు పుస్తకాలను రద్దుచేసి, ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించే విధంగా నూతన పాసు పుస్తకాలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బందరు ఆర్డిఓ కే స్వాతి, తహసిల్దార్ మధుసూదన రావు, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ, కూటమి నాయకులు లంకే శేషగిరిరావు, లంకె నారాయణ ప్రసాద్, తలారి సోమశేఖర్, మధు, ఆంజనేయులు, కుంచె నాని, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళా

**రాయదుర్గం నవంబర్ 11 సూర్య న్యూస్** ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో డిసెంబర్ 21వ తారీఖున శనివారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు ఓ ప్రకటనలో ప్రిన్సిపల్ పేర్కొన్నారు.



రాయదుర్గం పట్టణంలోని బుధవారం పాలిటెక్నిక్ కళాశాలలో ప్రిన్సిపల్ డిఆర్ఎం శ్రీనివాసులు మాట్లాడుతూ. ప్రముఖ కంపెనీలు స్టార్ హెల్త్, ఇన్సూరెన్స్ , ఫ్లిప్ కాట్ కంపనీ జిల్లాకు చెందిన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నా మని ఆయన తెలిపారు. టెన్త్ క్లాస్ ఇంటర్మీడియట్ డిగ్రీ పూర్తి చేసిన వారు సర్టిఫికెట్. రుజుమ్ జిరాక్సతో డిసెంబర్ 21వ తారీఖున శనివారం ఉదయం 9 గంటలకు పాలిటెక్నిక్ కళాశాలలో ఇంటర్వ్యూలకు హాజరుకావాలని ఆయన కోరారు. పూర్తి వివరాలకు ఈ నంబర్ 9182920381 సంప్రదించండి.

## రోడ్డుకు అడ్డంగా తోపుడు బండ్లు..!

**పామిడి డిసెంబర్ 18 సూర్య న్యూస్** పట్టణ రోడ్డు విస్తరణ జరిగేటప్పుడు రోడ్డు అడ్డంగా ఉన్నాయి.తోపుడుబండ్లు రోడ్డు పైన పెట్టకూడదని ఆదేశిస్తే పట్టుమని పది రోజులు



కాగానే రోడ్డు విస్తీర్ణ ఆగిన వెంటనే రోడ్డుకు అడ్డంగా మరల తోపుడుబండ్ల వారు ఇస్తారాజ్యంగావ్యవహరించి ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తున్నారని పట్టణ ప్రజల ఆరోపిస్తున్నారు ఎద్దులపల్లి అంబేద్కర్ విగ్రహం దగ్గర ఏకంగా తోపుడుబండ్ల వారు ఒక కాంప్లెక్స్ యజమానికి రోజుకు 200 రూపాయలు ఇస్తూ పూల బండ్లతో వ్యాపారం చేసుకుంటూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నారు.ఎందుకంటే ఎవరిని ఏమీ అడగాలో దిక్కుతోచ్చన పరిస్థితిలో ఉన్నారు కొంతమంది ఏమో మాకు రోడ్డు విస్తరణ జరిగితే మంచిదంటే కొంతమంది మాకు మాత్రం ఏమీ లాభం లేదు ఎక్కడా మాకు బతకడానికి వీలు లేదు రోడ్డు విస్తరణ ఆగిపోతే బాగుంటుందని ఏదోచ్ఛంగా చెబుతున్నారు. కొంతమంది రోడ్డు విస్తరణలో ఇల్లు కూల్చినవారు లబోదిబోమని మేము ఎలా బతకాలి అని గుసగుసలాడుతున్నారు ఎందుకంటే చాలామంది నిరుపేదలు మాత్రమే అధికార పార్టీ నాయకులు కడుపు కొడుతున్నారు కొంతమంది రోడ్డుకు అడ్డంగున్న కాంప్లెక్స్ ఏ మాత్రం తీసేయకుండా మేము రోడ్డు లోపల ఉన్న మమ్మల్ని బ్రతకనివ్వకుండా తీసేశారు వీటితోపాటు కొంతమంది తోపుడు బండ్లు వారు మాత్రం ఎవరెలా పోతినేమీ మాకి వ్యాపారాలు కావాలి మాకు సంపాదనే ముఖ్యమని కాంప్లెక్స్ వారు రోడ్డుకు అడ్డంగా పెడుతున్నారు.ఇప్పటికే ఈవో గోపాల్ స్పందించి రోడ్డుపైన తోపుడు బండ్లనుతీసేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

### అర్హులైన జర్నలిస్టులకు....

## ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**కలెక్టర్ కు విన్నవించిన ఏపీయూడబ్ల్యూజే నేతలు**

**జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వడం పై కృతజ్ఞతలు తెలిపిన నేతలు**

**కర్నూలు డిసెంబర్ 18సూర్య న్యూస్** కర్నూలు జిల్లాలో వివిధ పేపర్లు, చానళ్ల లో పని చేస్తున్న అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రంజిత్ భాష ను ఐజేయూ జాతీయ సమితి సభ్యులు జీ కొండప్ప, కే నాగరాజు, ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఈఎన్ రాజు, కే శ్రీనివాస్ గౌడ్, ఆంధ్ర జ్యోతి డెస్క్ ఇన్చార్జి నవీన్ కుమార్, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ జిల్లా నాయకులు మధుసూదన్ గౌడ్, హుస్సేన్, జిల్లా ఉపాధ్యక్షుడు దస్తగిరి, సహాయ కార్యదర్శి అవినాష్ కోరారు.






జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్, ఎయిడెడ్ స్కూల్స్ లో 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ.. ఆదేశాలు జారీ చేసిన సందర్భంగా జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా ను, డీఈవో శామ్యూల్. పాల్ ను కలసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో 10 ఏళ్లకు పైగా జర్నలిస్టులుగా పని చేస్తున్నా.. చాలా మంది జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కూడా లేవన్నారు. ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని చెప్పి తీరా ఎన్నికల సమయంలో హడా విడి చేసి చివరికి మొండి చెయ్యి చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సారి అలా కాకుండా మొదట్లోనే అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా న్యాయం చేయడానికి ప్రయత్నం చేస్తామని చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ రంజిత్ భాష, డీఈఓ శామ్యూల్ పాల్ ను శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేశారు. జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ఇచ్చినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కలెక్టర్, డీఈఓ ను కలిసిన వారిలో జిల్లా కార్యవర్గ సభ్యుడు చిరంజీవి, మధు, సబ్ ఎడిటర్స్ మనోహర్, తుంబల్, జిల్లా నాయకులు, మంజునాథ్ యాదవ్, నాగప్రసాద్ యాదవ్, మల్లికార్జున, లక్ష్మన్న, రంగా, గంగాధర్, ఓర్వకల్లు ఇంతియాజ్, వీడియో జర్నలిస్టు సూరి, చంద్ర శేఖర్, ఫోటో జర్నలిస్టు రఫీ, శీను తదితరులు పాల్గొన్నారు.

# 43వ డివిజన్‌లో భారీఅక్రమ నిర్మాణాలు..!

**భారీ ఎత్తున టింగ్ టింగ్ లు అందుకున్న ప్రసాదాల అధికారి ...చేతులెత్తేసిన మున్సిపల్ కమిషనర్**

**విజయవాడ డిసెంబర్ 18 సూర్య న్యూస్ :** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం భవానీపురం ప్రాంతంలోని 43వ డివిజన్,ఊర్మిళానగర్ సమీపం లోని దర్గా భూముల్లో మార్బుల్ వ్యాపారి సుబ్బారావు, ప్లే వుడ్ వ్యాపారి నాగేశ్వరరావు, అనే ఇద్దరు వ్యాపారస్తులు అన ధికారికంగా షెడ్ల నిర్మాణాన్ని చేపట్టారు. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ నుండి ఏ విధమైన అనుమతులు లేకుండా ఇష్టారీతిన నిర్మాణా లు చేస్తున్నారని స్థానికులు టౌన్ ప్లానింగ్ అధికారులు ఫిర్యాదులు చేశారు. ఊర్మిళానగర్ లో ఆర్ఎస్. 10లో 45 ఎకరాల 76 సెంట్లు హజరత్ సయ్యద్ గాలిబ్ షహీద్ దర్గాకు సంబంధించిన భూమి ఉంది. అందులో భారీ ఎత్తున రేకుల షెడ్లతో గోడౌన్లు నిర్మాణం చేస్తున్నారు. ఈ నిర్మాణ పనులకు విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ నుండి ఎటువంటి అనుమతులు లేవు. కానీ అనుమతులు లేకుండా నిర్మించడం వల్ల టౌన్ ప్లానింగ్






లో ఉండే ప్రసాదాల అధికారి భారీ పెద్ద మొత్తంలో టింగ్ టింగ్ లు తీసుకొని మున్సిపల్ కార్పొరేషన్ (ప్రభుత్వ) ఆదాయానికి కు భారీ ఎత్తున గండి కొట్టారని కార్పొరేషన్ వర్గాల్లో ప్రచారం జరుగుతుంది. దర్గా భూముల్లో నిర్మిస్తున్న ఈ షెడ్ల వ్యవహారంలో టౌన్ ప్లానింగ్ అధికారులకు లక్షలాది రూపాయలు అందాయని అందుకనే ఈ అక్రమ నిర్మాణాల వైపు కన్నెత్తి చూడటం లేదని ప్రచారం జరుగుతుంది. భారీ ఎత్తున జరుగుతున్న ఈ రేకుల షెడ్ల అక్రమ నిర్మాణాలపై విజయవాడ మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర చేసేదేమీ లేక చేతులెత్తేసారని, మున్సిపల్ కార్పొరేషన్ ఆదాయానికి గండి కొట్టిన టౌన్ ప్లానింగ్ అధికారులపై చర్యలు చేపట్టడంలో విఫలమయ్యారని,ఈ అక్రమ నిర్మాణాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన టౌన్ ప్లానింగ్ అధికారులపై చర్యలు చేపట్ట పోవడంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## ట్రాఫిక్ రూల్స్ పాటించకపోతే
# కేసులు నమోదు చేస్తాం

డాక్టర్స్ కాలనీలో పర్యటించిన డిఎస్పి రాజశేఖర్ రాజు

**మిర్యాలగూడ టౌన్ డిసెంబర్ 18 సూర్య న్యూస్** మిర్యాలగూడ పట్టణంలో నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశానుసారం మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు, టూ టౌన్ సీఐ నాగార్జున ఆధ్వర్యంలో బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని డాక్టర్స్ కాలనీలో ట్రాఫిక్ నియంత్రణ చర్యలో భాగంగా డాక్టర్స్ కాలనీలో పర్యటించారు.



ట్రాఫిక్ అంతరాయం కలగకూడదని డాక్టర్స్ కాలనీలో ప్రతి ఒక్క హాస్పిటల్ నిర్వాహకులు మెడికల్ షాప్ వారు ట్రాఫిక్ రూల్స్ పాటించాల్సిందేనని లేనియెడల కేసులు నమోదు చేస్తామన్నారు. డాక్టర్స్ కాలనీలో హాస్పిటల్ నిర్వాహకులు, మెడికల్ షాపు వారు రోడ్ల పై ఏర్పాటు చేసినటువంటి బోర్డులను ట్రాఫిక్ ఎస్ఐ బండి మోహన్ యాదవ్ పోలీస్ సిబ్బందితో కలిసి తొలగించారు. అత్యవసర పరిస్థితిలో అంబులెన్స్ డాక్టర్స్ కాలనీలోకి రావాలి అంటే వాహనాలను రోడ్లపై నిలుపుదల చేయటం వల్ల తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని,ఎవరైనా ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించి బోర్డులను ఏర్పాటు చేసిన, వాహనములను రోడ్లపై పార్కు చేసినట్లయితే కఠిన చర్యలు ఉంటాయని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వారి వెంట ట్రాఫిక్ సిబ్బంది చంద్రశేఖర్, క్రాంతికుమార్, నాగరాజు, సుమన్, అక్రమ్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోళ్లపాడులో చెక్ డ్యామ్ నిర్మాణానికి భూమి పూజ చేసిన
# ఆర్డిటి ఎకాలజీ అధికారులు

20 లక్షల నిధులతో చెక్ డ్యాం నిర్మాణ పనులు ప్రారంభం

**తుగ్గలి డిసెంబర్ 18 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని కడమకుంట్ల పంచాయతీలోని రోళ్లపాడు గ్రామంలోని గ్రామ ప్రజల సమక్షంలో ఆర్డీటి ఏకాలజీ డిపార్ట్మెంట్ అధికారుల నేతృత్వంలో గ్రామ ప్రజలు సాగు నీటి సౌకర్యం కొరకు గ్రామ పరిసర ప్రాంతాలలో ఉన్న పెద్ద వంక పరిసరాల్లో దాదాపు 20 లక్షల రూపాయలతో చెక్ డ్యామ్ నిర్మాణం కొరకు ఆర్డీటి సంస్థ,ఎకాలజీ డిపార్ట్మెంట్ అధికారులు రోళ్లపాడు గ్రామ ప్రజల ఆద్వర్యంలో భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్డీటి సంస్థ ఎకాలజీ డైరెక్టర్ మురళినాథ్,కో ఆర్డినేటర్ భీమ లింగప్ప మాట్లాడుతూ రాష్ట్రంలో పేద ప్రజల కుటుంబాల కోసం స్వచ్ఛంధ సంస్థలు ఆర్డీటి సంస్థ,జనరల్ ఎకాలజీ అధికారుల ఆద్వర్యంలో చెక్ డ్యామ్ నిర్మాణానికి భూమి పూజ చేయడం సంతోషంగా ఉన్నదని, భూమిలో భూగర్భ జలాలు దాదాపు 300 మీటర్లు అడగంటి పోతున్నాయని, అందుకు భూగర్భ జలాలు అడుగంటిపోకుండా పల్లపు ప్రాంతాల నుంచి లోతట్టు ప్రాంతాల వైపు ప్రవహించే నీరు నిలువ ఉండేందుకు చెక్ డ్యామ్ లు ఉపయోగకరంగా ఉంటాయని,అదేవిధంగా ఆర్డీటి సంస్థ నుంచి గ్రామాల్లోని రైతులకు వ్యవసాయ చేసుకునేందుకు సేంద్రియ పద్ధతుల్లో స్ప్రింకర్ల్,డ్రిప్పు పైపులు,ఆర్గానిక్ దినుసులు,చిరు ధాన్యాలు,పప్పు దినుసులు మొదలైనవి అందిస్తారని ఇలాంటి మంచి అవకాశాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీటీ టెక్నికల్ డైరెక్టర్ మురళీ నాథ్,ప్రాజెక్టు కో ఆర్డినేటర్ భీరలింగప్ప, సెక్టార్ టీమ్ లీడర్ నరసింహులు,ఆర్డీటీ ఇంజినీర్ బాలాజీ నాయుడు, ఎస్టీఓ చంద్ర శేఖర్, గౌరవ సర్పంచ్ మస్తాన్ భీ,భర్త బొజ్జులు సాహెబ్, సుంకయ్య,రోళ్లపాడు వెంకటేశ్వర్లు,డ్రైవర్ వెంకటేష్, కోయిలకొండ నాగరాజు, రోళ్ళపాడు నారాయణ,ఓబన్న,రోళ్లపాడు గ్రామ రైతులు సురేంద్ర, శ్రీనివాసులు, పెద్ద దానమయ్య, గిరిబాబు, చంద్ర నాయక్ నాగరాజు, ఇమ్మనుయేలు,రాజు, నల్లన్న, ఈశ్వర్ నాయక్, తులసి నాయక్, మాంగ్య నాయక్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## కాకినాడలో శ్రీ దుర్గా ట్రేడ్ ఫర్
# ఎగ్జిబిషన్ ప్రారంభం

**కాకినాడ బ్యూరో డిసెంబర్ 18 సూర్యన్యూస్ :** కాకినాడలోని మెక్లారిన్ గ్రౌండ్లో శ్రీదుర్గా ట్రేడ్ ఫేర్ ఎగ్జిబిషన్ ప్రారంభమైంది. బుధవారం సాయంత్రం ఈ ఎగ్జిబిషన్ను పారిశ్రామికవేత్త గ్రంధి బాబ్జి ప్రారంభించారు. అండర్ వాటర్ టన్నెల్, జలకన్య వంటివి ఆకర్షణగా నిలిచాయి. ఎగ్జిబిషన్ గేటు సొర్ర చేప ఆకారంలో వెళ్లేందుకు మార్గంగా ఏర్పాటు చేశారు. సొర్ర చేప నోటిలోనికి వెళ్తున్నట్లుగా ఆహ్లాదంగా అరుదైన రీతిలో దీనిని డిజైన్ చేశారు. కాకినాడ నగర పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు ఎగ్జిబిషన్ను తిలకించాలని బాబ్జి కోరారు.ఈ కార్యక్రమంలో కవుడ మాజీ డైరెక్టర్ గట్టి సత్యనారాయణ నాయకులు బచ్చు శేఖర్, బొబ్బిలి గోవిందు, చింత మాణిక్యం, నేమాని సత్యనారాయణ, దవులూరు భద్ర రావు తదితరులు పాల్గొన్నారు.





## పంట బీమాను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**హొళగుంద డిసెంబర్ 18 సూర్య న్యూస్:** పంటల భీమాను ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని ఆలూరు ఏడిఏ సునీత అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని హెబ్బటం గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం రైతులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రైతులు రవి సీజన్ ఈ క్రాప్ బుకింగ్ వచ్చేనెల ఆఖరులోపు చేసుకోవాలన్నారు. అలాగే నానో యూరియా నానో డీఏపీ ప్రాముఖ్యతను తెలుసుకొని పొలాలకు వాటిని పిచికారి చేయాలని రైతులకు అవగాహన కల్పించారు. సాయిల్ హెల్త్ కార్డుల యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోకదళ్, ఏఈఓ విరుపాక్షి, వీహెచ్ఏ పవన్ ఎంపీఈఓ నరసింహులు ఆత్మ సిబ్బంది మధు తదితర గ్రామ రైతులు పాల్గొన్నారు.



# న్యాయం చేయాలంటూ యువకుడి ఇంటిముందు ఆందోళన

ప్రేమించి మోసం మోసం చేశాడు....తల్లిదండ్రులు మొండి వైఖరి వదిలి న్యాయం చేయాలి బీసీ నాయకుడు డిమాండ్

**ఆత్రేయపురం/రావులపాలెం డిశంబర్ 18సూర్య న్యూస్ :** తనను ప్రేమించానని నమ్మించి శారీరకంగా ఒకటై మెడలో తాళి కూడా కట్టిన ఆ యువకుడితోనే తన జీవితం అంటూ ఆ యువతి దీక్షకు దిగడంతో పలువురు మద్దతు తెలిపారు. ర్యాలి గ్రామం చెందిన గౌడ కులస్తులు గుడిల నాగేంద్ర వారి సభ్యులు కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం కొమరాజులంక గ్రామం యువతికి అన్యాయం జరిగిందని తెలుసుకుని, బుధవారం ఇంటికి వెళ్లి పరామర్శించారు. బాధితురాలు యామన ఝాన్సీ తో మాట్లాడారు గంగ్రోతు హరికృష్ణ తాను గత కొన్నేళ్లుగా ప్రేమించుకుంటున్నామని ఇటీవల తన మెడలో తాళి కట్టి ఇంటికి తీసుకువెళ్ళాడని అయితే తమ కులాలు వేరు కావడంతో యువకుడి తల్లిదండ్రులు అంగీకరించకుండా తనను ఇంటి నుంచి గెంటివేసారని ఆవేదన వ్యక్తం చేసిందన్నారు. దీంతో తాను ఆత్మహత్యాయత్నం చేస్తే ఆసుపత్రికి తరలించారని, ఆ యువకుడిపై కేసు పెట్టడంతో రిమాండ్ విధించినట్లు చెప్పిందని తెలిపారు. అయితే తనకు మాత్రం న్యాయం జరగలేదని ఆ యువకుడితో పెళ్ళి జరిపించాలని కోరుతున్న పట్టించుకోకపోవడం ఆమెని ఇష్టానుసారంగా తిట్టారన్నారు. ఎంత అన్యాయంగా ఆమెను మోసం చేసి కేవలం బీసీ కులస్తులు అని స్వార్థం చూపిస్తూ ఆమె చిత్రహింసలు చేయడం అన్యాయమని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఆమెకు అబ్బాయి తల్లిదండ్రులు మొండి వైకిరి వదిలి న్యాయం చేయాలని లేకుంటే ఈ సమస్య ఉధృతం చేసి రాష్ట్రవ్యాప్తంగా బీసీ నాయకులు తెలియపరచి న్యాయం జరిగే వరకూ పోరాటం చేయడం జరుగుతుందని హెచ్చరించారు.







## సీతారామ కళ్యాణానికి ప్రత్యేక తలంబరాలు

**గోపాలపురం డిసెంబర్ 18 సూర్యన్యూస్.** భద్రాచలంలో వేంచేసి ఉన్న శ్రీ సీతారామ కళ్యాణానికి బియ్యం సేకరణ చేయడం అభినందనీయమని, శ్రీ సీతరామతలంబ్రాల కమిటీ అధ్యక్షులు ముళ్ళపూడి సత్యనారాయణ తెలిపారు. భద్రాచలంలో శ్రీ సీతారామ కళ్యాణం లో తలంబ్రాలు బియ్యం సేకరణ లో భాగంగా, బుధవారం గోపాలపురం మండలం చిట్యాల గ్రామంలో రైతు గద్దె సత్యనారాయణ పొలంలో ప్రత్యేకంగా ఆర్గానిక్ వరి పంట పండించిన ఆ వరి కంకులను శ్రీ రామ నామంతో వరి కంకులు చేతితో శ్రీ రామ ఆధ్యాత్మిక సమితి సభ్యులుచే కోసే కార్యక్రమం, ఆ ఒడ్లు ను చేతులతో ఒలిచి, ఆ బియ్యాన్ని భద్రాచలం శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవము లో తలంబ్రాలను ఉపయోగించనున్నట్లు అధ్యక్షులుముళ్ళపూడి సత్యనారాయణ తెలిపారు.



## ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక కార్యక్రమం...

ఎంపీడీవో విశ్వమోహన్

19 నుండి 24 వరకు ప్రశాసన్ గావో కి ఓర్ కార్యక్రమం

**తుగ్గలి డిసెంబర్ 18సూర్య న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తుగ్గలి ఎంపీడీవో విశ్వమోహన్ తెలియజేశారు. బుధవారం రోజున విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు డిసెంబర్ 19 నుండి 24 వరకు "ప్రశాసన్ గావో కి ఓర్" కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. కావున ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ఎంపీడీవో కార్యాలయం నందు ప్రజలు తమకు సంబంధించిన సమస్యలను అర్జీ రూపంలో అధికారులకు అందజేయాలని ఎంపీడీవో తెలియజేశారు.ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికను ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని తుగ్గలి ఎంపీడీవో విశ్వమోహన్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏ.ఓ మహబూబ్ భాష,జూనియర్ అసిస్టెంట్ రాంబ్రహ్మం,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అన్నమ్మ అమ్మవారికి ప్రతేక పూజలు

**హిందూపురం డిసెంబర్ 18సూర్య న్యూస్ :** కరణం రమామని చార్జిబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కరణం రమా నందన్ ఆధ్వర్యంలో పురం నియోజకవర్గం చోలసముద్రం గ్రామము లొ చౌడేశ్వరి దేవి ఆలయ ఆవరణంలో బెంగళూరు గ్రామ దేవత అయిన అన్నమ్మ అమ్మవారి కి మూడు రోజుల నుండి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బుధవారం ఉదయం ఆమెకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఒడి బియ్యం అందజేసిన అనంతరం బెంగళూరుకు సాగనంపారు. ఇంతటి ప్రత్యేక పూజలు సౌజన్య అందించిన కరణం రమా నందన్ ను చోళ సముద్రం పంచాయతీ ప్రజలు అభినందించారు. అనంతరం అమ్మవారి పూజల్లో ప్రత్యేక పాత్ర పోషించిన ఆయగాలను ప్రత్యేకంగా సన్మానించి వారిని గౌరవించడం జరిగింది.ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## ఏసుక్రీస్తు బోధనలు మానవాళికి మార్గదర్శకం. జాషువా స్టీఫెన్

**గోపాలపురం డిసెంబర్ 18 సూర్యన్యూస్:** ఏసుక్రీస్తు బోధనలు మానవాళికి మార్గదర్శకం అని.రెవరెండ్. కొలుకుల జాషువా స్టీఫెన్ (తాడిపూడి) తెలిపారు. బుధవారం మండలంలోని, స్థానిక బైపాస్ రోడ్డు పక్కన పోస్ట్ ఆఫీస్ గ్రౌండ్ ఆవరణలో రక్షణ సేవా సమితి ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుక, రక్షణ సేవా సమితి అధ్యక్షులు గల్లా ఎలీషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. క్రీస్తు పుట్టుకను గూర్చి చక్కని విషయాలు బోధించి క్రీస్తు రాకడ ఈ పండుగ వేడుకలో 100 నిరు పేదలకు అన్నదానము శీతాకాలానికి అనుకూలమైన చక్కని రగ్గులు, వృద్దులకు వికలాంగులకు అందజేశారు. ముఖ్య అతిథులుగా మండల జడ్పిటిసి కాకులపాటి లలితా శ్రీనివాసులు పాల్గొని మాట్లాడుతూ దైవజనులు జాషువా స్టీఫెన్ రక్షణ సేవా సమితి ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. ఎప్పుడు ఎలాంటి అవసరం వచ్చిన నా వంతు సహకారం అందిస్తానని, హామీ ఇచ్చారు. జడ్పిటిసి కాకులపాటి లలిత రక్షణ సేవా సమితి చేసే కార్యక్రమాలకు అభినందనీయమని, సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు బ్రదర్ గే ల్లా. ఎలీషా. సెక్రటరీ ఆర్ వి టి ఏసు రాజు. ట్రెజరర్ రెవరెండ్ సిహెచ్. రాజ్ పాల్ సలహాదారు. దాసరి రామారావు.ఉపాధ్యక్షులు రెవరెండ్ కె శ్యాంబాబు. రెవరెండ్ టీ రాజారత్నం. జాయింట్ సెక్రెటరీ పి రత్నరాజు రెవరెండ్ కె మనోహర్ .కమిటీ మెంబర్స్ దైవ సేవకులు సెమీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



# మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సంకల్పం

### అధికారుల మధ్య సమన్వయం...ప్రజల సహకారంతో సత్ఫలితాలు ఇస్తున్న ఆక్రమణల తొలగింపు

### స్వచ్ఛంధంగా సహకరిస్తున్న ప్రజలు..పట్టణానికి తప్పిన ముంపు సమస్య

**చిలకలూరిపేట డిసెంబర్ 18సూర్య న్యూస్ :** మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సంకల్పం, అధికారుల మధ్య సమన్వయం, ప్రజల సహకారంతో చిలకలూరిపేట ఆక్రమణ తొలగింపు సత్ఫలితాలిస్తోంది. పెరిగిన జనభాతో పాటు విస్తరించని రోడ్లు ఆక్రమణలతో మరింతగా కుంచించుకుపోయి ఒక వైపు ట్రాఫిక్ సమస్యకు, మరోవైపు వర్షాలు కురిసినప్పుడు ముంపు సమస్యకు కారణంగా నిలిచాయి. ఇదే విషయంపై అధికారంలోకి వచ్చిన ప్రత్తిపాటి పుల్లారావు దృష్టి సారించారు. ఈ సమస్యపైనే మున్సిపల్ సమావేశాల్లో సైతం పార్టీలకు అతీతంగా గళమెత్తారు. దీంతో పట్టణంలో మూడు నెలల ఆక్రమణల తొలగింపు ప్రారంభించారు. అయితే విజయవాడలో సంబవించిన వరదలు, అధికారుల బదిలీలు ఇతరత్ర సమస్యలతో ఈ ప్రక్రియ ముందుకు సాగలేదు. ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నూతన మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు సైతం ఆక్రమణల తొలగింపు కొనసాగుతుందని స్పష్టం చేయడంతో ఈ దిశగా ఆక్రమణల తొలగింపు కొనసాగుతోంది.

**ఆక్రమణలతో ముంపు సమస్య...** కాల్వల్లో పూడికలు తీసే పరిస్థితి కూడా లేదని మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది గతంలోనే చేతులెత్తేశారు. కొన్ని ప్రాంతాల్లో పెరిగిన ఆక్రమలతో లక్షలాది రూపాయాలు వెచ్చించి వేసిన కాల్వలు ఎక్కడ ఉన్నాయో వెతుక్కనే పరిస్థితి నెలకొంది. నరసరావుపేట రోడ్డు నుంచి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వరకు, పట్టణంలోని పలు ప్రాంతాల్లో కాల్వల ఆనవాళ్లు కనపించవు. మెయిన్‌బజార్, కోట్ల బజార్, ఇతర ప్రాంతాల్లో కాల్వపైకి దుకాణాలు ముందుకు వస్తుంటాయి. మరికొన్ని ప్రాంతాల్లో నివాసాల వెనుక భాగంలో కాల్వలు ఉండటం వల్ల ఈ ప్రాంతంలోనూ కాల్వలో పూడికలు తీసే వీలు లేదు. పట్టణంలోని ఏ మూల చూసినా ఎక్కడో చోట కాల్వల ఆక్రమణ యద్దేచ్ఛగా కొనసాగుతుంది. మున్సిపాలిటీలో ఫుట్‌పాత్‌లు కబ్జాకు గురయ్యాయి. ఎవరికి నచ్చినట్టు వారు నిర్మాణాలు చేపట్టి కాల్వలను మూసేశారు. వెరసి వాన పడితే పట్టణ రహదారుల రూపే మారిపోతోంది. కాల్వల్లో పూడికలు తీయటానికి వీలు లేకపోవడంతో చిరుజల్లులకే పట్టణం ముంపు బారిన పడుతుంది.

**విచ్చలవిడి ఆక్రమణలు...** పట్టణంలో బావులు మాయమయ్యాయి. సత్రాలు ఎక్కడున్నాయో తెలియదు. కమ్యూనిటీ అవసరాల కోసం కేటాయించిన స్థలాలు కబ్జాకు గురయ్యాయి. సర్వీసు రోడ్లపైనే దుకాణాలు వెలిసాయి. బావులు ఆక్రమించి శాశ్వత ఇళ్లు వెలిసాయి. సర్వీసు రోడ్డుపై ఉన్న స్థలం ఆక్రమించారు. మరో వైపు నరసరావుపేట రోడ్డులో ఖాళీ స్థలం లేకుండా శాశ్వత దుకాణాలు వెలిశాయి. పట్టణంలో ఎక్కడ ఏ ఖాళీ స్థలం కనిపిస్తే అక్కడ దుకాణాలు వెలుస్తున్నాయి. దీంతో కాల్వల రూపురేఖలు లేకుండా పోయాయి. అధికారులు సైతం ఈ విషయంపై దృష్టి సారించకపోవడంతో తామరతంపరగా ఆక్రమ కట్టడాలు పట్టణ స్వరూపాన్ని మార్చివేశాయి.



**స్వచ్ఛంధంగా ఆక్రమణల తొలగింపు..** ట్రాఫిక్‌కు, పారిశుధ్యానికి, ప్రజలకు అన్ని విధాలుగా అనర్ధాలకు కారణమౌతున్న ఆక్రమణల తొలగింపుపై అధికారం చేపట్టిన వెంటనే మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు దృష్టి సారించారు. ఇటు చిరువ్యాపారులకు ఇబ్బంది లేకుండా ఆక్రమణల తొలగింపుకు మధ్యే మార్గాన్ని అనుసరించారు. ఇదే విషయంపై కేబీ రోడ్డులో జరిగిన ఆటో వర్కర్స్ యూనియన్ సమావేశంలోనూ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తన అంతరంగాన్ని ఆవిష్కరించారు. ఎవరినీ ఇబ్బంది పెట్టే ఉద్దేశం లేదని, ఈ క్రమంలోనే కాల్వల్లో పూడికలు తీయటానికి అవసరమైన విధంగా సహకరించాలని సూచించారు. మరోవైపు అధికారుల నుంచి నోటీసులు అందుకున్న ప్రజలు స్వచ్ఛంధంగా ఆక్రమణలు తొలగించుకొని సహకరించటం విశేషం.

**సత్ఫలితాలు ఇచ్చిన ఆక్రమణల తొలగింపు...** ఇటీవల పలుమార్లు పట్టణంలో భారీ వర్షాలు కురిసాయి. గతంలో మాదిరిగా ఉంటే పట్టణంలో భారీగా వర్షపు నీలబడి ఇబ్బంది పడేవారు. కాని తొలగించిన ఆక్రమణలతో కాల్వల్లో పూడికలు తీయడంతో ఎక్కడా వర్షపు నీరు నిలవలేదు. దీంతో ప్రజల్లో కూడా చైతన్యం పెరిగి ఆక్రమణల తొలగింపు విషయంలో సహకారం అందజేస్తున్నారు. మొత్తం మీద ఆక్రమణ తొలగింపు సత్ఫలితాలిచ్చిందనే చెప్పవచ్చు.

సూర్య



### మొదటి సంవత్సరం డిగ్రీ విద్యార్థులకు

# గ్రాండ్ వెల్కమ్

**పాడేరు డిసెంబర్ 18 సూర్య న్యూస్:** పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో తృతీయ సంవత్సరం, ద్వితీయ సంవత్సరం, విద్యార్థిని విద్యార్థులు కలిసి ప్రథమ సంవత్సర విద్యార్థిని విద్యార్థులకు వెల్కం పార్టీని ఘనంగా నిర్వహించారు. ( ప్రెస్సెస్ డే ) దీనిలో భాగంగా ముందుగా సరస్వతి విగ్రహానికి పూలమాలను వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శివయ్య విద్యార్థిని విద్యార్థులకు ఉద్దేశిస్తూ మాట్లాడుతూ... విద్యార్థినీ విద్యార్థులు సీనియర్ జూనియర్ అనే తారతమ్యం లేకుండా జూనియర్స్ సీనియర్ కి రెస్పెక్ట్ ఇస్తూ కళాశాలలో ప్రశాంతంగా చదువుని పూర్తి చేసి మీ గోల్ను సాధించేటట్లు కృషి చేయాలని అన్నారు. పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు అందరూ క్రమశిక్షణతో కష్టపడిచదివి మీ కళాశాలకు నాక్ &++ గ్రేడును సాధించినందుకు మీ కళాశాల సిబ్బందికి మీకు అందరికీ ప్రత్యేక అభినందనలు చెప్తున్నానని అన్నారు. అలాగే యువత డిగ్రీ తో చదువు ఆపకుండా ఉన్నతమైన చదువులపై దృష్టి చారించాలని అన్నారు . పాడేరు ప్రభుత్వ డిగ్రీకళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టిఎన్ రసూల్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను అలవర్చుకోవాలని, ఐక్యూఎస్సి కోఆర్డినేటర్ పి.కోటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ ఎంప్లాయి బిలిటీ స్కిల్స్' అల వర్చు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ వి ఎస్ కృష్ణ (కంప్యూటర్ & లైబ్రరియన్), సాంబ మూర్తి, ప్రసాద్ , మరియు కళాశాల సింబంధి విద్యర్థని విద్యర్థులు పాల్గొన్నారు





# రెవెన్యూ సదస్సుకు 121 ఫిర్యాదులు

### తాహసిల్దార్ వి.త్రినాధరావు నాయుడు




**పాడేరు డిసెంబర్ 18 సూర్య న్యూస్:** మండలంలోని బడిమెల గ్రామంలో బుధ వారం నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు 121 అర్జీలు వచ్చాయని పాడేరు తాహసిల్దార్ వి. త్రినాధరావు నాయుడు చెప్పారు. భూ వివాదాలు, భూ ఆక్రమణలు, మ్యూటే షన్లపై అధికంగా ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు. రెవిన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకొని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిసిసి డైరెక్టర్ బొర్రా నాగరాజు,రెవిన్యూ సిబ్బంది, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

### రైతుల సమస్యలు తీర్చడానికి

# రెవెన్యూ సదస్సులు

**పామిడి డిసెంబర్ 18సూర్య న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా చేపట్టినటువంటి రెవెన్యూ సదస్సులు రైతుల సమస్యలు ఎవరికి ఇబ్బంది కలిగించకుండా పరిష్కరించే దిశగా ఉద్దేశంతోనే రెవిన్యూ సదస్సులు నిర్వహించారు అందులో భాగంగానే బుధవారం గుంతకల్లు నియోజకవర్గం పామిడి మండలం పలు గ్రామాలను రెవెన్యూ సదస్సులు వచ్చిన అర్జీలు గజరాంపల్లి 20, నీలూరు గ్రామములో 17 వెరసి 37 అర్ నీలూరు గ్రామములో %ాజ% లు తాము సాగు చేసుకుంటున్న భూములను వేరే ఊరి వారికి ఇచ్చారని తగు చర్య తీసుకొని వాటిని రద్దు పరచి తమ సాగు అనుభవం మేరకు డి పట్టా లు ఇవ్వవలసినదిగా తహశిల్దార్ దృష్టికి తీసుకురాగా భూమిని ప్రత్యక్ష పరిశీలన చేసి ఖచ్చితంగా తగిన న్యాయం చేస్తామని తెలియజేశారు ఏది ఏమైనా మండలంలో ఎక్కడైనా రైతుల సమస్యలు ఉంటే మీకీ అందరికీ న్యాయం చేసే విధంగా రెవెన్యూ సదలు నిర్వహించాము ఎవరు ఎక్కడ గొడవలు పోకుండా మీకు కచ్చితంగా న్యాయం చేసేందుకు ఈ రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# అమిత్ షా రాజీనామా చేయాలి

### దళిత జాతికి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ దేవుడే...

**కాకినాడ బ్యూరో డిసెంబర్ 18సూర్య న్యూస్** మనువాద మతోన్మాద కేంద్ర హెూం శాఖా మంత్రి అమిత్ షా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ని పార్లమెంటులో ఎగతాళి చేసి అహంకారంగా మాట్లాడటం దుర్మార్గమైన దారుణమైన అహంకార చర్య అని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు అన్నారు ఈ మతోన్మాద చర్యను తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ప్రజలు, ప్రజాతంత్ర వాదులందరూ ఖండించాలన్నారు అమిత్ షా క్షమాపణ చెప్పాలన్నారు ఎన్నిసార్లు అంబేద్కర్ అని పదే పదే అతడిని స్మరించుకుంటారు దానికి బదులుగా ఏదో ఒక హిందూ దేవుడిని స్మరించుకుంటే మీకు 7 జన్మలకు స్వర్గం దక్కుతుంది కదా అనటమే కాకుండా మాటి మాటికీ అంబేద్కర్ పేరు ఎత్తడం వీళ్లకు పెద్ద ఫ్యాషన్ అయిపోయిందని ఏగతాళిగా మాట్లాడటం తగదన్నారు. ఎన్నికల ముందు అంబేద్కర్ పేరు జపం చేసి అధికారం లోకి వచ్చాక ఆయన పేరు ఎత్తకూడదని చెప్పటం సిగ్గు చేటు. నేటి మనువాద మతోన్మాద ప్రభుత్వంలో రాజ్యాంగం పై ప్రభుత్వరంగ సంస్థలపై దాడి చేస్తున్నారన్నారు. ఈ దాడులను వ్యతిరేకిస్తూ రాజ్యాంగాన్ని కాపాడుకోవలిసిన అవసరం ఉందన్నారు దళిత పీడిత వర్గాలకు అంబేద్కర్ నిజంగా దేవుడని మధు అన్నారు వెంటన్ అమిత షా రాజీనామా చేయాలని మధు డిమాండ్ చేశారు.



# విధానాల్లో మార్పు తెద్దాం భవిష్యత్తు తరాలకు బంగారు బాట వేద్దాం

### వేడుకగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల ఆత్మీయ సమ్మేళనం : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

### అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

**రాజమహేంద్రవరం (సిటీ) డిసెంబర్ 18సూర్య న్యూస్:** స్థానిక జెఎన్ రోడ్డులోని ప్రభు తోటలో బుధవారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్ పర్యవేక్షణలో నగర టీడీపీ అధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్య అతిధులుగా హాజరై ప్రసంగించారు. మన పుట్టుక మన చేతిలో ఉండదని... కానీ ఎలా జీవించాలి అనేది మాత్రం మన చేతిలోనే ఉంటుందన్నారు. ఆ ఎలా బతకాలి అనేది మాత్రం మన రాజ్యాంగం మనకు స్పష్టంగా చెబుతోందన్నారు. బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేంత అద్భుతంగా అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని అన్నారు. ఆయన ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి పార్టీలకు అతీతనంగా అందరిని ఆహ్వానించడం జరిగిందన్నారు. ఇది మనందరి కలయికని, మనమంతా ఒకే కుటుంబ సభ్యమన్నారు. ఇక్కడ చేసిన తీర్మాణాలన్నీ నెరవేర్చేలా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. రాజ్యాంగ బద్ధంగా తన వచ్చిన పదవి ఐదేళ్లేనని, కానీ తనపై ఆత్మీయ సమ్మేళనానికి వచ్చిన వారందరికి అలాగే ప్రజలకు ఉన్న అభిమానం కలకాలమన్నారు. తాను కూడా ఒక బలహీన వర్గానికి చెందిన వాడినేనని అన్నారు. మన మూలాల మర్చిపోకూడదని హితవుపలికారు. విధానాల్లో మార్పు తెద్దాం... భవిష్యత్తు తరాలకు బంగారు బాట వేద్దామని పిలుపునిచ్చారు. బలహీన వర్గాలు ఉన్న ప్రాంతాల్లో కమ్యూనిటీ హాళ్లను అందుబాటులోకి తెస్తున్నామన్నారు. ఎన్నో ప్రయాసలు పడి బీసీ స్టడీ సర్కిల్ తెచ్చుకున్నామని నాటి ఘటనలను గుర్తు చేశారు. గత పాలకులు కమిషన్లు గురించి తప్పితే... సమస్యలు పట్టించుకోలేదని మండిపడ్డారు. బీసీ, ఎస్సీ వసతి గృహాల్లో వివిధ సంస్థల సీఎస్ఆర్ నిధులతో మరుగుదొడ్లు మెరుగు పరిచామన్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే వాటిని కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమ్మేళనంలో ఇంకా తిలక్ కుమార్, నయనాల కృష్ణారావు, డాక్టర్ కోమలి, సానబోయిన రామారావు, బుడ్డిగ శ్రీనివాస్, నక్కా చిట్టిబాబు, మజ్జి రాంబాబు, బుడ్డిగ రాధా, ఆంటోని, ఛాన్ భాషా, శ్రీనివాస్, రొంగల శ్రీనివాస్, టి రాజేంద్రప్రసాద్, యండి అబ్దుల్లా, ఈతల పాటి కృష్ణ, కెకె సంజీవరావు, నీలాపు వెంకటేశ్వరరావు, దాస్యం ప్రసాద్, నొడగల సుధ, ఎల్వి ప్రసాద్, కురగంటి సతీష్ తదితరులు మాట్లాడారు. తొలి దళిత కవి కుసుమ ధర్మన్న మనువరాలు కుసుమ రాజకుమారిని ఘనంగా సత్కరించారు. అనంతరం టీడీపీ లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచపల్లి ప్రసాద్ ప్రవేశపెట్టిన తీర్మానాలను ముక్తకంఠంతో అందరూ ఆమోదించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ ఆటల పోటీల్లోని విజేతలకు అతిధులుగా బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల చెందిన వారు అధిక సంఖ్యలో హాజరయ్యారు.





### 12లక్షల వ్యయంతో పేట వెంకటేశ్వర స్వామి రథం రిపేరుకు

# ఖర్చు దాతల సహాయం కోసం అభ్యర్థన

**హిందూపురం డిసెంబర్ 18 సూర్య న్యూస్ :** స్థానిక పట్టణంలో వెలసిఉన్న శ్రీ పేట వేంకటరమణ స్వామి దేవస్థానం కు సంబంధించిన పెద్ద తేరు రిపేరీ పనులు బుధవారం నుండి జరుగుచున్నవి దాదాపు 12 లక్షల రూపాయలు ఖర్చు అవుతున్నది కావున భక్తాదులు రథము రిపేరీకి విరాళం ఇచ్చితమ వంతు సహాయం చేయుటకుముందుకు రావలెనని దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి ఎం.హెచ్ నరసింహమూర్తి కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు జేపీకే రామ్మోహన్ 25వార్డ్ కౌన్సిలర్ రాఘవేంద్ర భగీరథి నవీన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మార్పీ ధరలకే ఎరువులను అమ్మాలి

### వ్యవసాయ అధికారి శ్రీహరి

**కొడవలూరు డిసెంబర్ 18 సూర్య న్యూస్ :** రైతులకు ఎమ్మార్పీ రేట్లకే ఎరువులను అమ్మాలని వ్యవసాయ అధికారి సంగం. శ్రీహరి చెప్పారు. ఆయన బుధవారం నాడు కొడవలూరు మండలంలోని తల మంచి గ్రామంలో ఉన్న ఎరువుల దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన దుకాణాలలో ఫిజికల్ స్టాకు, %జుజూశీం% మిషన్లో ఉన్నట్టువంటి స్టాక్ మరియు స్టాక్ రిజిస్టర్ లను ఆయన తనిఖీ చేశారు. అందరూ కూడా ఎరువుషాపుల్లో ఎరువులు నిల్వలో అందుబాటులో ఉంచాలని రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగ చేయకూడదని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో విజయ అగ్రికల్చర్ అసిస్టెంట్లు ,ఏ .శివ జ్ఞాన, ప్రసాదు పాల్గొన్నారు.



### 60 ఏళ్ల నుండి ఆయుష్మాన్ భారత్

# వర్తింపజేయాలి

**కాకినాడ బ్యూరో డిసెంబర్ 18సూర్య న్యూస్ :** 60 ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజన్స్ అందరికీ ఆదాయంతో నిమిత్తం లేకుండా ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య భీమా వర్తింపజేయాలని సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు బుద్ధరాజు సత్యనారాయణ రాజు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడా రు. 70 ఏళ్లు పైబడిన వారందరికీ ఆదాయంతో నిమిత్తం లేకుండా కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య భీమా వర్తింప చేస్తుందన్నారు. లబ్ధిదారులకు ఐదు లక్షల రూపాయల విలువ చేసే వైద్యాన్ని ఉచితంగా అందిస్తుందన్నారు. ఆయుష్మాన్ భారత్ నెట్వర్క్ పరిధిలో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు ఉన్నాయన్నారు. 60 ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజన్స్ లో అధిక శాతం మధుమేహం, బిపి వంటి దీర్ఘకాలిక రోగాలతో నెట్టుకొస్తున్నారని అన్నారు. 60 ఏళ్లు పైబడిన వారినందరినీ ప్రభుత్వం సీనియర్ సిటిజెన్సీగా గుర్తిస్తున్నందున ఈ పథకాన్ని ఆ వయసు నుండి వర్తింపజేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్ ,చింతపల్లి సుబ్బారావు, కుమార యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




### సమర్థనం దివ్యాంగుల ట్రస్ట్‌లో

# వసతి గృహం ప్రారంభం

**చిలమత్తూరు (రూరల్) డిసెంబర్ 18సూర్య న్యూస్** మండల పరిధిలో 44 వ నెంబరు జాతీయ రహదారి కొడికొండ చెక్ పోస్ట్ లో గల సమర్థనం దివ్యాంగుల ట్రస్ట్ లో నూతన వసతి గృహాన్ని బుధవారం ప్రారంభిం చారు. ఈ మేరకు ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ మహంతేష్ చేతుల మీదుగా భవనాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ట్రస్ట్ లో శిక్షణ తీసుకొనే దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, సౌకర్యంగా ఉండేందుకు రూ.25 లక్షలు వెచ్చించి వసతి గృహం నిర్మించినట్టు తెలిపారు. బాలికలు, బాలురుకు వేర్వేరుగా వసతి గృహాలు నిర్మించినట్టు తెలిపారు. కార్యక్రమంలో పాన్ ఇండియా ఎన్ ఆర్సీ హెడ్ చంద్రశేఖర్, సెంటర్ హెడ్ వెంకటేశ్వర్లు, ట్రైనర్లు నరసింహమూర్తి, కవిత, మొబైలిజర్స్ ఉమ మహేష్, రామంజీ, ప్లేస్మెంట్ అధికారి ఏర్రి స్వామి, వార్డెన్ వెంకటేష్, ప్రియాంక, సిబ్బంది, దివ్యాంగ విద్యార్థులు పాల్గొన్నారు.



### అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్

**కృష్ణా /పెడన బ్యూరో డిసెంబర్ 18సూర్య న్యూస్ :** పెడన పట్టణ గ్రామదేవత పైడమ్మ అమ్మవారిజాతరమహోత్సవాలు బుధవారం నాటికి ఐదవరోజుకుచేరుకోవటంతో అమ్మవారికి సాంప్రదాయ బద్ధంగా పట్టు వస్త్రాలు సతి సమేతంగా సమర్పించడం జరిగిందని నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు ఆయన మేళ తాళాలతో ఊరేగింపుగా బయలుదేరి సతి సమేతంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజారి కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎమ్మెల్యేదంపతులకు పూర్ణకుంభంతోసాదరస్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్థిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈనెల 14న ప్రారంభమైన జాతర మహోత్సవాలు 24వ తేదీ వరకు అంగరంగ వైభవంగా జరుగుతాయని అమ్మవారి ఆశీస్సులు నియోజవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని రానున్న రోజుల్లో పైడమ్మ తల్లి ఆలయాన్ని మరింత అభివృద్ధి దిశగా కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గంగా పార్వతీ సమేత ఆగష్టేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ బళ్ళ. ప్రసాద్ పెడన పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యక్కల. శ్యామలయ్య, ప్రధాన కార్యదర్శి వాహెబ్ ఖాన్, ఒకటో వార్డు కౌన్సిలర్ బళ్ళ. పద్మావతి, జనసేన పార్టీ కౌన్సిలర్ మట్టా. శివ పావని,టిడిపి ఇన్చార్జిలు వెలిగట్ల ప్రసాద్, పరసా. జితేంద్ర, సులేమాన్ దాదా కూటమి నాయకులు, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు ఉన్నారు.

# సంజీవనగర్ కాలనీకి చెందిన బ్రెయిన్ స్ట్రోక్ తో ఆసుపత్రిలో చికిత్స

### మణికంఠ కు 50 వేలు రూపాయలు ఆర్థిక సహాయం...ఆపదలో ఉన్న వ్యక్తికి కంబాల శ్రీనివాసరావు ఆపన్న హస్తం

**తూర్పుగోదావరి /గోకవరం డిశంబర్ 18సూర్య న్యూస్:** సంజీవనగర్ కాలనీకి చెందిన దళితుడు చిప్పాల మణికంఠ కు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి పరిస్థితి విషమంగా మారింది. సోమవారం స్థానిక సీఎండీ కార్యాలయం వద్దకు ఆయనను కుటుంబ సభ్యులు తీసుకు వచ్చి విశ్వహిందు ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావును కలిసి అయన పరిస్థితిని వివరించారు. వెంటనే చలించి పోయిన కంబాల శ్రీనివాసరావు మానవతా దృక్పథంతో స్పందించి వెంటనే కారులో అతనిని తరలించి ఆసుపత్రిలో అడ్మిన్ చేయించామని 10 వేలు రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. మణికంఠ ను అయన భార్య ప్రశాంతి, రాజు న్యూరో హాస్పటల్లో అడ్మిన్ చేయించారు. అనంతరం ఆసుపత్రిలోని పరిస్థితి విషమంగా ఉండటంతో కుటుంబ రామసేన ఉపాధ్యక్షులు వరసాల ప్రసాద్ దృష్టికి తీసుకురావడంతో. వెంటనే ఆయన కంబాల శ్రీనివాసరావు తెలపగా బుధవారం 50, వేల రూపాయల నగదును కంబాల శ్రీనివాసరావు వరసాల ప్రసాద్ ఇచ్చి హాస్పటల్ కు పంపించారు. ఆ నగదును మణికంఠ భార్యకు దళిత నాయకుల చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, డాక్టర్ వల్లూరి జగన్నాధరావు శర్మ, కట్టా కళ్యాణ్, దళిత నాయకులు మచ్చా మోహన్, అవినాష్, మందపాటి సతీష్, పిల్లి హర్ష, కేబుల్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

